ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 26, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం-3, నంబరు-14,

**THURSDAY, THE 26TH DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 3, NO.14,**

*****


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## గురువారం, మార్చి 26, 2015.

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---


(1) ప్రశ్నోత్తరాలు

(2) అర్జీ సమర్పణ

(3) కాలింగ్ అటెన్షన్

(4) సభా సమక్షంలో ఉంచే పత్రాలు

(5) సభా సమక్షంలో పెట్టే పత్రం

(6) ఖాయిలాపడిన లఘు పరిశ్రమల పునరుద్ధరణపై లఘు చర్చ


---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**THURSDAY, THE 26TH DAY OF MARCH, 2015.**

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(1) **ప్రశ్నోత్తరాలు ః**

MR. CHAIRMAN: Now, Question Hour. Smt. P. Samanthakamani Garu, Please, put your question.

**ఏపియంఐపి ద్వారా డ్రిప్ యూనిట్లు**

ప్రశ్న నెం. 7967(12)
శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఏపిఎంఐపి ద్వారా గడచిన 5 -10 సంవత్సరాల కాలానికి రాష్ట్రంలో ప్రత్యేకించి అనంతపురం జిల్లాలో డ్రిప్ యూనిట్లలో పనిచేస్తున్న యూనిట్ల సంఖ్య ఎంత?మంజూరైన యూనిట్లలో పనిచేస్తున్న యూనిట్ల సంఖ్య ఎంత?

ఆ) కార్యక్రమం మార్గదర్శకాలను ఏవేని మార్పులను చేయడమయిందా?

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) గడచిన 10 సంవత్సరాల కాలంలో రైతులకు 3.39 లక్షల డ్రిప్ ఇరిగేషన్ యూనిట్లను మంజూరు చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో 90,347 యూనిట్లను మంజూరు చేయడం జరిగింది.

ఆ) రాష్ట్రంలో మంజూరు చేసిన 3.39 లక్షల యూనిట్లకు గాను 2.94 లక్షల యూనిట్లు పనిచేస్తున్నాయి. అనంతపురం జిల్లాలో 90.347 యూనిట్లకు కేవలం 72.278 యూనిట్లు పనిచేస్తున్నాయి.

ఇ) అవునండీ. 11-12-2014 తేదీగల వ్యవసాయ, సహకార (ఉద్యానవన, పట్టు పరిశ్రమ) శాఖ, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.60 ద్వారా అనంతపురం జిల్లాలో 5 నుండి 10 ఎకరాలకు పైగా కమతాలను కలిగివున్న రైతులకు బిందు సేద్యానికి రైతులకు సబ్సిడీని 50 శాతం నుండి 90 శాతానికి పెంచడమైంది.

ఈ) వివరాలను తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

### ప్రశ్న నెం.7967 లోని (ఈ) ఖండానికి సమాధానం

### అనంతపురం జిల్లాకి సంబంధించి ఎ.పి.ఎం.ఐ.పి. మార్గదర్శకాలకు మార్పులను తెలిపే పట్టిక

| వరుస సంఖ్య | కేటగిరి | సబ్సిడీ శాతం | విస్తీర్ణం (హె) | సబ్సిడీ పరిధి (రూ.) | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | చిన్న, సన్నకారు రైతుల కేటగిరి క్రింద ఎస్సి, ఎస్టి రైతులు | 100 | 2.00 | 1,00,000 | |
| 2 | 4.00 హెక్టార్ల వరకు భూ కమతాలను కలిగివున్న రైతులు | 90 | 4.00 | 1,00,000 | |
| 3. | 4.00 హెక్టార్లకు మించి, 5.00 హెక్టార్లలోపు భూ కమతాలను కలిగివున్న రైతులు | 90 | 4.00 | 1,00,000 | అనంతపురం జిల్లాకు మాత్రమే ప్రత్యేకం |
| 4. | ఇతర రైతులు | 50 | 5.00 | 1,00,000 | |

శ్రీమతి పమిడి శమంతకమణి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గత 5 –10 సంవత్సరాల క్రితం ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు రైతులందరికీ అందుబాటులో ఉన్నాయా? గతంలో జరిగిన అవినీతి అక్రమాలు ఏవైనా ఉన్నాయా? ఉంటే, వాటిపై ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుంది అనే వాటిపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, అనంతపురం జిల్లాను శాచ్యురేషన్ స్థాయికి చేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఈనాడు అనంతపురం జిల్లాలో గానీ, రాష్ట్రంలో మొత్తం మీద 1.46లక్షల ఎకరాలకు గాను డ్రిప్ ఇరిగేషన్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ 24,399 మంది రైతులకు 24,413 హెక్టార్లకు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా 5,733 హెక్టార్లలలో ఇన్‌స్టాలేషన్ పూర్తి అయింది. 4,712 హెక్టార్లలో మెటీరియల్ సప్లై చేసి ఇన్‌స్టలేషన్ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఈ విధంగా అనంతపురం జిల్లాకు నూరు శాతం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, నేనడిగిన ప్రశ్నకు మంత్రిగారి దగ్గర నుండి సమాధానం రాలేదు. గత 5–10 సంవత్సరాలలో ఎంతవరకూ డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇవ్వడం జరిగింది? అవి సద్వినియోగంలో ఉన్నాయా అని అడిగాను. ఇప్పుడు మంత్రిగారు చేపట్టే కార్యక్రమాల గురించి చెబుతున్నారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం (అ) లోనే ముందే చెప్పాను. ఎన్ని పనిచేస్తున్నాయనే దానికి కూడా స్పష్టంగా చెప్పాను. మళ్లా రిపీట్‌గా సభ్యులు అడిగారు. ఎన్ని రిపేర్లు ఉన్నాయనేది కూడా చెప్పాను. 3.39లక్షల యూనిట్లకు గాను 2.94 లక్షల యూనిట్లు మాత్రమే పనిచేస్తున్నాయి. కొన్ని పరికరాలను ఏ మాత్రం రిపేరు చేయవలసి వస్తాయో చూసి ఎగ్జామిన్ చేస్తున్నాము. నిరుపయోగంగా ఉన్నవాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలోనే మేము చేస్తున్నాము.

శ్రీమతి పమిడి శమంతకమణి ః గతంలో రెండు ఎకరాలు కూడా లేని రైతులకు ఈ డ్రిప్ పరికరాలను మంజూరు చేయడం జరిగింది. ఇది వాస్తవం. వాటన్నింటినీ తీసుకుపోయి ఒక గోడౌన్‌లో పెట్టి ఆ తరువాత ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చారు. భూమి ఉన్న రైతులకు ఇవ్వకుండా, భూమి లేని రైతులకు పరికరాలను ఇచ్చారు. వాళ్లు రూ.7,000లకు రూ.8,000లకు అమ్ముకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. వీటిపై ఒక కమిటీ వేసి పర్యవేక్షించి ఎవరైతే అవినీతికి పాల్పడతారో వారిపైన చర్య తీసుకోమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః గతంలో కొన్ని అవకతవకలు జరిగాయని సభ్యులు ఓరల్‌గా చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా ఎక్కడైనా అవకతవకలు జరిగాయా అనేది మా దృష్టికి తీసుకువస్తే, విచారణ చేసి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము. రికవరీ చేస్తాము. ఇప్పుడు కూడా ఏవైనా అవకతవకలు జరిగాయా అనేదానిపై విచారణ చేస్తున్నాము. ఎందుకంటే ఫంక్షనింగ్ లేని చోట అంటే, పరికరాలను ఇన్‌స్టాల్ చేయకుండా అమౌంట్ డ్రా చేశారా అనే వాటిపై ప్రభుత్వం విచారణ చేస్తున్నది. అందుకని నాన్ ఫంక్షనింగ్ వాటిని ఫంక్షనింగ్‌లోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజక వర్గం)ః మైక్రో ఇరిగేషన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తున్నది. ఇది చాలా అవసరం కూడా. మరీ ముఖ్యంగా కరువు ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం జిల్లాలలోని అప్ ల్యాండ్‌లో ఇవి చాలా ఉపయోగపడతాయి. వీటిని సప్లై చేసే ఏజెన్సీల వద్ద క్వాలిటి ఎక్విప్‌మెంట్ లేకపోవడంవల్ల తరచుగా పరికరాలు ఇబ్బందిపెట్టే పరిస్థితిని మేము గమనించాము. ఈ ఏజెన్సీ వారు స్థానికంగా ఉండే జాయింట్ డైరెక్టర్లతో, సంబంధిత అధికారులతో లాలూచీపడి లేదా వారిని మానేజ్ చేస్తుంటారు. ఆ పరికరాలను సర్వీసు చేసే విషయంలో సరైన శ్రద్ధ లేకపోవడం వల్ల ఈ విధమైన ఇబ్బందులు వస్తున్నాయని నేను అనుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా జాయింట్ డైరెక్టర్స్ గానీ, సంబంధిత అధికారుల మీద నిఘా పెట్టి, కంపెనీ వాళ్లు ఇచ్చే గ్యారంటీలను రైతాంగానికి అందే విధంగా చేయాల్సిన బాధ్యత ఉంది. లేకపోతే, మనం కోట్లాది రూపాయలు వెచ్చించి రైతాంగానికి చేయాలనుకున్న సేవ అంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుందని నా భావన. దీనిపైన ఖచ్చితంగా నిఘా పెట్టాలి. సంబంధిత అధికారులను ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ ఉండాలి. లేకపోతే రైతులకు మేలు జరగకపోగా, ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను కూడా సాధించలేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: గౌరవ సభ్యులు రుద్రరాజు పద్మరాజు గారు సభ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను గమనిస్తూ, ప్రభుత్వం ఇప్పటికే పరికరాలను ఎవరైతే ఇన్‌స్టాల్ చేస్తారో ఆ కంపెనీ వారే పది సంవత్సరాలు మెయింటెనెన్స్ చేయాలని చెప్పడం జరుగుతున్నది. ఇప్పటివరకూ 5 సంవత్సరాల గ్యారంటీనే ఉన్నది. ఇప్పటి నుండి పది సంవత్సరాలు వాళ్లే ఆ పరికరాలకు నిర్వహణ

చేయాలి. ఎక్కడ కంప్లైంట్ వచ్చినా, ఎక్కడ దుర్వినియోగం జరిగినా ఆ కంపెనీదే బాధ్యత. ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయమై స్పష్టంగా చెప్పారు. ఎక్కడైతే అప్‌ల్యాండ్స్ ఉన్నాయో, ఎక్కడైతే నీటి సమస్యలు ఉన్నాయో, ఆ ప్రాంతాలలో అవసరమైతే 5 లక్షల హెక్టార్లవరకైనా యాన్యుటీ బేసిస్‌లో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. 5 లక్షల హెక్టార్లకు ఒకేసారి బడ్జెట్ ఉండదు కాబట్టి యాన్యుటీ బేసిస్‌లో ప్రయత్నం చేసి ఎన్ని లక్షల ఎకరాలకు దరఖాస్తులు వస్తాయో, ఎన్ని రిజిస్ట్రేషన్లు రైతులు చేసుకుంటారో అవకాశం ఉన్నంతవరకూ యాన్యుటీ బేసిస్‌లో డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నాము. ఆ చేసేది ఎన్ని ఎకరాలైనా పది సంవత్సరాల నిర్వహణను ఆ కంపెనీయే భరించాలి. ఎటువంటి లోటుపాట్లు ఉన్నా, నాన్ ఫంక్షనింగ్ వచ్చినా కంపెనీయే బాధ్యత తీసుకోవాలి. ముందు ముందు ఎటువంటి లోపాలు రాకుండా ఉండటానికే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎటువంటి అవకతవకలు జరగకుండా మార్జిన్ మనీని కూడా మనం ప్రభుత్వం వద్ద హోల్డ్ చేయడం జరుగుతోంది. ఎందుకంటే, పది సంవత్సరాలపాటు అదే అధికారి ఉండరు కదా? పది సంవత్సరాలపాటు నిర్వహణను పెట్టే కారణం కూడా అదే. ఇప్పటి నుంచి ఇన్‌స్టాల్ చేయబోయే డ్రిప్, స్ప్రింకిల్ ఇరిగేషన్ పరికరాలను ఏ కంపెనీ అయితే ఇన్‌స్టాల్ చేయడం జరుగుతుందో పదేళ్లపాటు నిర్వహణను కూడా వారే చేపడతారు.

ఉ.**10.10**

## రైతులకు నాణ్యమైన విత్తనాలు

ప్రశ్న నెం. 7949 (13)
శ్రీమతి టి.రత్నాబాయి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మన రాష్ట్రంలోని రైతులకు ధ్రువీకరించిన/నాణ్యతా విత్తనాలు తగినన్ని లభ్యంగా ఉన్నాయా?
ఆ) విత్తనాల ఆవశ్యకత, సరఫరా వివరాలు ఏమిటి?
ఇ) కొన్ని కంపెనీలు, ఏజెన్సీలు నాసిరక విత్తనాలను సరఫరా చేస్తూ రైతులను వంచన చేస్తున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా?
ఈ) అయితే, వారిపై తీసుకుంటున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.
ఆ) విత్తన పరిస్థితి, పంపిణీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.
ఇ) అవునండీ.
ఈ) ప్రభుత్వ దృష్టికి వచ్చిన సందర్భాలలో చట్టప్రకారం చర్య తీసుకోవడం జరిగినది.

ప్రశ్న నెం. 7949 (ఎస్) లోని (బి) ఖండానికి సమాధానం

2014-15 సంవత్సరంలో పంట వారీ విత్తన పరిస్థితి, పంపిణీ వివరాలు :

(పరిమాణం క్వింటాళ్లలో)

| వరుస సంఖ్య | పంట | 2014 – ఖరీఫ్ | | ఆగంతుక (2014 - ఖరీఫ్) | | రబీ 2014-15 | |
|---|---|---|---|---|---|---|---|
| | | సిద్ధంగా వుంచిన పరిమాణం | పంపిణీ చేసిన పరిమాణం | సిద్ధంగా వుంచిన పరిమాణం | పంపిణీ చేసిన పరిమాణం | సిద్ధంగా వుంచిన పరిమాణం | పంపిణీ చేసిన పరిమాణం |
| 1 | వేరుశనగ | 225000 | 196692.80 | 500. | 49.20 | 25000 | 20399.70 |
| 2 | సోయాబీన్ | 70 | 66.30 | 0 | 0.00 | 0 | 0.00 |
| 3 | వరి (ఎన్.ఎఫ్.ఎస్.ఎం) | 150000 | 145731.09 | 850 | 753.90 | 5500 | 5164.00 |
| 4 | కందులు | 10000 | 6265.97 | 50 | 31.52 | 0 | 0.00 |
| 5 | పెసలు | 1000 | 677.38 | 1200 | 1133.16 | 7500 | 7329.54 |
| 6 | మినుములు | 1500 | 1321.60 | 2500 | 2301.12 | 16500 | 15873.14 |
| 7 | శనగలు | 0 | 0.00 | 0 | 0.00 | 70000 | 58023.50 |
| 8 | జొన్న | 0 | 0.00 | 1200 | 1177.34 | 0 | 0.00 |
| 9 | మొక్కజొన్న | 2000 | 1325.52 | 0 | 0.00 | 2000 | 5.00 |
| 10 | సజ్జలు | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| 11 | కొర్రలు | 0 | 0.00 | 150 | 112.80 | 0 | 0.00 |
| 12 | ఉలవలు | 0 | 0.00 | 9500 | 8926.50 | 0 | 0.00 |
| 13 | అలసందలు | 0 | 0.00 | 1500 | 1390.00 | 1500 | 1500.00 |
| 14 | పొద్దు తిరుగుడు | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| 15 | నువ్వులు | 0 | 0.00 | 10 | 3.70 | 150 | 127.40 |
| 16 | ఆముదం | 5 | 5.10 | 0 | 0.00 | 0 | 0.00 |
| 17 | దాల్చినచెక్క | 45000 | 43514.27 | 0 | 0.00 | 0 | 0.00 |
| 18 | జనపనార | 15000 | 12733.33 | 0 | 0.00 | 150 | 100.00 |
| 19 | పిల్లిపెసర | 12000 | 11340.87 | 0 | 0.00 | 150 | 102.80 |
| | వెరశి మొత్తం | **461575** | **419674.23** | **17460** | **15879.24** | **128450** | **108625.08** |

ప్రత్తిపాటి పుల్లారావు,
వ్యవసాయ, వ్యవసాయ-ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు,
పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమలు, ఉద్యానవన శాఖ మంత్రి.

శ్రీమతి టి.రత్నాబాయి : (నామినేటెడ్) అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో పనికిరాని నాసిరకం విత్తనాలను సరఫరా చేస్తున్నారని ఐ.టి.డి.ఏ. సమావేశంలో కూడా చర్చకు రావడం జరిగింది. ఆవిషయంలో ప్రభుత్వం ఏ కంపెనీమీద అయినా చర్య తీసుకోవడం జరిగిందా? తీసుకుంటే, ఎటువంటి చర్యలను వారిపై తీసుకున్నారనే విషయాన్ని తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

రెండవది, రైతులకు నష్టపరిహారం ఏమైనా చెల్లించారా? మరొక విషయం, పారదర్శకత అనేది అక్కడ లేకపోవడం వల్ల, ప్రభుత్వం చేకూర్చే లబ్ధి గురించి ఎవరికీ అక్కడ తెలియకపోవడం వల్ల ఇదంతా జరుగుతోంది. దయచేసి అక్కడున్న ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ మార్గదర్శకాలు, లబ్ధిదారుల జాబితాను ఇచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు : (పట్టభద్రుల నియోజక వర్గం – కృష్ణా, గుంటూరు) అధ్యక్షా, నాసిరకం విత్తనాలను సరఫరా చేసే వ్యాపారులమీద చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లుగా

మంత్రిగారు చెప్పారు. గుంటూరు జిల్లాలో గత రెండు సంవత్సరాలలో నాసిరకం పత్తివిత్తనాలు అమ్ముతున్న దాదాపు 60 నుంచి 70 మంది వ్యాపారులు దొరికారు. కానీ, వారిపై ఎటువంటి చర్య తీసుకున్నట్లుగా గానీ, వారికి శిక్ష పడినట్లుగా గానీ ఎటువంటి దాఖలాలు లేవు. ప్రత్యేకించి గుంటూరు జిల్లాలో నకిలీ విత్తనాల తయారీ కేంద్రాలున్నాయి. వాటికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకుంటారని తమరిద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి రత్నాబాయిగారు, గౌరవ సభ్యులు శ్రీ లక్ష్మణరావుగారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఏమిటంటే, రాష్ట్రంలో రూ. 6.92 కోట్ల విలువ కలిగినటువంటి 12,683 క్వింటాళ్ల వివిధ రకాల విత్తనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేగాక, రూ. 3.63 కోట్లు విలువ కలిగిన 1,616 క్వింటాళ్ల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేయడం కూడా జరిగింది. సెక్షన్ 'A' కింద 63 కేసులు, ఐ.పి.సి.సెక్షన్ '420' కింద 5 కేసులను నమోదు చేయడం జరిగింది. అదే విధంగా, 5 విత్తన లైసెన్సులను కూడా రద్దు చేయడం జరిగింది. నాణ్యత లేని విత్తనాలను విక్రయించినందుకు 268 కేసులను నమోదుచేయడం జరిగింది.

గౌరవసభ్యులు శ్రీ లక్ష్మణరావు గారు అడిగిన విషయం, గుంటూరులో రూ. 1.23 కోట్లు విలువ కలిగిన 3,269 క్వింటాళ్ల విత్తనాలు సీజ్ చేయడం, 1,430 క్వింటాళ్లు విత్తనాల అమ్మకాలను కూడా నిలుపుదల చేయడం జరిగింది. రూ. 3.58 కోట్ల విలువ కలిగిన విత్తనాలకు సంబంధించి సెక్షన్ '6a' కింద 29 కేసులను కూడా బుక్‌చేయడం జరిగింది. సెక్షన్ '420' కింద 2 కేసులు, నాణ్యతలేని విత్తనాల విక్రయదారులపై 49 కేసులను నమోదుచేయడం కూడా జరిగిందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## పశ్చిమగోదావరి జిల్లాలో యన్.ఐ.టి.

ప్రశ్న నెం. 8051 (14)
శ్రీ అంగర రామమోహన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పశ్చిమగోదావరి జిల్లాకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు సంస్థ కోసం సేకరించిన భూ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్.ఐ.టి. ని స్థాపించడానికి ప్రతిపాదించడమయింది.

ఆ) ఇంకా ఏ విధమైన భూ సేకరణ చేయలేదు.

శ్రీ అంగర రామమోహన్ : (స్థానిక సంస్థల నియోజక వర్గం – పశ్చిమగోదావరి) అధ్యక్షా, ఇటీవల ఎన్.ఐ.టి.ని స్థాపించే విషయంలో భూసేకరణ గురించి పశ్చిమగోదావరి జిల్లాకు కేంద్ర

బృందం వచ్చి రెండు, మూడు నియోజకవర్గాలను సందర్శించడం జరిగింది. ఈ విద్యాసంస్థ ప్రక్కజిల్లాకు మారిపోతుందనే అపోహ కూడా ప్రజల్లో ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మాజిల్లా ప్రధాన కారణం. ఇంతవరకూ, ఎన్.ఐ.టి.కి సంబంధించి ఎటువంటి పనులు కూడా ప్రారంభం కాలేదు. ఈ విద్యాసంస్థ వేరే ప్రాంతానికి వెళ్లిపోతుందనే ఆందోళన కూడా ప్రజల్లో ఉంది కాబట్టి తప్పనిసరిగా ఈ విద్యాసంస్థను పశ్చిమగోదావరి జిల్లాలో స్థాపించడానికి ప్రతిపాదనలను వేగవంతం చేయాలని నేను తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు : అధ్యక్షా, ఎన్.ఐ.టి. సంస్థను పశ్చిమగోదావరి జిల్లాలోనే స్థాపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా, లేదా? ఎందుకంటే, మొట్టమొదట పశ్చిమగోదావరి జిల్లాలోనే ఆ సంస్థను పెట్టాలని ప్రతిపాదించారు. తాడేపల్లిగూడెం ప్రాంతంలో భూమి దొరకడం లేదనే పేరుతో ఆ విద్యాసంస్థను వేరొక చోటకు మార్చాలని ప్రయత్నం..., నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, జాతీయ విద్యాసంస్థలన్నీ కూడా వికేంద్రీకరణ జరగాలి. అందువల్ల, పశ్చిమగోదావరి జిల్లాలోనే ఎన్.ఐ.టి. సంస్థను స్థాపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా అని నేను తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. బచల పుల్లయ్య : (ఉపాధ్యాయుల నియోజక వర్గం – కడప, కర్నూలు, అనంతపురం) అధ్యక్షా, ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు కడప జిల్లాలో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేస్తామని కొన్ని సందర్భాలలో చెప్పడం జరిగింది. ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కడప జిల్లాలో ఏర్పాటుచేస్తున్నారనే విషయం వాస్తవమా, కాదా అని నేను తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

MR. CHAIRMAN: That is a separate question. If he has got information, he will tell.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : (పట్టభద్రుల నియోజక వర్గం – కృష్ణా, గుంటూరు) అధ్యక్షా, మనకు ఈ జాతీయ విద్యాసంస్థలు ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి ఐ.ఐ.టి. సంస్థను క్రిష్ణాజిల్లా ఆగిరిపల్లిలో స్థాపిస్తామని తెలియజేయడం జరిగింది. ఆ సంస్థను ఆగిరిపల్లి ప్రాంతంలో నెలకొల్పే అవకాశం ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక్కొక్క జిల్లాకు ఏమేమి చేస్తున్నారనే విషయాల గురించి ఒక పుస్తకం ప్రచురించి సభలో ప్రకటించడం కూడా జరిగింది. దాని ప్రకారం కడప జిల్లాలో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని స్థాపిస్తున్నామని ఆయన ప్రకటించడం జరిగింది. కడప జిల్లాను ఆయన సందర్శించినపుడు కోడూరులో కూడా ప్రకటించారు. కానీ, ఇప్పుడు ఏ కారణాల వల్ల ఆ సంస్థను కర్నూలు జిల్లాకు తీసుకువెళుతున్నారో అర్థంకావడం లేదు. ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కర్నూలులో పెడుతున్నామని మంత్రిగారు అక్కడో, ఇక్కడో, ఎక్కడనో చెప్పారు. ఇప్పుడు మా జిల్లావారికి ఆ జిల్లావారికి తగవు ఏర్పడింది. మొన్ననే శ్రీ ఫారూక్ గారు కూడా ఫోన్‌చేశారు. కడప జిల్లా అంటే పూర్తిగా నిర్లక్ష్యం చేసే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే, ప్రకటించిన వాటిని కూడా కడప జిల్లాకు ఇవ్వడం లేదు. 174 ఖాయిలాపడ్డ పరిశ్రమలు పునరుద్ధరించబడలేదు. చెప్పినవి సరిగా అమలుచేయడం లేదు. అక్కడ ఏ ఒక్కటీ

సరిగా చేయడంలేదు. ఆ జిల్లాను ఇంత నిర్లక్ష్యం చేస్తే మేము ప్రజలకు ఏమి జవాబు చెప్పాలి? ముఖ్యమంత్రిగారు నీళ్లిస్తామని అంటున్నారు. మాకు ముందు ప్రకటించినవి ఇవ్వండి, నీళ్ల కోసం మేము తర్వాత పోరాడతాము. ఎందుకంటే, అవి హక్కుద్వారా వస్తాయి కానీ, ఎవరి దయాదాక్షిణ్యాలమీద వచ్చేవి కావు. అట్లా ఏముఖ్యమంత్రి చేయరు. అది ఒక్క ఎన్.టి.రామారావు గారికే చెల్లింది.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు : (పట్టభద్రుల నియోజక వర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) అధ్యక్షా, రాష్ట్ర విభజన నేపథ్యంలో సమైకాంధ్రలో ఉన్న సంస్థలన్నింటినీ కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని జిల్లాల్లో కూడా ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం ప్రకటించి అదే విధంగా ఏర్పాటుచేయడం జరుగుతోంది. వచ్చే విద్యాసంవత్సరం నాటికి విద్యార్థులు నష్టపోకుండా అడ్మిషన్లు ఇచ్చే ఆలోచన చేశారా, లేదా? ఆ ప్రతిపాదనలు ఎంతవరకూ వచ్చాయో తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చాలా ప్రతిష్ఠాత్మకమైన సంస్థ. ఆ సంస్థను పశ్చిమగోదావరి జిల్లాలో ప్రభుత్వం ప్రారంభించాలనుకోవడం ఎంతైనా అభినందనీయం. మరీముఖ్యంగా, తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వానికి చెందిన భూమి ఉన్నది. ఉద్యానవన విశ్వవిద్యాలయానికి దగ్గరలోనే ఆ ప్రభుత్వభూమి ఉంది. ఆ ప్రాంతం ఆ సంస్థను పెట్టడానికి అనువైన మౌలికవసతులు కలిగినటువంటి ప్రాంతం కాబట్టి ఆప్రాంతంలో ఎన్.ఐ.టి.ని స్థాపించినట్లయితే సబబుగా ఉంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

**ఉ.10.20**

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, మా సోదరులు రామమోహన్‌గారు, అలాగే పెద్దలు రామచంద్రయ్యగారు, లక్ష్మణరావుగారు, నాగేశ్వరరావుగారు మిగిలిన అందరూ కూడా విద్యాశాఖమీద చాలా కన్‌సర్న్ చూపించారు. ముందుగా ఏదైతే పదకొండు విద్యాసంస్థలు మంజూరయ్యాయో అందులో ఏడు విద్యాసంస్థలు కూడా హెచ్.ఆర్.డికి సంబంధించినవి. ఆ ఏడు విద్యాసంస్థలను ఒకేచోట కాకుండా వికేంద్రీకరించి మొత్తం మూడు రీజియన్‌లలోనూ పెట్టాలని చూచాయగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆయా జిల్లాలవారీగా ఏ విశ్వవిద్యాలయం ఎక్కడ పెట్టాలనేది ప్రకటించారు. అందులో భాగంగానే మొదటగా వైజాగ్‌లో ఐఐయంను పెట్టాలని ప్రకటించి శంకుస్థాపన కూడా చేయడం జరిగింది. అక్కడ నిర్మాణపు పనులు కూడా జరుగుతున్నాయి. అలాగే 28వ తేదీన ఐఐటి, ఐఐయస్‌ఇఆర్ రెండు విద్యాసంస్థలను కూడా చిత్తూరుజిల్లాలోని ఏర్పేడు ప్రాంతంలో శంకుస్థాపన చేస్తున్నాం. ఆ కార్యక్రమానికి కేంద్రమంత్రిగారు కూడా వస్తున్నారు. ఈ సంవత్సరమే వాటిలో అడ్మిషన్లు ప్రారంభమవుతున్నాయి. ఐఐటిలో 150 సీట్లు, ఐఐయస్‌ఇఆర్‌లో 50 సీట్లు ఈ సంవత్సరం అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇచ్చాం.

పై మూడు విద్యాసంస్థలు కాకుండా ఇంకా నాలుగు ఉన్నాయి. అందులో ఎన్ఐటి విద్యాసంస్థను పశ్చిమగోదావరి జిల్లాలో అనౌన్స్ చేయడం జరిగింది. అంతేకాకుండా రామమోహన్‌రావుగారు చెప్పినట్లుగా అన్ని సీట్లు గెలుచుకుని ఈ ప్రభుత్వం రావడానికి కారణమైన

జిల్లా పశ్చిమగోదావరిజిల్లా. దాంట్లో ఖచ్చితంగా నిట్ విద్యాసంస్థను పెట్టాలనే కమిట్‌మెంట్ ప్రభుత్వానికి ఉంది.

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, ఎప్పుడూ ఆ టైప్ ఆఫ్ ఆన్సర్స్ రాకూడదు ప్రభుత్వం నుంచి. అన్ని సీట్లు అక్కడ గెలిచాము కాబట్టి లాంటి ఆన్సర్స్ రాకూడదు సార్.

శ్రీ గంటా శ్రీనివాసరావుః ఆ జిల్లానుండి అన్ని సీట్లు ఇచ్చామని మా సభ్యుడు అడిగారు.

శ్రీ సి.రామచంద్రయ్యః మీరేకాదు. ముఖ్యమంత్రిగారు కూడా అదే పద్ధతిలో చెప్తున్నారు. ముఖ్యమంత్రిగారుకూడా అదే ఫిలాసఫీలో ఉన్నారు. అందుకే కడపకి మొండిచెయ్యి చూపిస్తున్నారు.

శ్రీ గంటా శ్రీనివాసరావుః మా జిల్లాలో అన్ని సీట్లుకూడా ఇచ్చాము కాబట్టి మా జిల్లాకు ఇస్తారా అని మా సభ్యులు అడిగినదానిని గురించి నేను తిరిగి చెప్పానంతే. ఖచ్చితంగా ఆ జిల్లాకు చేయాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి అనౌన్స్ చేశాము. ఈ మధ్య తాడేపల్లిగూడెంలో నిట్ విద్యసంస్థకోసం ఒక స్థలాన్ని పరిశీలించగా, ఆ స్థలంలో పెట్టడానికి టెక్నికల్‌గా కమిటీ ఒప్పుకోలేదు. ఆ సమయంలో ఈ విద్యాసంస్థని కృష్ణాజిల్లాకు తీసుకెళితే బాగుంటుందేమోనని అంటే, ఎట్టి పరిస్థితుల్లోనూ నిట్ ఖచ్చితంగా పశ్చిమగోదావరిజిల్లాకు ఇవ్వాల్సిందేనని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకేమాట చెప్పారు. అనౌన్స్ చేశాం కాబట్టి అక్కడికే ఇవ్వాలి. అది కాకపోతే ప్రత్యామ్నాయ స్థలాన్ని చూడమని అక్కడే పెడదామని వారు ఖచ్చితంగా చెప్పారు.

ఈనెల 19వ తేదీన కేంద్రం నుండి వచ్చిన బృందం, మన అధికారులు కలిసి వట్లూరు గ్రామంలో ఒక 500 ఎకరాలు, దూమచర్ల గ్రామం 266 ఎకరాలు, నాచుగుంట గ్రామంలోనూ, ఇలా మూడు స్థలాలను కూడా పరిశీలించడం జరిగింది. ఈ మూడింటిలో ఏదో ఒక స్థలాన్ని ఫైనల్ చేస్తామన్నారు. ఖచ్చితంగా ఎన్ఐటి అక్కడే పెట్టడం జరుగుతుంది. అంతేతప్ప కృష్ణాజిల్లాలో పెడతామని ఎప్పుడూ అనౌన్స్ చేయలేదు. కృష్ణాజిల్లాలో ఎఐయంఎస్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇలా చాలా వస్తున్నాయి. వికేంద్రీకరణ ఖచ్చితంగా చేస్తున్నాం. అన్ని జిల్లాలలోకూడా ఒక్కొక్క విద్యాసంస్థ వచ్చేటట్లుగా ప్రణాళిక చేయడం జరిగింది. కర్నూలులో ఐఐఐటి, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం వస్తుంది. కడపకు నీళ్ళతోపాటు ఇంకా చాలా చేయాల్సిన అవసరముంది.

శ్రీ సి.రామచంద్రయ్యః ఉర్దూ విశ్వవిద్యాలయం గురించి చెప్పండి.

శ్రీ గంటా శ్రీనివాసరావుః ఉర్దూ విశ్వవిద్యాలయానికి సంబంధించి వేరే ప్రశ్నరూపంగా అడిగి ఉంటే బాగుండేది. కానీ ఆ టాపిక్ వచ్చింది కాబట్టి చెప్తున్నాను. ఇంతవరకూ సి.యంగారు చెప్పిన బడ్జెట్ ప్రసంగంలో కూడా దీనిగురించి చెప్పలేదు. ఇంకా ఖరారు చేయలేదు. కడపలో కూడా చేయాల్సిన అవసరముంది. అలాగే కర్నూలులో ముస్లిం జనాభా ఎక్కువగా ఉందని వాళ్ళుకూడా వినతిపత్రం ఇచ్చారు. వీటన్నింటినీ కూడా పరిశీలిస్తున్నాం. పరిశీలించి ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విధంగా తప్పకుండా చేస్తాం.

శ్రీ సి.రామచంద్రయ్య : ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కడపలో పెడ్తున్నామని ముఖ్యమంత్రిగారు సభలో అనౌన్స్ చేశారు.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : కృష్ణా జిల్లాలో ఏదైనా పెట్టే అవకాశముందా?

శ్రీ గంటా శ్రీనివాసరావు : కృష్ణాజిల్లాలో లేదు.

MR CHAIRMAN: Question No.7984(15) Mr Ravi kiran Varma, he is not in the seat. Now, I will take up Question No.7938(16).

## గోదావరి పుష్కరాలు

ప్రశ్న నెం. 7938 (16)
శ్రీ మహమ్మద్ జాని, శ్రీ అంగర రామమోహన్, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన దేవాదాయ శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాబోయే గోదావరి పుష్కరాలకు వివిధ ఏర్పాట్లను చేయడం కోసం ప్రభుత్వం నిధులను కేటాయించిన విషయం వాస్తవమేనా ?
ఆ) అయితే, విడుదల చేసిన నిధులు మరియు చేపట్టిన పనుల వివరాలు ఏమిటి ?
ఇ) కొన్ని పనులను ప్రైవేటు కన్సల్టెన్సీలకు అప్పగించిన విషయం కూడా వాస్తవమేనా ?
ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన దేవాదాయ శాఖమంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాలరావు):

అ) అవునండి.
ఆ) పుష్కరాలకు సంబంధించిన పనుల కోసం శాఖ వారీగా మంజూరు చేసిన మొత్తాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | శాఖ | పనుల సంఖ్య | ఇచ్చిన పరిపాలక మంజూరు (అంచనా వ్యయం) (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 1. | పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ | 898 | 340.52 |
| 2. | రోడ్లు, భవనాల శాఖ | 277 | 536.80 |
| 3. | సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖ | 244 | 86.22 |
| 4. | పంచాయతీరాజ్ శాఖ | 72 | 27.67 |
| 5. | దేవాదాయ శాఖ | 441 | 112.84 |
| 6. | ఎపిఇపిడిసిఎల్ శాఖ | 39 | 53.73 |

| | | | |
|---|---|---|---|
| 7. | మత్స్య పరిశ్రమల శాఖ | – | 4.33 |
| | మొత్తం | 1971 | 1162.11 |

ఇ) లేదండీ.

ఈ) ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహమ్మద్ జాని (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, మంత్రిగారు బి ప్రశ్నకు సమాధానంలో మంజూరు చేసిన నిధులగురించి చెప్పారు. ఏ పనులు ఎక్కడ జరుగుతున్నాయి, ఎవరు చేస్తున్నారులాంటి వాటికి సంబంధించిన సమాధానం చెప్పారు. అయితే సంబంధిత పనులన్నీ ప్రభుత్వ శాఖ నిర్వహిస్తుందా లేక ప్రైవేటు వాళ్ళకు ఇచ్చారా అనేది తెలియజేయమని నేను అడిగిన ప్రశ్నకు అర్థం. దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఈ రూ.1162 కోట్లు మంజూరు అయ్యిందని చెప్పారు. ఈ పనులను ప్రైవేటు కాంట్రాక్టరు నిర్వహిస్తుంటే అవి ఎంతవరకూ వచ్చింది? అసలు డబ్బులు విడుదల చేశారా?

మిస్టర్ ఛైర్మన్: రామచంద్రయ్యగారూ, గోదావరి పుష్కరాల ప్రశ్న వేసిందేమో మహమ్మద్ జాని గారు. Really, it is a Secular State.

శ్రీ మహమ్మద్ జాని: అధ్యక్షా, నేను ముమ్మాటికీ సెక్యూలర్నే.

MR. CHAIRMAN: Really, I am congratulating him.

శ్రీ అంగర రామమోహన్: రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం చాలా సంతోషం. అయితే ఇప్పటివరకూ చాలా పనులకు టెండర్లు పిలవలేదు. టెండరు ఎప్పుడు పిలుస్తారు? మే 15వ తేదీకల్లా ఈ పనులు పూర్తిచేయాలి. చాలా ఇరకాటంలో పడేసే సబ్జెక్టుగా ఉంది. మంజూరైతే చేశారుకానీ టెండర్లు పిలవడంలోచాలా ఆలస్యమైపోతోంది. అందుచేత టెండర్లు త్వరితగతిన పిలిచి పనులు పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జాని: మంజూరు చేశారు. ఎంతవరకు ఖర్చుపెడతారు? ఎంతవరకు పనులు అయ్యాయి. దానికి సమాధానం లేకుండా మరొక ప్రశ్నవేస్తే ఎలా?

శ్రీ బి.చెంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఏడు ప్రభుత్వశాఖలద్వారా డబ్బులు కేటాయించడం జరిగింది. ఆ శాఖలేనా? లేక దీనికి ప్రత్యేకంగా నిధులేమైనా కేటాయించారా? అంటే ఏ ప్రభుత్వ విభాగానికి సంబంధించి ఆ విభాగంవారే నిధులు ఇచ్చారా? లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు కేటాయించారా? కేంద్ర ప్రభుత్వం ఏమైనా సహాయం చేసిందా? లేకుంటే కామన్ గుడ్ ఫండ్ నుండే దీనినంతా వాడేస్తున్నారా? అలా వాడితే కామన్ గుండ్ ఫండ్ యొక్క ఉద్దేశం నెరవేరదు కదా. దీనికి తగినటువంటి చిన్న సమాధానం మంత్రిగారు ఇస్తారని నేను భావిస్తున్నాను.

ఉ. **10.30**

అధ్యక్షా, వేద పండితులు, పురోహితులు కలిసి జులై 7వ తేదీన పుష్కరాలకు మంచి రోజని చెప్పడం జరిగింది. అధికారులు మాత్రం జులై 14వ తేదీ అని ప్రకటించారు. వీటిలో అధికారులు నిర్ణయించిన ముహూర్తమా, లేకపోతే మఠాధిపతులైన పూర్ణానంద స్వామి వారు అందరూ కలిసి నిర్ణయించిన ముహూర్తమా అనేది తెలియడం లేదు. మళ్లీ దీని గురించి పునరాలోచించే అవకాశం ఏమైనా ఉందా తెలియచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు : అధ్యక్షా, శ్రీ జానీ గారు, రామ మోహన్ గారు అడిగిన ప్రశ్నకు మొత్తం 1890 పనులకు గాను 1779 పనులకు ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగింది. అలాగే బి. చెంగల్ రాయుడు గారు అడిగిన ప్రశ్నకు ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన పనులను ఆ డిపార్టుమెంటు నిధుల నుండే ప్రస్తుతం మీట్ అవుతున్నాము. ఏ రకంగా కూడా ఎండోమెంట్స్ డిపార్టుమెంట్ నుండి వేరే శాఖలకు దేనికీ కూడా నిధులు ఇవ్వడం లేదు. దేవాలయాల పునరుద్ధరణ మరియు దేవాలయాలకు సంబంధించిన కార్యక్రమాలకు మాత్రమే ఎండోమెంట్స్ నిధులు ఉపయోగిస్తున్నాము. కేంద్రప్రభుత్వం నుండి కూడా రూ.600కోట్లకు అడగడం జరిగింది. అయితే అది ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాల దశలో ఉంది. మౌఖికంగా రూ.150కోట్లు రిలీజ్ చేసేందుకు సుముఖంగా కేంద్రప్రభుత్వం ఉన్నట్లు చెప్పడం జరిగింది. అయితే కనీసం రూ.200కోట్లు ఇవ్వమని అడగడం జరిగింది. ఇంకా ఎటువంటి నిర్ణయం కేంద్రప్రభుత్వం తీసుకోలేదు.

అలాగే రామమోహన్ గారు అడిగిన ప్రశ్నకు సుమారు తక్కువ సమయంలో చేయాల్సిన పనులు అంటే గుళ్లకు రంగులు వేయించడం, శానిటేషన్ పనులు, ఆఖరి నిమిషంలో చేయాల్సిన పనులు, చివరి రెండు మాసాలలో చేయాల్సిన పనులు తప్ప పర్మినెంట్‌గా చేయాల్సిన పనులకు ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగింది. పనులు కూడా 50 శాతంకు పైగా పూర్తయ్యాయి.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రధానమైనటువంటి గోదావరి నదీ పుష్కరాలు జరుపుకోవడం అంటే గోదావరీ నదీ ప్రాంతంలో ఉండే సంస్కృతిని, ప్రజల యొక్క జీవన విధానాన్ని గోదావరి నది ప్రభావం చేసిన దానికి మనం పుష్కరాలు జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఒక లౌకిక రాజ్యంలో ఉంది.

శ్రీ సింగం బసవ పున్నయ్య : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గోదావరీ పుష్కరాలను కమ్యూనిస్టు పార్టీలు కూడా ప్రోత్సహిస్తున్నాయి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అసలు పుష్కరాలకు ప్రాణం పోసినటువంటి నదీ సంస్కృతిని, నది మీద ఆధారపడిన జీవితానికి సంబంధించిన వివరణను ఈ ప్రజలకు మొట్టమొదటిగా తెలియజేసింది వామపక్ష పార్టీలు.

(ఈ సందర్భంలో గౌరవసభ్యులు హర్షద్వానాలు చేశారు.)

MR. CHAIRMAN : I want only supplementary.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నేరుగా విషయానికి వస్తాను. కొంత కాంప్లికేటెడ్ విషయం కాబట్టి వివరణ ఇవ్వకుండా వెడితే అపార్థం చేసుకునే అవకాశం ఉంది. అందులో నేను ఎర్రచొక్కా పార్టీ వ్యక్తిని కాబట్టి ఎక్కువగా అపార్థం చేసుకునే అవకాశం ఉంది.

MR. CHAIRMAN : Again it will lead to discussion. I have said only supplementary.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ పండుగగా గుర్తించేందుకు ప్రయత్నిస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారే కేంద్ర ప్రభుత్వ పెద్దలను స్వయంగా వెళ్లి ఆహ్వానిస్తానని చెప్పారు. దీనిని జాతీయ పండుగగా పరిగణించేందుకు ఉన్న అవకాశాలను ఆ సందర్భంగా కేంద్రం దీని ఎడల కేటాయించే నిధులకు సంబంధించిన వ్యవహారం కాని, మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

రెండవ విషయం మహారాష్ట్ర , తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన నది గోదావరి. ఆయా రాష్ట్రాలలో కూడా గోదావరి పుష్కరాలు జరుగుతున్నాయి. గోదావరీ నదీలోయ ప్రాంతంలోని ప్రజల జీవన విధానం గాని, అంతః సంబంధాల పరంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా మనం ఏమైనా చర్యలు చేపట్టినట్లయితే ఈ పుష్కరాలకు ఈ గోదావరి నదీ తల్లికి సరైన నివాళిని అర్పించినట్లవుతుంది. ప్రజలయొక్క రుణాన్ని తీర్చుకునే విధంగా ఉండాలి.

మూడవ అంశం పీఠాధిపతులు, మతసంబంధిత సంస్థలకు చెందిన వారు దీనిమీద పెత్తనాన్ని, భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నారు. దానిని ప్రభుత్వం నియంత్రించాల్సిన అవసరం ఉంది. దేశానికి ఉన్న లౌకికత్వాన్ని నీరు కార్చకుండా చూడాల్సిన అవసరం ఉంది. దీనికోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు : అధ్యక్షా, జాతీయ వేడుకగా నిర్వహించాలని రాష్ట్రం భావించింది. నార్త్ ఇండియాలో కుంభమేళాను జాతీయస్థాయి వేడుకగా కేంద్రప్రభుత్వం గుర్తించింది. అటువంటి గుర్తింపునే పుష్కరాలకు కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. శ్రీ చెంగల్ రాయుడు గారు ముహుర్తం గురించి అడగడం జరిగింది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రజలు తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆమోదించిన పంచాంగాన్ని అనుసరిస్తున్నారు. కాబట్టి తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పంచాంగకర్తలతో సమావేశం నిర్వహించి జులై 14వ తేదీని శుభ ముహుర్తంగా నిర్ణయించడం జరిగింది, దాని ప్రకారమే అమలు చేయడం జరుగుతుంది. అలాగే పుష్కరాలు అనేవి మతసంబంధమైన, సంప్రదాయ కార్యక్రమం. దీనిలో తప్పనిసరిగా వివిధ పీఠాధిపతులకు, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న ఆధ్యాత్మిక గురువులకు ప్రాధాన్యత ఉంటుంది. వారి ఆశీస్సులను కూడా ప్రజలు కోరుకుంటున్నారు కనుక వారిని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఆహ్వానించి, సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం భావించడం జరిగింది.

శ్రీ సింగం బసవ పున్నయ్య : ప్రజాప్రతినిధులకు కూడా ఒకసారి గోదావరిలో స్నానం చేసే అవకాశం కల్పించండి.

MR.CHAIRMAN : Mr. Basava Punnaiah Garu, if you want to speak, then I will allow you.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు : తప్పనిసరిగా ప్రజాప్రతినిధులకు వి.ఐ.పిల ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

MR.CHAIRMAN : Mr. Basava Punnaiah Garu, you are a most senior member you should not intervene like this. This is a House and Business is going on. But, you are taking it in a very lighter manner.

శ్రీ సింగం బసవ పున్నయ్య : నేను లేవకూడదు సార్.

MR.CHAIRMAN : Mr. Basava Punnaiah Garu, I have called Minister Garu. But, you have got priority over other things. You are creating hurdles in the House.

శ్రీ బి. చెంగల్ రాయుడు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఆయన లేస్తే మాట్లాడలేరు.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అటువైపు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు లేస్తే నేను లేవకూడదు అధ్యక్ష.

మిస్టర్ ఛైర్మన్ : కంటిన్యుటీ పోతుందండీ.

శ్రీ సింగం బసవ పున్నయ్య : నేను నేర్చుకోలేదు సార్.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మొక్కై వంగనిదే మానై వంగునా అని మొట్టమొదటి నుండి మీరు మందలించి ఉంటే బసవపున్నయ్య గారు ఇలా తయారై ఉండేవారు కాదు. మీరు మరీ మృదుస్వభావంతో ఆయన్ని మందలిస్తున్నారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : మీరు అందర్నీ మందలించాలి సార్.

మిస్టర్ ఛైర్మన్ : సమయం చాలా తక్కువగా ఉంది.....

శ్రీ. సి. రామచంద్రయ్య : సభలో అప్పుడప్పుడు ఇటువంటి నవ్వులు ఉండాలి సార్.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, బసవపున్నయ్య గారు చెప్పాలనుకుంది చెబుతారు, నవ్వుతారు, మళ్లీ మీరు మందలిస్తే చాలా ప్లెజంట్‌గా తీసుకుంటారు.

మిస్టర్ ఛైర్మన్ : బసవపున్నయ్య గారి రిసీవింగ్ చాలా బాగుంటుంది. His receiving is very liberal.

డా. కామినేని శ్రీనివాస్ : అందుకే బసవపున్నయ్యగారు ఇన్ని సంవత్సరాల పాటు రాజకీయాలలో ఉండగలిగారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఒకవైపు నవ్వు వస్తోంది, మరో వైపు ఈ సభ రేపటితో ముగుస్తోంది, నాలాంటి వాళ్లు అంతా ఇంట్లో కూర్చోవాల్సి వస్తోందని బాధగా ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, తగువులు ఆడుతారు కానీ ఒకరంటే మరొకరికి మంచి అభిమానం ఉంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : బసవపున్నయ్య గారిది, రాజకుమారిగారిది తెనాలి కాబట్టి ఆ అభిమానం అలా ఉంటుంది. మనది మనది తెనాలి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, చాలా సంతోషం, అందరూ మనసు విప్పి మాట్లాడుతున్నారు. దేవాదాయ శాఖా మంత్రిగారిని నేను కోరేదేమంటే పీఠాధిపతులను, పెద్దలందర్నీ ఆహ్వానిస్తున్నారు. చాలా సంతోషం. 12 సంవత్సరాల తరువాత వచ్చిన పుష్కరాలు కాబట్టి అందర్నీ ఆహ్వానించాలి. సెక్యూరిటీ ఎక్కువగా ఉంటుంది, అన్నీ ఏర్పాట్లు చేస్తారు. కానీ ఎక్కువమంది వచ్చే ప్రజానీకం ఈ పుష్కరాల సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్న విషయం మనం గమనిస్తూనే ఉన్నాము.

**ఉ. 10.40**

పుష్కరాలకు వచ్చే వారికి వసతి సౌకర్యంతో పాటు, రేవులు ఎక్కువగా ఏర్పాటు చేయాలి. ఆ రేవుల దగ్గర ఒకరినొకరు నెట్టుకుని, ఆ నదిలో పిల్లలు, పెద్దవాళ్లు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. రేవులు ఎక్కువగా కట్టిస్తున్నారా? లేదా? ఆ రేవులు ఎక్కువ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ప్రజలందరూ ప్రధాన ప్రాంతాలకో లేదా దేవాలయాల దగ్గరవున్న రేవులకో వెళ్లడానికి ప్రయత్నిస్తారు. ఎక్కడ గోదావరి ఉంటే అక్కడ స్నానాలు చేయరు, ఎక్కడ గుడి ఉంటుందో, ఎక్కడ రేవులు ఉంటాయో అక్కడికే రావడానికి ప్రజలు ఇష్టపడతారు. సుమారు లక్షలాది మంది వేలాది మంది భక్తులు అక్కడ పాల్గొంటారు. వాళ్లకు రక్షణ ఏర్పాటు చేశారా?లేదా? రెండోది గ జ ఈతగాళ్లను ఎక్కువ చోట్ల ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇది కూడా దేవదాయ శాఖ తీసుకుంటుందా? లేక హోం శాఖ తీసుకుంటుందా? ఇంతకు ముందు చెప్పినట్లు వాటికి ఇంకా టెండర్లు పిలవలేదు, కాబట్టి వెంటనే పిలిచి, పనులు ప్రారంభించాలి. రేవులు కట్టే దగ్గర గానీ, వసతి సౌకర్యం ఏర్పాటు చేసే దగ్గర కానీ ఎక్కువగా వసతులు ఉండాలి. వసతి సౌకర్యం, రేవులు, రక్షణ, వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది పడకుండా ఆ ఏర్పాట్లు చూడడంలోనూ, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడంలోను శ్రద్ధ తీసుకోవలసినదిగా నేను కోరుతున్నాను. సామాన్య అతి సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది కలుగకుండా చూడమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, పుష్కరాలు పన్నెండు సంవత్సరాలకొకసారి వచ్చే చక్కని అవకాశం. సాధారణంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ఎక్కువగా వీటి నిర్వహణ బాధ్యతను తీసుకుంటారు. ముఖ్యంగా చూసినట్లయితే అటు ఆర్ అండ్ బి, పర్యాటక, రవాణా శాఖలు కలిసి సమన్వయంతో పనిచేస్తేనే ఇది ఖచ్చితంగా విజయవంతం అవడానికి అవకాశం ఉంది. అదేవిధంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు చాలా కీలకమైన పాత్ర పోషిస్తారు. ముఖ్యంగా ఈపనులన్నీ ఆఖరు సమయంలో చేపట్టడం వలన కొన్ని అవకతవకలు జరిగే అవకాశాలు ఉన్నాయి, ఇదివరకు

కూడా అనేకమైన precedents ఉన్నాయి. దయచేసి గౌరవ మంత్రిగారికి తెలియజేసేదేమంటే ఆ పనులన్నీ కూడా చేపట్టి constructive గా చేయవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేస్తున్నాను. ఒక రేవుల నిర్మాణంలో గాని, ఆ పనుల నాణ్యతలో గాని, ఖచ్చితంగా తు.చ.తప్పకుండా చూడవలసిన బాధ్యత ఉంది. ఇక భద్రత విషయంలోగాని, రవాణా విషయంలో గాని, మిగిలిన మౌలిక వసతుల కల్పనలోగాని మరి ముఖ్యంగా ఆ ప్రాంతానికి చెందిన రాజమండ్రిలో దీనికి సంబంధించి హెచ్చువసతులు కల్పించడంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, నేను రాజమండ్రి వాస్తవ్యుణ్ణి కాబట్టి మొదటి నుంచి ఈ పుష్కరాల విషయం గురించి చెబుతున్నాను. ఇంతకు ముందు కూడా పుష్కరాలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే జరిగాయి. అంతకు ముందు పుష్కరాల సమయంలో ఒక పకడ్బందీ ప్రణాళికతో పనులు ముందుగానే పూర్తిచేయడం జరిగింది. ఇప్పుడు ఇంకా మూడు నెలలే ఉన్నా, మంత్రిగారు ఏమి చేస్తున్నారో మాకు తెలియదు కానీ, మేము ప్రతిపక్షంగా ఎప్పటికప్పుడు కౌన్సిల్‌లో నిలదీస్తున్నా, ఇప్పటివరకు టెండర్లు పిలవలేదు. టెండర్లు వేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఎందుకంటే ఆ గ్రాంటు వస్తుందా? రాదా? సక్రమంగా ఇస్తారా? ఇవ్వరా? అనే భయంతో వారందరూ ఉన్నారు. చాలామంది కాంట్రాక్టర్లను నేను కూడా ప్రశ్నించడం జరిగింది. ఎవరూ కూడా టెండరు వేసే దాఖలాలు కనపడడం లేదు. ఇంకా మూడు నెలలే ఉంది. టెండర్లు పిలవడం మొదలు పెడితే దానికి రెండు నెలల సమయం పడుతుంది. ఎప్పుడు చేస్తారో తెలీదు. కొన్ని పనులు చేస్తున్నారు? పేపరు దోశ అని మనం వింటున్నాము, అలాగే తారు కూడా పైపైన వేస్తున్నారు. ఏమిటని అడిగితే సమాధానం లేదు. ఏమైనా అంటే కౌన్సిల్‌లో తిరగబడడం తప్ప, సరైన పద్ధతి లేదు. పురాతనమైన మార్కండేయ దేవాలయాన్ని పడగొట్టేస్తామంటుంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దానిని తీయకూడదని చెబుతుంటే రూరల్ ఎం.ఎల్.ఎ వచ్చి దానిని తీసేస్తామంటున్నారు. దాని గురించి గొడవలు అవుతున్నాయి. దానిపైన శ్రద్ధ పెట్టి, ఇప్పటికైనా త్వరితగతిన టెండర్లు పిలవాలి. ఇప్పుడు పిలిచినా అది సక్రమంగా అవినీతి రహితంగా జరుగుతుందని నాకు నమ్మకం లేదు. దానిమీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, సోదరి శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు చెప్పినట్లుగా గజ ఈతగాళ్లను ఫిషర్‌మెన్ సొసైటీ నుంచి ఇప్పటికే ఎంపిక చేయడం జరిగింది. దీనికి కో-ఆర్డినేషన్ హోంశాఖ చేస్తుంది. స్పీడ్ బోట్లలో కూడా గజఈతగాళ్లను పెట్టి నడపడం, అలాగే వాటిలో ఐసియు విభాగంతో ఒక ఆరోగ్య రక్షణ వ్యవస్థను ఆరోగ్యశాఖవారు ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని రేవులలోను దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ట్రాఫిక్ విషయానికి వస్తే, ప్రధానంగా రాజమండ్రి, కొవ్వూరు, నర్సాపూర్ ప్రాంతాలలో బాగా జనం ఉంటారని, అంచనా వేసిన పరిస్థితులలో ఈ పట్టణాల లోపలికి వ్యక్తిగత వాహనాలను అంగీకరించకుండా , ఎవరైనా సరే వాహనాలను పార్కింగ్‌లో పెట్టి బస్సు ద్వారా తీసుకువెళ్లాలని ఒక నిర్ణయంతీసుకోవడం జరిగింది. సౌండ్ సిస్టమ్ ద్వారా దారిని చూపించడం, రైల్వేనుంచి నుంచి, బస్టాండులనుంచి గాని ఏ రేవునుంచి ఎలా వెళ్లాలి అనే దానిపైన వారికి మార్గాన్ని చూపించడం జరుగుతుంది. అలాగే ప్రతిచోట మంచినీరు, వైద్యసదుపాయం, శానిటేషన్‌కు సంబంధించిన ప్రక్రియ ఉంది. చాలా స్వచ్ఛంద సంస్థలు అన్నదానానికి కూడా ముందుకు వచ్చిన నేపథ్యంలో ఈ రేవులలో భోజనాలకు

ఇబ్బందిలేని పరిస్థితి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే మిత్రులు ఆదిరెడ్డి అప్పారావు గారు టెండర్లకు ఎవరూ రావడం లేదన్నారు, ఇది కరెక్టు కాదు. మొత్తం సుమారు 1890 పనులకు 1779పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. 100 పనులు పైచిలుకు కూడా చిన్న చిన్న పెయింటింగు లాంటి స్వల్ప వ్యవధి పనులు ఉన్నాయి. అవి ఇప్పుడే చేస్తే ఆ సమయానికి పాడయ్యే పరిస్థితి ఉంది. ఆ పనులను రెండు నెలల ముందుగానే పూర్తిచేయుటకు వాటిని ఆపివేయడం జరిగింది. మిగతా పనులన్నీ జరుగుతున్నాయి. వాటి నాణ్యతను పరిశీలించడానికి థర్డ్‌పార్టీ సూపర్‌వైజింగ్ పెట్టాము. నాణ్యత విషయంలో తప్పనిసరిగా సభ్యులు కూడా పనులు జరిగేది పరిశీలించి ఏదైనా లోపాలు ఉంటే ప్రభుత్వానికి తెలియజేయమని కోరుతున్నాను. అలాగే రుద్రరాజు పద్మరాజు గారుభద్రతవిషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోమని చెప్పడం జరిగింది. తప్పకుండా గజఈతగాళ్లతో పాటు, ఎక్కడా కూడా missing జరుగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే పనుల విషయంలో ఆఖరు నిముషం దాకా పనులు జరుగకుండా కొన్ని టార్గెట్‌లు టెండరు ముందే పెట్టుకోవడం జరిగింది. మే 30 వ తారీఖుకు 80 శాతం పనులు పూర్తి చేయాలి. కొన్ని పెద్ద పనులు మాత్రం జూన్ 15 లోపు పూర్తవ్వాలని, జులై 14 వ తారీఖుకు ఒక నెల రోజులు ముందుగానే అన్ని పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టడం జరిగింది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, రాజమండ్రి, నర్సాపురంలో ఉన్న ప్రముఖమైన రేవుల దగ్గర సి.సి కెమేరాలు పెట్టడం మంచిదని మంత్రిగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : సభ్యులు చెప్పినట్లు తప్పకుండా చేస్తాము. దీనిపైన ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగింది. రాజమండ్రి, కొవ్వూరు, నర్సాపూర్ ప్రాంతాలలో మొత్తం ఎలక్ట్రానిక్ నిఘా ఉండేటట్లు, దానితో పాటు పోలీసు పరంగా పూర్తిగా అధునాతనమైన ఎక్విప్‌మెంటు కూడా పెడుతున్నాము. బస్సులోనుంచి ఎవరూ దిగకుండానే బస్సును స్కాన్ చేసి అందులో ఏదైనా విపత్తులకు సంబంధించిన వస్తువులు ఏమైనా ఉంటే గుర్తించే యూనిట్‌ని కూడా ఆ పన్నెండు రోజులకు అద్దెకు తేవడం జరుగుతుంది.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అధ్యక్షా, ఆ రేవులలో స్నానము చేసిన వారు, వస్త్రాలు మార్చుకోవడానికి వీలుగా టెంపరరీగా రూములు కట్టించమని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లు వాటిని కూడా శానిటేషన్‌తో పాటు తీసుకోవడం జరుగుతుంది. పిండ ప్రదానానికి వీలుగా మరియు మహిళల వస్త్రమార్పిడికి వీలుండే లాగా ప్రత్యేకమైన శ్రద్ధను కమిటీ తీసుకుంటుంది.

## డాక్టర్ల కొరత

ప్రశ్న నెం.8025 (17)
శ్రీమతి నన్నపునేని రాజకుమారి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన సంఖ్యలో డాక్టర్లు లభ్యంగా లేరనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కామినేని శ్రీనివాస్):

అ) అవునండీ.

ఆ) డాక్టర్ల నియామకానికి త్వరలో ప్రభుత్వం చర్యలను చురుకుగా చేపడుతున్నది.

ఉ.**10.50**

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: డాక్టర్ల నియామకానికి త్వరలో ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అన్నారు. ఎమర్జెన్సీగానైనా కొంత మందిని నియమించాలి. ఎందుకంటే నీళ్లు సరిగా లేవు. చాలా చోట్ల ప్రాథమిక కేంద్రాలలోగానీ 100 బెడ్స్,200 బెడ్స్ ఉన్న ఆసుపత్రులలో గానీ , జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో గానీ, మున్సిపల్ కేంద్రాలలో డాక్టర్ల కొరత చాలా తీవ్రంగా ఉన్నది. ఇప్పుడు ఎంతో మంది చదువుకొని ఉద్యోగం లేదని వస్తుంటారు. మీరు కనీసం వాళ్లకు టెంపరరీగా అయిన కొంత మందిని నియమించవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే వేసవికాలం వచ్చింది. నీళ్లు కలుషితమైపోతున్నాయి. గ్రామీణ ప్రాంతంలో అయితే చెరువులు ఎండిపోయి పాచిపట్టిపోయి నీళ్లు వడపోసుకొని త్రాగే గ్రామాలు చాలా ఉన్నాయి. వీళ్లంతా ఎక్కువగా అతిసారంతోను, వాంతులు, విరోచనాలు, జ్వరాలతోను బాధపడుతుంటారు. ఆసుపత్రులలో డాక్టర్లు లేకపోవడం వలన ఇబ్బంది పడుతూ ఉన్నారు. కాబట్టి మేము డాక్టర్లను ఎప్పుడో నియమిస్తాము, మేము తర్వాత ఇంటర్వ్యూ చేస్తాము, పరిశీలనలో ఉంది అంటే ఇప్పుడు అయ్యే పని కాదు. వెంటనే మీరు ఎందుకంటే వేసవి కాలం విపరీతమైన ఎండలు కాబట్టి ఖచ్చితంగా రోగాలు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది కనుక, వెంటనే డాక్టర్లను నియమించవలసినదిగా కోరుతున్నాను. ఎమర్జెన్సీగా కొంతమందిని నియమించి ఏర్పాటు ఏమన్నా చేస్తున్నారా? మంత్రిగారిని అడుగుతున్నాను. తరువాత గర్భిణి స్త్రీలకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. వాళ్లకు డెలివరి టైం అప్పుడు కూడా మహిళా డాక్టర్లు లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారు. అనేకమైన ఆసుపత్రులలో పిల్లల డాక్టర్లు, గైనకాలజిస్టులు ఉండటం లేదు. ముఖ్యంగా వీళ్లను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ : (ఉపాధ్యాయుల నియోజక వర్గం – కడప, కర్నూలు, అనంతపురం) సర్, రెండవ ప్రశ్నకు జవాబుగా చర్యలు తీసుకుంటున్నాము అంటున్నారు. అయితే దానికి ఒక టైమ్ టేబుల్ ప్రకటించవలసినదిగా కోరుతున్నాను. పి.హెచ్.సీ.లలో ఎప్పుడు డాక్టర్లను నియమిస్తారు, దానికి టైమ్ టేబుల్ ఏమిటి? కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో ఎప్పుడు డాక్టర్లను నియమిస్తారు దానికి టైమ్ టేబుల్ ఇవ్వండి. మెడికల్ కాలేజీలలో ఉంటున్న టెర్షరీ కేర్ ఇన్‌స్టూషన్స్‌లో ఉంటున్న డాక్టర్లను ఎప్పుడు నియమిస్తారు దానికి టైమ్ టేబుల్ ఏమిటి? ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే గత సమావేశాలలో కూడా ఇదే ప్రశ్నను మేము అడగడం జరిగింది. మీరు ఇంచుమించు ఇదే సమాధానం చెప్పారు. డాక్టర్ల లేకపోవడం, డాక్టర్లు పదవులను నియమించకపోవడం వలన ఈ రోజు health system అంతా collapse అయ్యే విధంగా ఉన్నది. కాబట్టి వీటిని ఎప్పటిలోగా ఇస్తారో ఒక టైమ్ టేబుల్‌ను మీరు ఇవ్వగలరా? అని చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి టి. రత్నాబాయిః సర్, గిరిజన ప్రాంతాలలో ఈ సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. చాలా మంది experts ని, organizers ను నేను కలవడం జరిగింది. వాళ్లు ఏమంటున్నారంటే గిరిజన ప్రాంతాలలో మాకు వసతి కల్పిస్తే మేము ఉచితంగా సేవలు చేస్తామని అంటున్నారు. మీ ద్వారా మేము మంత్రి గారిని కోరేదేమంటే అటువంటి వారికి మీరు ఏమన్నా సహాయం చేయగలరా?

డా. కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, Director of Health విభాగం క్రింద మొత్తం 2027 మంది డాక్టర్లకు, డెంటల్ సబ్జక్ట్‌లో 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి, డాక్టర్లలో 1550 ఉన్నారు, 205 మందిని కాంట్రాక్టు ద్వారా తీసుకున్నాము. ఇంకా 267 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ వైద్య విధానపరిషత్‌లో 454 కు 222 ఖాళీగా ఉన్నాయి. అందుకే సభ్యులు రాజకుమారి గారు, గేయానంద్‌గారు అడిగిన దానికి 120 మంది డాక్టర్లను తీసుకోవడానికి 3 రోజుల క్రితం అనుమతి వచ్చినది. ఈ వారంలో డాక్టర్లను నియమిస్తాము. అలాగే డి.హెచ్.లో గానీ APVVP లోగానీ, అలాగే Director of Medical Education లో ఉన్న అన్నింటిలో 571 పోస్టుల నియామకానికి సంబంధించిన ఫైలు అనుమతుల కొరకు ఫైనాన్స్ శాఖకు పంపించడం జరిగింది. అక్కడ క్లియర్‌కాగానే డాక్టర్లను నియమిస్తాము.

డా. ఎం. గేయానంద్ః సార్, నేను అడిగిన టైం టేబుల్ అంశానికి మీరు సమాధానం చెప్పలేదు. ఎప్పటిలోగా మీరు డాక్టర్లను నియమిస్తారు.

శ్రీమతి టి. రత్నాబాయిః సర్, గిరిజన ప్రాంతాలలో వాళ్లు ఉచితంగా సహాయం చేస్తామంటున్నారు, దానికి సమాధానం మీరుచెప్పలేదు.

డా. కామినేని శ్రీనివాస్ః ఒక వారంలో 120 మంది డాక్టర్లను నియమిస్తాము. టైమ్ టేబుల్ చెప్పాలంటే కొంచెం ఆలోచించి చెబుతాము. అన్నీ వీలైనంత త్వరలో చేస్తాము. ఒక వారంలో 120 మంది డాక్టర్లను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకుంటున్నాము. మిగిలిన 571 మందిని ఫైనాన్స్ క్లియరెన్స్ వచ్చిన వెంటనే తీసుకుంటాము. Please understand.

గిరిజన ప్రాంతాలలో తప్పకుండా improve చేయడానికి అలాగే గర్భిణి స్త్రీ విషయంలో కొత్తగా ఒక ప్రాజెక్టును మొదలుపెట్టాము. అక్కడున్న నాలుగు ఏరియాలలో సి.హెచ్.సిలను తీసుకొని అక్కడున్న ప్రజలందరికి మందులు కల్పించే సదుపాయం, అంతే కాకుండా, కేవలం గర్భిణీ స్త్రీలను పరిశీలించడానికి ఎప్పటికప్పుడు update కావడానికి కృషి చేస్తాము. అలాగే గిరిజన ప్రాంతాలలో just delivery rooms కాకుండా birth waiting rooms కూడా పెడుతున్నాము. ఎందుకంటే గర్భిణి స్త్రీలు నొప్పులు వచ్చిన తర్వాత వస్తే కష్టమవుతుంది కాబట్టి అంచనా వేయబడిన డెలివరి సమయానికి ముందే అక్కడకు వచ్చే సదుపాయాలను కల్పిస్తాము.

శ్రీమతి టి. రత్నాబాయిః సార్, గిరిజన ప్రాంతాలలో డాక్టర్లు ఉచితంగా సహాయం చేస్తామంటున్నారు దాని గురించి చెప్పండి.

డా. కామినేని శ్రీనివాస్ః తప్పకుండా ఉచితంగా సహాయం చేసే డాక్టర్లను ఆహ్వానిస్తాము. అలాంటి వాళ్లు సమాజంలో ఉన్నారు. తప్పకుండా వారిని encourage చేస్తాము.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః (శాసనసభ నియోజక వర్గం) డాక్టర్ల బదిలీ విషయంలో కూడా విపరీతమైనటువంటి అవినీతి జరుగుతున్న విషయం వాస్తవమేనా? ఒక సన్నివేశం నేను వివరిస్తాను. పులివెందుల ఏరియా ఆసుపత్రులలో అసలు డాక్టర్లు లేరు. అసలే డాక్టర్లు లేరంటే ఉండే ఒక డాక్టర్‌ని కూడా తీసుకువెళ్లి బదిలీ చేయడం జరిగింది. Retain చేయమంటే చేయనటువంటి పరిస్థితి, తప్పుడు సమాచారాలు వస్తున్నాయి. ఇవన్నీ ఏమన్నా మంత్రిగారి దృష్టికి వచ్చాయా, తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

MR. CHAIRMAN: You can initiate action.

డా. కామినేని శ్రీనివాస్ః తప్పకుండా. అధ్యక్షా, ఎక్కడో నాకు తెలియకుండా జరిగిన విషయంలో అవినీతి జరిగిందంటే దాని గురించి నేను చెప్పలేను కానీ, నాకు తెలిసి నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను నా పిల్లలు మీద ఒట్టు పెట్టాను. అందుకని అవినీతి జరిగే ప్రసక్తే లేదు. నా పిల్లలు అంటే నాకు చాలా ఇష్టం. జీవితంలో ఎప్పుడు జరగలేదు. రాబోయే రోజులలో జరగదని ఈ సభకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం నా సొంత ఏజెన్సీ అయితే చేయగలము. మీకు తెలుసు ప్రభుత్వంలో పద్ధతులు ఉంటాయి. నా దృష్టికి కూడా కొన్ని విషయాలు వచ్చాయి. చాలా బాగున్నాయి అని నేను చెప్పడం లేదు. It is a serious issue. You will see results very soon.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, ఒకసారి వినండి మంత్రిగారు వాళ్ల పిల్లలు మీద ఆ మాట అనకూడదు. ఎందుకంటే వారు మంచి కుటుంబం నుంచి వచ్చారు. యడ్లపాటి వెంకట్రావుగారికి ఆయన స్వయాన మేనల్లుడు, వాళ్ల భార్య తిలక్ అనే గొప్ప డాక్టర్ కుమార్తె. ఇప్పుడు ఆమె ఉద్యోగం చేస్తున్నారు. ఈయన మంత్రి అని ఉద్యోగం మానివేయకుండా ఇంకా ఉద్యోగం చేస్తూనే ఉన్నారు. చాలా నిజాయతీ గల కుటుంబం. కాబట్టి ఈ విషయాలన్నీ ఎందుకు చెబుతున్నానంటే సతీష్ గారు కూడా మంత్రిగారిని ఉద్దేశించి అనలేదు. డిపార్టుమెంట్‌లో వచ్చిందని అని ఉండవచ్చు. మంత్రిగారు మానసికంగా ఈ విధంగా బాధపడకూడదని తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: In that case, Deputy Chairman himself initiate action and bring it to the notice of the Hon'ble Minister also. Since it is your area, you have every right to initiate.

Next Question, Lakshman Raogaru, please put your question.

## ఎన్ ఆర్‌హెచ్ ఎం లోని బహుళార్థ ప్రయోజక వర్కర్లు

ప్రశ్న నెం.7843 (18)

సర్వశ్రీ ఎం.వి.ఎస్.శర్మ, కె.ఎస్ లక్ష్మణరావు, బాలసుబ్రమణ్యం విటపు, ఎం.ఎల్.సి లు.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆంధ్రప్రదేశ్ ఉత్తర తీర ప్రాంత జిల్లాలలో ఎన్‌విబిడిసిపి (ఎన్‌ఆర్‌హెచ్‌ఎం) మల్టీ పర్పస్ వర్కర్స్ (పురుష) సర్వీసులను 2014, అక్టోబరు నుండి తొలగించారన్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, వారి సర్వీసులను కొనసాగించడానికి తీసుకోబోయే చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్) ః

అ) అవునండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: (పట్టభద్రుల నియోజక వర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) వర్కర్స్‌ను తీసుకోవడంలో వచ్చిన సమస్య ఏమిటి? సమస్య ఉంటే చెప్పండి. If it is convincible, we will also accept. వాళ్లను 2014లో సర్వీసు నుంచి తీసివేసారు. మళ్లీ ఎప్పుడు తీసుకుంటారని వాళ్లు ఎదురూ చూస్తూ ఉన్నారు. దాని గురించి వివరణ చెప్పండి.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, ఈ గిరిజన ప్రాంతాలలో ప్రపంచ బ్యాంకు సహాయంతో 2010 నుంచి 2014 మార్చి వరకు 4 జిల్లాలలో కలిపి 73 పోస్టులను ఇవ్వడం జరిగింది. ఈస్ట్ గోదావరిలో 27, విశాఖపట్టణంలో 28, విజయనగరంలో 9, శ్రీకాకుళంలో 9 పోస్టును ఇవ్వడం జరిగింది. కానీ ఇది మార్చి 2014 కి అయిపోతే 1 సంవత్సరం పొడగించమని రాస్తే ఆరు నెలలు ఇచ్చారు. ఆ ఆరు నెలలు ఆక్టోబరుతో అయిపోయింది. ఇంతకుముందే గిరిజన ప్రాంతాలలో కాంట్రాక్టు గా గానీ, రెగ్యూలర్‌గా పనిచేసే వాళ్లు 270 మంది ఉన్నారు. శ్రీకాకుళంలో 114, విజయనగరంలో 40, వైజాగ్‌లో 69, ఈస్ట్ గోదావరిలో 49. వీళ్లను గిరిజన ప్రాంతాలకు ఎక్కువ మందిని పంపించే ప్రయత్నం చేస్తున్నాము. ఇది సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్. ఆ 73 మందిని మనము తీసుకునే అవకాశం లేదు.

**ఉ.11.00**

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, మొన్న లేబర్ చట్టాల గురించి చర్చ జరిగినప్పుడు ఇలాంటివే వచ్చాయి. ప్రపంచబ్యాంకు కానీ, కేంద్రప్రభుత్వం కానీ రకరకాల పథకాల ద్వారా మనకు నిధులు ఇవ్వడంతోపాటు, వాటి ద్వారా మనకు కొన్ని ఉద్యోగాలు కూడా ఇస్తున్నారు. కానీ, ఆ పథకాలు అయిపోయిన తరువాత వారిని నిర్దాక్షిణ్యంగా ఇంటికి పంపించేస్తున్నారు. ఇప్పుడు క్రొత్తగా మోడల్ స్కూల్స్ గురించి కూడా మేము ఏమీ సహకరించబోమని ఇలాగే చెప్పడం జరిగింది. మా దగ్గర పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్లు వచ్చారు. ఆ స్కీం 5 యేళ్ళ పాటు పనిచేసింది, ఆ తరువాత వారిని తీసేశారు, ఆ కంప్యూటర్లు కూడా మూలపడ్డాయి. ఇలా ఎక్కడినుంచైనా మనకు పథకాలు వచ్చినప్పుడు ఆ పథకాలు 4, 5 సంవత్సరాలు ఉన్న తరువాత ఆ ప్రాజెక్టులు కొనసాగించ వలసినవా, లేక కొనసాగించక్కరలేదా అనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి. ఈ పథకాలకు సంబంధించి ప్రభుత్వానికి, ప్రపంచ బ్యాంకుకు గల ఒప్పందం ఏమిటి? 5 సంవత్సరముల తరువాత ఈ పథకాన్ని కొనసాగిస్తూ, మీరు స్వంతంగా చేసుకుంటామనే పద్ధతిలో దీనిని చేశారా, లేక 5 సంవత్సరములు ఒక ప్యాకేజిగా చేసి దీనిని వదిలేద్దామనుకున్నట్లుగా చేశారా? ప్రస్తుతం ఇది పెద్ద సమస్యగా మారుతోంది. అన్ని శాఖలలోను ఇది మేజర్ ఇష్యూ క్రింద మారిపోతోంది. వీటికి కంటిన్యుయేషన్ ఉండక వారి ఉద్యోగాలు కూడా అర్థాంతరంగా పోతున్నాయి కాబట్టి, గౌరవ మంత్రిగారు వీటికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాసరావు ః గౌరవ సభ్యులు అడిగినట్లుగా అది ప్రపంచ బ్యాంకు స్కీము. దానిని సుమారు నాలుగు సంవత్సరముల పాటు ఇచ్చి, ఆరు నెలల సమయాన్ని పొడిగించారు. నేననేది మనకు లేకపోతే, నిజంగానే ఆ స్కీముని కొనసాగించాలి. సుమారు 270 మంది వర్కర్స్ ఉన్నారు. ఎక్కడైనా వ్యవస్థలో క్రింద నుంచి పై దాకా మనందరం ఉన్నది పేషెంట్ల కోసమే. ఒక స్కీములో వచ్చిన ఉద్యోగస్తులను శాశ్వతంగా కొనసాగించాలంటే, వారిని ఖాళీగా కూర్చోపెట్టి జీతాలు ఇవ్వాలి. ఇప్పటివరకూ సుమారు 279 మంది ఉన్నారు. వారిని అన్నిచోట్లకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం కొనసాగించకపోతే, మన దగ్గర తగిన ఏర్పాట్లు ఉండవు. వీరందరినీ కొనసాగించాలంటే, వారికి తగిన జీతాలు ఉండవు. అప్పుడు మనమే వారికి జీతాలు ఇవ్వడం లేదని గొడవ చేస్తాము. ప్రస్తుతం మనకున్న వ్యవస్థను, ఆసుపత్రులను బాగుచేసి, ఎక్కడైనా లీకేజిలు ఉంటే, వాటికి మరమ్మత్తులు చేయడం, మౌలిక సదుపాయలను ఏర్పాటు చేసి, డాక్టర్లను అందుబాటులో ఉంచగలిగితే, ఇప్పటికి మనం బాగా సాఫల్యం చెందినట్లే. రాబోయే రోజులలో మరింత సిబ్బందిని పెంచుకుని, మరిన్ని కార్యక్రమాలను కూడా చేపట్టవచ్చు. అంతేకానీ, ఇప్పుడున్న పరిస్థితులలో లేని బరువును మోయాలంటే ప్రభుత్వానికి కష్టమవుతుంది. ఇప్పటికే, ఉన్న బరువు చాలా ఎక్కువగా ఉన్నది. ఇంక మోసే పరిస్థితి లేదు. దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, దీనిపేరే ఎన్‌విబిడిసిపి. ఇది ఒక జాతీయ కార్యక్రమం. Vector borne diseases కు సంబంధించిన కార్యక్రమం. అంటే, మలేరియా, చికెన్‌గున్యా, స్వైన్ ఫ్లూ ఇలా చాలా రకాలు జబ్బులకు సంబంధించింది ఈ వెక్టార్ బోర్న్ డిసీజెస్. ఈ జబ్బులకు సంబంధించిన కార్యక్రమంలో ఆ జబ్బులన్నీ రావడం మానేస్తే, ఈ పథకాన్ని ఆపేశారు. వీటికి ప్రత్యామ్నాయంగా మీరు ఏం చేస్తున్నారనేది సమస్యాత్మకంగానే ఉంది. ఒక ప్రాజెక్టు అయిపోయాక, మరొక ప్రాజెక్టు ప్రారంభమయ్యే సమయంలో కొంత ఖాళీ ఉంటోంది, దానిని ఎవరు పూర్తి చేస్తారు? ఆ సమయంలో వీరందరిని ఏం చేయాలనేది కూడా ప్రభుత్వం తగిన ప్రణాళికలు వేసి ఆలోచించాలి. ప్రాజెక్టులు వచ్చినప్పుడు వీరిని తీసుకుని, డబ్బులు ఇవ్వడం, డబ్బులు అయిపోగానే వారిని వదిలెయ్యడం. ఇదేమి పద్ధతి సార్? ఈ రకంగా ఆరోగ్య వ్యవస్థ ఏ విధంగా బలోపేతం అవుతుంది సార్.

సార్, మంత్రిగారి ఇంటిగ్రిటి ఎవరికి రాదు సార్, ఆయనను అందరూ గౌరవిస్తారు. ఆయన అనంతపూర్‌కు వచ్చినప్పుడు I told that he is the only Minister who could say, I do not take money. ఆయన అన్నారని నేను పబ్లిక్‌లో కూడా చెప్పాను. అయితే, నేను చెప్పేదే మిటంటే, ఇప్పుడు ఆరోగ్యశాఖలో వారు ఏమీ తీసుకోరు, అది నిజం. కానీ, మొత్తం శాఖ అంతా అవినీతిమయంగా ఉంది. అవినీతి అనేది చాలా ముఖ్యమైన అంశంగా ఉంది. ఎంతముఖ్యమైనది అంటే, ప్రతి అంశంలో కూడా అక్కడ డబ్బు ఇవ్వడం, అవినీతి అనేది చేయవలసిందే. మరి ఈ అవి నీతిని రూపుమాపడానికి గౌరవ మంత్రిగారు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయ వలసిందిగా కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాసరావు ః అధ్యక్షా, కొన్ని పథకాల ద్వారా తీసివేసిన సుమారు 270 మంది కూడా గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నారు. అంతమందిని మనం కాంట్రాక్టు విధానంలో కానీ, రెగ్యులర్‌గా పనిచేస్తున్నవారు కూడా ఉన్నారు. అలాగే, ఏ ప్రభుత్వమైనా, ఏ వ్యవస్థ అయినా

ఒక్కసారిగా మారిపోదు. ఇది గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. అంటే, శాఖలకు తరచుగా మెసేజ్‌లు వెడుతున్నాయి. నేను గతంలో చెప్పినట్లుగా డిఎం & హెచ్‌ఓ లను ఏ విధంగా ఎంపిక చేశామో చెప్పాను. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్లు అందరికీ అర్థమయ్యింది. What is the view of the Government? అన్ని జిల్లాలలో తిరిగి, అందరి డాక్టర్లతో సమావేశాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వం ఏమనుకుంటోంది, నాకు ఏం కావాలో చెప్పాను. మార్పు వస్తుంది. అలా అని ఈరోజు అంతా బావుందని కూడా నేను చెప్పడం లేదు. బాగు చేయాలి, బాగు చేద్దాం. మీ అందరి సహకారం కూడా కావాలి.

## జె.ఎన్.టి.యు(కె)లో పెట్రో కెమికల్స్ కోర్సు

ప్రశ్న నెం.8017 (33)

శ్రీ బొడ్డు భాస్కర రామారావు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) కాకినాడ జెఎన్‌టియులో ఇప్పటివరకు పెట్రో కెమికల్ కోర్సులో డిగ్రీ పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత?

(అ) సదరు విశ్వవిద్యాలయం ద్వారా గెయిల్, జిఎస్‌పిఎల్, రిలయన్స్ ఇండస్ట్రీలలో సమకూర్చిన ఉపాధికల్పన వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు)

(అ) కాకినకాడ జెఎన్‌టియు నుండి ఇప్పటివరకు పెట్రో కెమికల్ కోర్సులో 85 మంది విద్యార్థులు డిగ్రీని పొందారు.

| విద్యా సంవత్సరం | మొత్తం సీట్ల సంఖ్య | డిగ్రీ పొందిన విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| 2009-2013 | 50 | 48 |
| 2010-2014 | 50 | 37 |
| మొత్తం | - | 85 |

(ఆ) ఈ క్రింది పరిశ్రమలలో సమకూర్చిన ఉపాధి కల్పన వివరాలు :-

| | | |
|---|---|---|
| రిలయన్స్ | - | 04 |
| గెయిల్ (జిఐఎఎల్) | - | 01 |
| జిఎస్‌పిఎల్ | - | ఏమీ లేదు. |

శ్రీ బొడ్డు భాస్కర రామారావు (స్థానిక సంస్థల నియోజక వర్గం - తూర్పుగోదావరి): అధ్యక్షా, జెఎన్‌టియు నుంచి వచ్చిన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అక్కడ స్థానికంగా ఉండే పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించాలనే భావనతోనే వీటిని ఏర్పాటు చేశారు. కానీ, ఆ పర్పస్ ఏ విధంగానూ

సర్వైవ్ అవడం లేదు. అదేవిధంగా, కాకినాడ–విశాఖపట్టణం పెట్రో కారిడార్ అని ప్రకటించారు. వాటికి నిధులు ఏమైనా ప్రభుత్వం సమకూర్చిందా? వాటికి సంబంధించి ఏ పరిశ్రమలు వస్తున్నాయో గౌరవ మంత్రిగారు వివరణ ఇవ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందే ఉద్యోగావకాశాలను ఇస్తామని చెప్పడం జరిగింది. గౌరవ మంత్రిగారు కూడా శాఖల పరంగా ప్రయత్నాలలో ఉన్నామని చెప్పారు, చాలా సంతోషం. ఈ ఉద్యోగాలు ఆలస్యం కాకుండా, త్వరితగతిన ఎక్కువ మందికి అంటే, ఎవరైతే నష్టపోయారో, మెరిట్ ఆధారంగా అన్నివిధాల చూసి, అందరికీ ఉద్యోగాలను భర్తీచేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, ఈ పెట్రో కెమికల్ కోర్సు అనేది రాష్ట్రంలోనే జెఎన్‌టియు కాకినాడలో ఒక్కచోట మాత్రమే ఉంది. దానిని 2009లో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం నేను చెప్పినదానిలో కాకుండా, వేరే పరిశ్రమలు NFCL, TCS, GAIL, CAPGEMINI, Kakinada Sea Port, Universal Web designing మొత్తం అన్నీ తీసుకుంటే, మొదటి బ్యాచ్‌లో సుమారు 41 మందికి ప్లేస్‌మెంటు వచ్చింది. మరొకదానిలో 30 మందికి వచ్చింది. మొత్తం కలిపి సుమారుగా 75 మందికి ఇందులో అవకాశాలు వచ్చాయి. అంతేగాకుండా గౌరవ సభ్యులు Petro Chemical corridor గురించి అడిగారు. వాటి గురించి ప్రజలలోకి ఒక తప్పుడు సంకేతం వెళ్ళడంతో గౌరవ ముఖ్యమంత్రిగారు అవగాహన కల్పించేందుకు దానిని కొంత పెండింగులో పెట్టమని చెప్పారు. ప్రస్తుతం అది పెండింగులో ఉంది. అలాగే మనకు త్వరలో ఒక పెట్రోలియం విశ్వవిద్యాలయం కూడా రాబోతోంది. దానిని కూడా త్వరలోనే పూర్తిచేస్తాము.

MR. CHAIRMAN : The Question No. 8180 (54) is postponed at the request of the Member.

## జాతీయ ఆహార భద్రతా కార్యక్రమం అమలు

ప్రశ్న నెం. 7840 (94)
శ్రీ బి. చంగల్ రాయుడు ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో జాతీయ ఆహారభద్రత కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతున్నదా?
(ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, అగ్రి ప్రాసెసింగ్‌స మార్కెటింగ్, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

(అ) అవునండీ.
(ఆ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం. 7840 (బి) ఖండానికి సమాధానం

"రాష్ట్రంలో జాతీయ ఆహార భద్రత కార్యక్రమం అమలుపై వివరణ "

రాష్ట్రంలో ఈ పథకాన్ని వరి, పప్పు ధాన్యాలు, ముతక ధాన్యాలు మరియు వాణిజ్య పంటలు (ప్రత్తి, గోగు మరియు చెరకు) వంటి 4 ఉప-పథకాలలో అమలు చేయడమవుతున్నది.

ఎన్ఎఫ్ఎస్ఎం వరి, పప్పు ధాన్యాలు, ముతక ధాన్యాలు మరియు వాణిజ్య పంటలు పథకాన్ని అమలుచేయడానికి కేంద్ర ప్రభుత్వం గుర్తించిన జిల్లాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | వరి | పప్పు ధాన్యాలు | ముతక ధాన్యాలు | ప్రత్తి | గోగు | చెరకు |
|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | శ్రీకాకుళం | విశాఖపట్టణం | శ్రీకాకుళం | శ్రీకాకుళం | శ్రీకాకుళం |
| 2. | విజయనగరం | విజయనగరం | గుంటూరు | విజయనగరం | విజయనగరం | విజయనగరం |
| 3. | విశాఖపట్టణం | విశాఖపట్టణం | ప్రకాశం | కృష్ణా | - | విశాఖపట్టణం |
| 4. | కడప | తూర్పుగోదావరి | కర్నూలు | గుంటూరు | - | తూర్పుగోదావరి |
| 5. | అనంతపురము | పశ్చిమగోదావరి | చిత్తూరు | ప్రకాశం | - | పశ్చిమగోదావరి |
| 6. | - | కృష్ణా | - | కర్నూలు | - | కృష్ణా |
| 7. | - | గుంటూరు | - | - | - | గుంటూరు |
| 8. | - | నెల్లూరు | - | - | - | నెల్లూరు |
| 9. | - | ప్రకాశం | - | - | - | కడప |
| 10. | - | కడప | - | - | - | కర్నూలు |
| 11. | - | కర్నూలు | - | - | - | చిత్తూరు |
| 12. | - | అనంతపురము | - | - | - | - |
| 13. | - | చిత్తూరు | - | - | - | - |

...2.

-2-

ఎన్ఎఫ్ఎస్ఎం క్రింద 2014-15 సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపును కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది విధంగా చేసింది.

2014-15 సంవత్సరానికి ఎన్ఎఫ్ఎస్ఎం క్రింద కేటాయించిన బడ్జెట్‌ను చూపే పట్టిక

(రూ. లక్షలలో)

| పథకం | 2014-15 సంవత్సరానికి కేటాయింపు | తిరిగి చెల్లుబాటులోకి తెచ్చిన మొత్తంతోపాటు 2014-15 సంవత్సరానికి అందుకొన్న మొత్తం నిధులు |
|---|---|---|
| ఎన్ఎఫ్ఎస్ఎం-వరి | 3294.430 | 2637.16 |
| ఎన్ఎఫ్ఎస్ఎం-పప్పు ధాన్యాలు | 5646.308 | 5998.48 |
| ఎన్ఎఫ్ఎస్ఎం-ముతక ధాన్యాలు | 641.670 | 481.25 |
| ఎన్ఎఫ్ఎస్ఎం-వాణిజ్య పంటలు | 87.800 | 84.60 |
| **మొత్తం** | **9670.208** | **9201.49** |
| పప్పు ధాన్యాలలో అదనపు విస్తీర్ణాన్ని పెంచడం | 980.000 | 980.00 |
| **వెరశి మొత్తం** | **10650.208** | **10181.49** |

ప్రత్తిపాటి పుల్లారావు,
వ్యవసాయ, అగ్రి-ప్రాసెసింగ్, మార్కెటింగ్,
గిడ్డంగులు, పశుసంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి,
మత్స్య శాఖ మంత్రి

శ్రీ బి. చెంగల్‌రాయుడుః అధ్యక్షా, (ఎన్ఎఫ్ఎస్‌పి) National Food Security Programme అని ఒక ప్రశ్నను ఇందులో పెట్టడం జరిగింది. బిపిఎల్ కార్డు హోల్డర్సుకు National Food Security Act క్రింద ఎన్ని కిలోల బియ్యం ఇస్తారు అనేది నా ప్రశ్న. అది ఎక్కడో పోయినట్లు ఉంది. వీటిక్రింద కేంద్రప్రభుత్వం దాదాపు రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టి, ఆనాడు యుపిఎ ప్రభుత్వం తీసుకువచ్చింది. రెండు సంవత్సరములు తర్జనభర్జనలు పడిన తరువాత పేదవారికి సుమారు 35 కిలోల బియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో దీనిని పెట్టారు. ఇది మంత్రిగారి దగ్గర సమాధానం ఉంటే మంచిది, లేకపోతే ఫరవాలేదు. ఇంత డబ్బు కేంద్రప్రభుత్వం కేటాయించింది. ఇది తక్కువ సొమ్ము కాదు. ఇప్పటివరకూ ఎంత ఖర్చు పెట్టారు. 2014–15లో కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బులను ఎంత ఖర్చుపెట్టారు? ఇంకా ఖర్చుపెట్టవలసినది ఎంత ఉంది? ఈ విషయాలను గౌరవ మంత్రిగారు తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ. 11.10

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ క్రింద ప్యాడీకి 13,140 హెక్టార్లకు గాను, రూ.7,300 చొప్పున, రూ.32,94,00,000/- కేటాయించడం జరిగింది. అయితే, అందులో ఖర్చు పెట్టింది రూ.26,37,00,000/-. అదేవిధంగా, పప్పు ధాన్యాల క్రింద రూ.56,46,00,000/- కేటాయించగా, ఖర్చు పెట్టింది రూ.59,98,00,000/-. అంటే గత సంవత్సరం డబ్బు కూడా కొంత యాడ్ అయ్యింది. అదేవిధంగా, ముతక ధాన్యాల క్రింద రూ.64,16,70,000/- కేటాయించగా, దానికి గాను రూ.48,00,00,000/- ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా, వాణిజ్య పంటలకు రూ.87,00,000/-కేటాయించగా, రూ.84,60,000/- ఖర్చుపెట్టడం జరిగింది. ముతక ధాన్యాల క్రిందకు వచ్చేటప్పటికి రూ.6,41,00,000/- గాను, రూ.4,81,00,000 మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది.

శ్రీ బి. చెంగల్ రాయుడు: అధ్యక్షా, బడ్జెట్ అలొకేషన్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఒకటేమంటే తక్కువ కాల వ్యవధిలో ఎక్కువ పంట దిగుబడినిచ్చే వంగడాలను అభివృ ద్ధిపరచడం, నీటిని ఎక్కువగా వినియోగించకుండా, ఎక్కువ పంట దిగుబడి సాధించే పంటలకు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు మనకు ఒక రీసెర్చ్ వింగ్‌ని కూడా కేటాయించడం జరిగింది. దీంట్లో రీసెర్చ్‌కి సంబంధించి ఇక్కడెక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారనేది మెన్షన్ చేయలేదు. దానికి కేటాయించింది ఎంత? ఒకవేళ కేటాయింపులు  చేసుంటే ఖర్చయ్యింది ఎంత? ఆ వివరాలు కావాలి. రెండవదేమంటే - ఇక్కడ రీవ్యాలిడేటెడ్ అమౌంట్‌ని తీసుకువచ్చి పెట్టారు. అగ్రికల్చర్‌కు బాగానే ఖర్చుపెడుతున్నారు, ఫర్వాలేదు.

అధ్యక్షా, ఇటీవల రాయలసీమ నుండి గుజారాత్‌కు వేరుశనగ విత్తనాలను తీసుకువెళుతున్నారు. వాళ్లు 100 పర్సంట్ వెయిట్ వచ్చే విధంగా తీసుకు వెళుతున్నారు. విత్తనాలను బాగా సెగ్రిగేట్ చేసి, సత్తు విత్తనాలన్నీ తీసేసి, క్వింటాలుకు రూ.7,000/- ధర చెల్లించి రైతుల దగ్గర కొనుక్కుని వెళుతున్నారు. అయితే, అగ్రికల్చర్ డిపార్టుమెంటు నుండి మనమిస్తున్న విత్తనాలను మీరు కూడా చూశారు. నేను కూడా రెండు ఎకరాల్లో వేరు శనగ పంటని సాగు చేస్తున్నాను. మొత్తం కొలిస్తే, 40 శాతం కూడా రికవరీ రాలేదు. ఏదేమైనా ఫుడ్ సెక్యూరిటీ యాక్టులో నిబంధనల్ని బాగా పొందుపరిచారు. దాన్ని మంత్రి గారు స్టడీ చేసి, మంచి విత్తనాలు రైతులకు అందించేందుకు ప్రయత్నం చేయాలి.

అలాగే, మీరొక పని చేయండి సార్. రైతుల్నే విత్తనాలను కొనుక్కోమని చెప్పండి. ఆ సబ్సిడీ డబ్బుల్ని నేరుగా రైతుల అక్కౌంట్లలోకి వేసేయండి. ఏపీ సీడ్స్ కార్పోరేషన్ వారు రైతుల దగ్గర నుండి ఎక్కువ ధర పెట్టి విత్తనాలు కొనాల్సి వస్తోంది. కాబట్టి, రైతులకే నేరుగా అమౌంట్‌ని అక్కౌంట్లకు వేస్తే బాగుంటుంది. అలాగే, రైతులకు కావాల్సిన ఎక్విప్‌మెంట్‌ని ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నుండి కొనుగోలు చేస్తే, 40 శాతం ధర ఎక్కువగా ఉంటోంది. ఉదాహరణకు ఒక స్ప్రేయింగ్ మెషీన్ ఖరీదు బహిరంగ మార్కెట్లో రూ.10,000/- ఉంటే, మీ దగ్గర కొనాలంటే రూ.14,000/- ధర ఉంటోంది. అంటే, ఆ నాలుగు వేల రూపాయలు ఎటు పోతున్నట్లు? అందువల్ల, మీరు ఇవన్నీ ఒక్కసారి స్టడీ చేయండి. మీకు వీలుంటే అగ్రికల్చర్‌లో ఇంట్రస్ట్ ఉన్న వాళ్లందరితో ఒక మీటింగ్ పెట్టండి. ఇప్పటికి మీరేదో కొంత ఎక్సర్‌సైజ్ చేస్తున్నారు. In person, I have to appreciate your exercise. ఆ ఎక్సర్‌సైజ్‌లో భాగంగానే, వ్యవసాయంలో ఉపయోగించే పనిముట్లు కూడా 40

శాతం గ్యాప్‌లో వెళ్లిపోతున్నాయి. కన్జ్యూమర్‌కు, ప్రొడ్యూసర్‌కు మధ్యనున్నటువంటి వాళ్లే ఆ మొత్తాన్ని కన్జ్యూమ్ చేస్తున్నారు. కాబట్టి, ఆ విషయంలో చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః అధ్యక్షా, ఒక్క నిమిషం.

MR.CHAIRMAN: We are going with the listed names only. It is already 11.15 am.

SRI. RUDRARAJU PADMARAJU: Kindly permit me Sir. ఈ దేశంలో సుమారు 120 కోట్ల మంది ప్రజానీకం ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఆహారభద్రతా చట్టం ముఖ్య ఉద్దేశమేమంటే – దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారు ఆకలితో అలమటించకుండా ఉండాలని, సుమారు 80 కోట్ల మంది ప్రజానీకానికి ఈ చట్టాన్ని వర్తింప చేయాలన్న ఉద్దేశంతో చేసిన చట్టమది. అందులో భాగంగా, రూ.1 లక్షా 20 వేల కోట్లు ఖర్చు పెట్టాలనే గొప్ప ఆలోచనతో చేసిన కార్యక్రమమది. ఈ రోజు మనం రాష్ట్రంలో చూసినట్లయితే 1 కోటీ 20 లక్షల మంది తెల్లరేషన్ కార్డులున్నవారు ఉన్నారు. మరి వాళ్లందరికీ ఇది వర్తించే రీతిలో ఉందా? లేక వాళ్లిచ్చినటువంటి నార్మ్స్‌కి, మన నార్మ్స్‌కి ఏమన్నా వ్యత్యాసముందా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బి.చెంగల్ రాయుడు గారు మరియు శ్రీ రుద్రరాజు పద్మరాజు గార్లు ఇరువురూ కూడా ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ క్రింద కార్డ్స్ గురించి గానీ, డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ రైస్ గురించి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇది వాస్తవానికి మా ప్రోగ్రాంలో లేదు. సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు వారి దగ్గర దీని తాలూకు సమాచారముంది, దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ అన్నీ వాళ్ల దగ్గరే ఉన్నాయి. అయితే, ముఖ్యంగా గౌరవ సభ్యులు శ్రీ బి.చంగల్ రాయుడు గారు రీసెర్చ్‌కు సంబంధించిన బడ్జెట్ గురించి అడిగారు. అది కూడా యూనివర్సిటీకి ఎలాట్ చేశారు. కానీ, నేను సమాచారం తెప్పించుకుని, మీకు పంపిస్తాను.

అలాగే, సభ్యులు ఫార్మ్ మెకనైజేషన్‌కు సంబంధించి కూడా అడిగారు. దానికి సంబంధించి, గతంలో కొన్ని పర్టిక్యులర్ కంపెనీలు మెన్షన్ చేసి రైతుల మీద ఒత్తిడి తెచ్చి, కొన్ని కంపెనీ ప్రోడక్ట్సే వాళ్లకు ఇవ్వడం జరిగింది. అయితే, ఎంప్యానల్ చేసిన తరువాత, రైతుల ఇష్ట ప్రకారం ఏ బ్రాండు కావాలంటే, ఆ బ్రాండు కొనుక్కునే వెసులుబాటు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక కల్పించడం జరిగింది. ఇప్పుడు హార్టీకల్చర్ డెవలప్‌మెంట్‌లో భాగంగా, కొన్ని సబ్సిడీ మొత్తాలను నేరుగా రైతుల అకౌంట్లకే వేసే సిస్టాన్ని అమలు చేస్తున్నాము. ఇక్కడున్న వారందరూ ఆమోదిస్తే, ఆ సబ్సిడీ మొత్తాలను నేరుగా రైతుల అకౌంట్లలోకే వేసేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, కొంతమంది రైతులేమంటున్నారంటే – ఫుల్ అమౌంట్ కట్టుకునే శక్తి మాకు లేదు కాబట్టి, సబ్సిడీ ఇచ్చే పనిముట్లు మాకివ్వమని కొంతమంది అడుగుతున్నారు. హార్టీకల్చర్‌లో నేరుగా రైతు అకౌంట్‌కే సబ్సిడీని వేసే సిస్టం పెడితే, రైతులు కొంతమంది అపోజ్ చేస్తున్నారు. ఫుల్ అమౌంట్ కట్టే శక్తి మాకు లేదు కాబట్టి, సబ్సిడీని సబ్సిడీగానే ఉంచమని నాకు కొంతమంది రైతులు విజ్ఞప్తి చేశారు. కనుక భిన్నాభిప్రాయాలున్నాయి. ఇప్పుడైతే, ఎంప్యానల్ చేశాము కాబట్టి, రైతు ఇష్టానికి వదిలేస్తున్నాము. ఏ బ్రాండు కావాలంటే ఆ బ్రాండు తీసుకునేలా, ఫార్మ్ మెకనైజేషన్‌లో

ఉన్నటువంటి బ్రాండ్స్‌ని రైతు ఇష్టపూర్వకంగా కోరుకున్న కంపెనీనే తీసుకోవచ్చు. అదే సబ్సిడీ గనుక రైతులకు నేరుగా అక్కౌంట్లలోకి వేస్తే, కొంత మంది రైతులు అప్రిషియేట్ చేస్తున్నారు. ఫుల్ అమౌంట్ కట్టే శక్తి లేనివాళ్లు మాత్రం నష్టపోతారు కాబట్టి సబ్సిడీ సిస్టంనే కొనసాగించమని అడుగుతున్నారు. దీనిమీద ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముంది. ఇప్పుడు కంపెనీలను ఎంప్యానల్ కూడా చేశాము. ఎన్ని బ్రాండ్స్ ఉంటే, అన్ని బ్రాండ్స్ సర్టిఫై చేసి, ఆ ఎంప్యానల్‌లో రైతు కోరుకున్న బ్రాండ్‌నే తీసుకోవచ్చు.

శ్రీ బి. చెంగల్ రాయుడుః సార్...

MR.CHAIRMAN: I am not allowing. It is already 11.20 am.

శ్రీ బి. చెంగల్ రాయుడుః సార్, ప్రైస్ ఫిక్సింగ్‌కు సంబంధించి మాన్యుఫాక్చరర్‌కు, డీలర్‌కు మధ్యలో గ్యాప్ వస్తున్నది. మ్యాన్యుఫాక్చరర్ దగ్గర నుండి పనిముట్లు తెచ్చుకునేందుకు వెసులుబాటు ప్రస్తుతం ఉంది. అయితే, మీరు చెబుతున్నవి కత్తులు, కత్తెరలు, సికిల్స్ మొదలైన చిన్న వస్తువులు. కావాలంటే మీరు వాటిని 100 శాతం సబ్సిడీ మీద ఇచ్చేయండి. దాంట్లో మేమేమీ వద్దనేది లేదు. మీరు కూడా ఇస్తున్నారు.

నా విషయానికి వస్తే, నేను రూ.60,000/- ఖర్చు పెట్టి ప్రభుత్వ సబ్సిడీతో నిమిత్తం లేకుండా ఒక టిల్లర్ కొనుక్కున్నాను. అది క్రింద రోజుకు 500 చెట్లు తెంపుతుంది. లేబర్ ప్రాబ్లం తగ్గింది. గడ్డి కట్ చేసే మెషీన్ రూ.10,000/- మాత్రమే. మీ రేటు చూస్తే రూ.12,500/- ఉంది. అంటే రూ.2,500/- ఎక్కువగా ఉంది. కాబట్టి, ఇవన్నీ పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, సభ్యులు శ్రీ బి.చెంగల్‌రాయుడు గారు అడిగినటువంటివన్నీ కూడా సరిచేయాలంటే నేరుగా రైతుకే సబ్సిడీ అమౌంట్ వేస్తే, ఈ ప్రాబ్లమ్స్ అన్నీ పోతాయి. ఎందుకంటే, ఏపీ ఆగ్రోస్ వాళ్లు ఎంప్యానల్ చేసేటప్పుడు టెండర్లు పిలుస్తున్నాము. టెండర్లలో అందర్నీ రేట్స్ కోట్ చేసి పార్టిసిపేట్ చేయమంటున్నాము. టెండర్లు వచ్చినటువంటి వాటిల్లో రేట్లు ఫైనల్ చేయాల్సిన అవసరముంటుంది. ఆల్‌రెడీ కోట్ చేసిన రేట్ల విషయంలోనూ నెగోషియేషన్స్ కూడా చేస్తున్నారు. కానీ, మీరు చెప్పే సిస్టంకు రావాలంటే, నేరుగా రైతుకు సబ్సిడీ వేసే సిస్టం వచ్చినప్పుడు, ఎవరిష్టానికి వాళ్లు ఎక్కడ తక్కువుంటే అక్కడికిపోయి పనిముట్లు కొనుక్కునే అవకాశముంటుంది. కాబట్టి, అది కూడా పరిశీలిస్తాము.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మొత్తం 6 అంశాల మీద చర్చించాలని నిర్ణయం తీసుకున్నాము. దాంట్లో డ్రౌట్ ఒకటి. ల్యాండ్ పూలింగ్ ఫర్ క్యాపిటల్ సిటీ, లేబర్ ప్రాబ్లమ్స్, రివైవల్ ఆఫ్ సిక్ ఇండస్ట్రీస్ వంటివి కూడా ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్ః ప్రస్తుతం క్వశ్చన్ అవర్ అయిపోయింది. తరువాత కాల్ అటెన్షన్ ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్యః సార్, కాల్ అటెన్షన్ జరగనివ్వండి. దానికి నేను అభ్యంతరం చెప్పడం లేదు. రేపు శాండ్ పాలసీపైన డిస్కషన్ తీసుకువచ్చేందుకు విప్ గారు మమ్మల్ని పేర్లు అడిగారు. నేను ఏమంటున్నానంటే – రేపు సమావేశాలకు చివరి రోజు. ఈ దినం కాల్ అటెన్షన్

అయిపోగానే, రివైవల్ ఆఫ్ సిక్ ఇండస్ట్రీస్ మీద చర్చ ఉంటుంది. రేపటి దినం శాండ్ కంటే కూడా ల్యాండ్ పూలింగ్ ఫర్ క్యాపిటల్ సిటీ అంశాన్ని చర్చకు తీసుకుందాము.

మిస్టర్ ఛైర్మన్: ఆ అంశంపై ఆల్‌రెడీ డిస్కషన్ చేశాం కదా?

శ్రీ సి. రామచంద్రయ్య: అదెప్పుడూ డిస్కస్ చేయలేదు.

మిస్టర్ ఛైర్మన్: రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ గురించిన చర్చలో అది కూడా కవరయ్యింది కదా?

శ్రీ సి. రామచంద్రయ్య : ఆ రోజున వేరే విషయంలో ఆ అంశాన్ని కలిపి, నేను బడ్జెట్ రిప్లైలో చెబుతానని ఫైనాన్స్ మినిస్టర్ గారు అన్నప్పుడు, మేం కూడా ఒప్పుకున్నాము.

MR.CHAIRMAN: Let the Minister come, we will ask him.

శ్రీ సి.రామచంద్రయ్య: రేపటి దినం ఈ ల్యాండ్ పూలింగ్ అంశాన్ని చర్చకు తీసుకుందాము సార్.

మిస్టర్ ఛైర్మన్: ల్యాండ్ పూలింగ్ అంశం ఇంకా ఎక్కడుంది? అది అయిపోయిందని అన్నాకే, శాండ్ విషయాన్ని తీసుకున్నాము. Let the Minister come. We will see, what the Minister says.

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, అసలు దీని మీద డిస్కషనే జరగకపోతే ఎట్లా అయిపోతుంది?

మిస్టర్ ఛైర్మన్: డిస్కషన్ అయ్యిందనే కదా వాళ్లు చెప్పింది?

శ్రీ సి. రామచంద్రయ్య: వాళ్లు చెబితే సరిపోయిందా?

మిస్టర్ ఛైర్మన్: అప్పుడు కలిపే చెప్పమన్నాం కదా?

శ్రీ సి. రామచంద్రయ్య: అది ఇది కాదు సార్. Implementation of the provisions contained in the AP Reorganization Act, 2014 మీద చర్చ జరిగింది. ఆ దినం ఫైనాన్స్ మినిస్టర్ గారు, నేను బడ్జెట్ రిప్లైలో కలిపి సమాధానమిస్తామంటే ఈ అంశాన్ని కలిపి మాట్లాడారు. అసలు ఆ దినం మాట్లాడేందుకు చాలా మందికి అవకాశమే రాలేదు. So, the land pooling issue was not discussed till date.

మిస్టర్ ఛైర్మన్: ల్యాండ్ పూలింగ్‌పై డిస్కషన్ అయిపోయి, రెండు, మూడు రోజుల నుండి ఇదే అజెండా కంటిన్యూ అవుతోంది. Nobody says this. We will discuss that.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, Sand Policy is not important compared with this issue.

MR.CHAIRMAN: See, here, it is not the point, which subject is important, which is unimportant. ల్యాండ్ పూలింగ్ ఇష్యూని కూడా కంబైన్డ్ చేసి చెప్తామని వాళ్లు అన్నారు.

Let the Minister come. We will see what he will say. మూడు రోజుల నుండి వస్తోంది కదా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః ల్యాండ్ పూలింగ్ అంశం చర్చకు రానే లేదు సార్.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ల్యాండ్ పూలింగ్ అంశం థర్డ్ ఇష్యూ. దాన్ని బైపాస్ చేసి, లేబర్ ప్రాబ్లమ్స్, రివైవల్ ఆఫ్ సిక్ ఇండస్ట్రీస్ .. ఇవన్నీ తీసుకుంటున్నాము. ఆ ప్రయారిటీస్‌లో ల్యాండ్ పూలింగ్ ఇష్యూ కూడా రావాలి కదా?

మిస్టర్ ఛైర్మన్ః బైపాస్ చేయమని కాదు. అవన్నీ కలిపే ఆ రోజు బడ్జెట్ రిప్లైలో చెప్పారు కదా అని అంటున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః ల్యాండ్ పూలింగ్ అంశం ఆల్‌రెడీ డిస్కస్ చేశారు కదా?

ఉ.**11.20**

శ్రీ సి. రామచంద్రయ్య ః లాండ్ పూలింగ్‌కు సంబంధించి శాసన పరిషత్తులో చర్చ జరగలేదు. జరిగితే మరల ఎందుకు అడుగుతాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఆర్థిక శాఖ మంత్రి గారు అప్పుడు అన్నారు. ఇప్పుడు వారు ఈ సభకు వస్తారు. వచ్చినప్పుడు మాట్లాడదాము.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, సభలో చర్చ జరిగింది, లేనిది అనే దాని మీద మా అభిప్రాయాలు కూడా తీసుకోండి. మేము చెప్పింది తృణీకరించి ప్రక్కన పెట్టి, వాళ్లు చెప్పిందే కరెక్ట్ అంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ ః ఆర్థిక శాఖ మంత్రి గారు ఆరోజు హౌస్‌లో ఆయనంతటికి ఆయనే చెప్పారు. తరువాత దానిని పోస్ట్ చేశాము. ఇంకా ఎందుకు అడుగుతున్నారు?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః అధ్యక్షా, ఇప్పటికే సిఆర్‌డిఏలో డిస్కషన్ జరిగిపోయింది.

శ్రీ సి. రామచంద్రయ్య ః (మంత్రి గారిని ఉద్దేశించి..) అసెంబ్లీలో చర్చ జరిగిందేమో? ఇక్కడ జరగలేదు. మేము ఉన్నాము. అక్కడ మీరంతా (మంత్రులంతా) డిస్కస్ చేశారు కాబట్టి అది అయిపోయిందని అంటే ఎట్లా? కౌన్సిల్ existence లో లేదన్నట్లు ఫీల్ అయితే ఎలా?

అధ్యక్షా, ఇక్కడ చర్చ జరగలేదు కాబట్టి రేపు దీనిని చర్చకు తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, రామచంద్రయ్య గారు చర్చ జరగలేదని అంటున్నారు. ఈ సబ్జెక్ట్ మాత్రం రోజు వస్తుంది. ప్రతి రోజు వారు విమర్శిస్తున్నారు. దీనిపై ఆ రోజు

ముఖ్యమంత్రి గారు కూడా చాలా వివరణ ఇచ్చారు. గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడినప్పుడు వారు ఆ ప్రస్తావన తీసుకువచ్చారు. తరువాత బడ్జెట్ ప్రసంగంలో తీసుకువచ్చారు. రేపు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడినప్పుడు అప్పుడు మాట్లాడమనండి. మనకు సమయమే లేదు. నారాయణ గారు కూడా రిప్లై ఇచ్చారు.

శ్రీ సి. రామచంద్రయ్య : రాజకుమారి గారూ.. ఇన్ని రోజులు గవర్నమెంట్ బిజినెస్ ఏమి చేశామో చెప్పండి. నాలుగు రోజులు గవర్నమెంట్ బిజినెస్ అని ఏజెండాలో ఇచ్చారు. గవర్నమెంట్ బిజినెస్ ఏమైనా జరిగిందా? ప్రభుత్వం దగ్గర బిజినెసే లేదు. పెండింగ్ బిల్లులు పాస్ చేశామా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అయిపోయిన దాని గురించి? భూసేకరణ కూడా అయిపోయింది.

SRI C. RAMACHANDRAIH : Sir, in fact, the Government has no business to transact here. ఏమైనా బిజినెస్ ఉంటే తీసుకురమ్మనండి. ఏమి బిల్లులు పెడతారో పెట్టమనండి. మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. Business Advisory Committee లో డిసైడ్ చేసిన ఇష్యూలు కూడా చర్చకు రాకుండా సమావేశాలు పూర్తి అయితే ఎలా?

శ్రీ సింగం బసవ పున్నయ్య : (సిడీని చూపుతూ) అధ్యక్షా, మాకు సిడీ ఇచ్చారు. దీనిలో ఏముందో తెలియదు. ఓపెన్ చేసి చూస్తే దానిలో ఏమున్నదో తెలుస్తుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడినప్పుడు.. you can speak any subject under the sky. ఆకాశం క్రింద ఉన్న ఏ సబ్జెక్ట్ గురించి అయినా మాట్లాడవచ్చు. సభ్యులు వారిష్టం వచ్చిన సబ్జెక్ట్ గురించి మాట్లాడతారు. కాని, ఒక స్ట్రక్చర్డ్ డిస్కషన్ అనేది జరగలేదు.

మిస్టర్ ఛైర్మన్ : దానిని కలిపే డిస్కషన్ జరిగింది, దానికి ముఖ్యమంత్రి, మంత్రి గారు రిప్లై ఇచ్చారని చెబుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, మీరు వారి ఆర్గ్యుమెంట్‌తో convince అవుతున్నారా? వాళ్ల దగ్గర నుండి ఆర్గ్యుమెంట్ వచ్చిందా? నాకు ఆశ్చర్యంగా ఉంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : రామచంద్రయ్య గారూ.. భూసమీకరణ అయిపోయింది కదా.

శ్రీ సి. రామచంద్రయ్య : భూసమీకరణ అయిపోయిందని ప్రభుత్వం అంటున్నది. అయిపోయిందని అంటే ఎట్లా? ఏ విధంగా అయిపోయిందనే దాని మీద డిస్కషన్.

అధ్యక్షా, ఈ విధంగా abrasive గా మాట్లాడితే మేమేమి చేయలేము.

MR. CHAIRMAN: Let us hear from the Finance Minister.

Sri C. RAMACHANDRAIAH: Sir, Chair has come to our rescue. మీరు కూడా అటువంటి అబ్జర్వేషన్లను confidence లోకి తీసుకుంటే మేమేమి మాట్లాడలేము. బడ్జెట్‌లో కాని, గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కాని మాట్లాడేటప్పుడు Members are at liberty to speak on any subject. అంత మాత్రానా అది structured discussion కాదు. Structured discussion అంటే మీరు ఏమేమి పర్మిట్ చేస్తారో వాటన్నింటి మీద చర్చ జరగాలి. Sand policy కన్నా భూసమీకరణకు సంబంధించిన అంశానికి ప్రాధాన్యత ఇవ్వండి. టైం ఉంటే శాండ్ పాలసీని టేకప్ చేయండి. లేకుంటే లేదు. ముఖ్యమైన ఇష్యూలను ప్రక్కన పెట్టి ఈ విధంగా చేయడం బాగుండదు.

MR. CHAIRMAN: Let us hear from the Finance Minister.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రి గారు వద్దంటే వదిలేస్తారా?

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్య గారూ.. ఆయన హౌస్‌లో చెప్పారు. మొన్న నాతో కూడా చెప్పారు. 3 రోజుల నుండి కంటిన్యూగా వస్తుంది. Nobody has pointed out. దాని ప్రకారం ఏజెండాను రూపొందించాం. Let us also hear from him.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, మీరు అలా అంటే నేను మాట్లాడవలసి వస్తుంది. Are you not aware Sir? What is the priority item today? It was listed as third item in the Agenda. How can you straight away take up Fifth item of the Agenda for discussion?

MR. CHAIRMAN: That is why you are asking.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, దాని గురించి మీరు ఫీల్ కావాలి. Legislature Secretariat has to feel it.

మిస్టర్ ఛైర్మన్ : దాని గురించి మాట్లాడదాము.

శ్రీ సి. రామచంద్రయ్య : మేము ప్రతిసారి వచ్చి 6 ఐటమ్ క్రింద దీనిని పెట్టండని ఎలా చెబుతాము? We have got every respect towards the House.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఆర్లో పెట్టాలా, ఐదులో పెట్టారా అనేది కాదు. ఆ ఛాప్టర్ అయిపోయింది. అక్కడ భూసేకరణ అయిపోయింది. దాని మీద ముఖ్యమంత్రి గారు, మంత్రి నారాయణ గారు రిప్లై ఇచ్చారు.

శ్రీ సి. రామచంద్రయ్య : రాజకుమారి గారూ.. ప్రభుత్వం ఎందుకు జంకుతుంది?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ప్రభుత్వం ఏమి భయపడడం లేదు. మళ్లీ, మళ్లీ ఏమి మాట్లాడతామని అంటున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రభుత్వం భయపడడం ఎందుకు? మాకున్న అనుమానాలు మేము చెబుతాము. ప్రభుత్వం దీని మీద చర్చకే రాకుండా చేసే తత్వం మంచిది కాదు. ప్రభుత్వం

ప్రతిపక్షాలను చర్చలో పాల్గొననీయకుండా చేయడం మంచిది కాదు. చాలా unsound పాలసీలను ఈ ప్రభుత్వం పెడుతోంది. దీని మీద heavy penalty pay చేయబోతున్నారు. మెంబర్స్ దేని కోసం ఇక్కడకు వచ్చేది?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : గవర్నర్ గారి ప్రసంగం సందర్భంగా ముఖ్యమంత్రి గారు, నారాయణ గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు దీని గురించి పూర్తి వివరణ ఇచ్చారు. నేను కూడా ఆరోజు గవర్నర్ ప్రసంగంపై మాట్లాడినప్పుడు చెప్పాను. రేపు కూడా అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంలో కూడా మాట్లాడవచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య : మంత్రులు సభలో ఉన్నారు. మంత్రుల కన్నా వేరే వాళ్లు ఎక్కువగా మాట్లాడుతున్నారు. మేము ఏమి చేయాలి? మంత్రులేమో గమ్మున కూర్చున్నారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : రామచంద్రయ్య గారూ.. మేము వేరే వారెవరం కాదు. ప్రభుత్వ చీఫ్ విప్‌ను కాబట్టి మాట్లాడుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : రాజకుమారి గారూ.. omni present, omni potent అన్నట్లు అన్నింటిలో మీరు ఉంటారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : భూసేకరణ అయిపోయింది. ఇక దాని మీద చర్చ ఎందుకుని అంటున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇక్కడ చర్చ జరగలేదని అంటున్నాము. ఏదైనా రిఫరెన్స్‌లో జరిగి ఉండవచ్చు. బడ్జెట్‌పై చర్చ జరిగేటప్పుడు అటువంటి రిఫరెన్స్ వచ్చి ఉండవచ్చు. అంత మాత్రానా అది సబ్జెక్ట్‌పై చర్చ జరిగినట్లు కాదు.

MR. CHAIRMAN: Now, the House is adjourned Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11.26 a.m.)

---

(తేనీటి విరామానంతరంసభ మ. గం.12.18 ని.లకు ప్రారంభమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

---

MR. CHAIRMAN: Now, presentation of petition by Sri Y. Srinivasulu Reddy.

**(2)అర్జీ సమర్పణ :**

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి : తిరుపతి అర్బన్ ప్రాంతంలో సెట్టుపల్లి అనే పంచాయతీలో వంశపారంపర్యంగా రైతులు ఇనాందారీ భూములను అనుభవించేవారు. రేణిగుంట సిఆర్ఎస్ గ్యారేజ్ వారు ఆ ప్రాంతంలో ఉండే వారి దగ్గర నుండి 80 ఎకరాలు కొనుగోలు చేసి ఇంటికొక

ఉద్యోగం చొప్పున ఇవ్వడం జరిగింది. కొంతమంది అమ్ముకున్నారు. ఇప్పుడు రెండు వేల మంది ఇళ్లు కట్టుకుని ఉంటే ఆ ఇళ్లను తిరుపతి అర్బన్ తహశీల్దార్‌గారు కూల్చివేస్తున్నారు. వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. 1980వ సంవత్సరంలో కలెక్టరు గారు వారికి తాత్కాలిక పట్టాలను కూడా ఇచ్చారు. ఆ పట్టాలను కూడా నేను పిటీషన్‌తో పాటు సబ్మిట్ చేస్తున్నాను. దయచేసి ఈ పిటీషన్‌ను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, I will take up Item No. II on the Agenda i.e. calling attention to matter of urgent public importance.

మ.**12.20**

(3) **కాలింగ్ అటెన్షన్ :**

**"హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పురాతన వ్రాతప్రతుల (తాళపత్ర గ్రంథాలు) విభజన, పరిరక్షణ" కు సంబంధించి 70వ నియమం క్రింద శాసనపరిషత్తు సభ్యులు శ్రీ వాకాటి నారాయణరెడ్డి, శ్రీ ఐలాపురం వెంకయ్య, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ మేకా శేషుబాబు, శ్రీమతి బలశాలి ఇందిర, శ్రీమతి పమిడి శమంతకమణి, శ్రీ బసవ పున్నయ్య గారలు ఇచ్చిన సి.ఎ.నెం. 234పై మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు గారి వివరణ**

హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విభజనకు సంబంధించిన విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదివరకే పరిశీలించింది. తెలంగాణ ప్రభుత్వంతో చర్చ ప్రాసెస్‌లో ఉన్నది.

పురాతన వ్రాతప్రతులు (తాళపత్ర గ్రంథాలు), ఇతర ప్రాచీన పుస్తకాలను పరిరక్షించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో తాళపత్ర గ్రంథాలు, మేకంజి కైపియతాస్, ప్రాచీన పుస్తకాలను కలిగివుంది. తాళపత్ర గ్రంథాలను గ్లాస్ అలమారాలలో భద్రపర్చడమయింది. వీటిని పాఠకులకు జారీ చేయడం లేదు. మేకంజి కైపియతాస్‌లను నిర్దేశం కోసం పాఠకులకు జారీచేయడం జరుగుతున్నది. వీటిని ప్రాచీన పుస్తకాలతోపాటు డిజిటలైజ్‌డ్ చేయడమయింది.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి : (స్థానిక సంస్థల నియోజక వర్గం – నెల్లూరు) అధ్యక్షా, మొట్టమొదటగా తమరి దృష్టికి నేను తీసుకువచ్చే విషయం ఏమిటంటే, నా పేరు "వాకాటి నారాయణరెడ్డి" అయితే దీనిలో నాపేరు "వెంకట నారాయణరెడ్డి" అని పెట్టారు.

మిస్టర్ ఛైర్మన్: కాలింగ్ అటెన్షన్ ఐటెమ్ నెం.2 లో మీపేరును ప్రస్తావించినపుడు నేను "వాకాటి నారాయణరెడ్డి" అని అన్నాను.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి: అధ్యక్షా, మీరు బాగానే అన్నారు. కానీ, మాకు ఇచ్చిన సర్క్యులేషన్ నోట్‌లో మాత్రం "వెంకట నారాయణరెడ్డి" అని వచ్చింది. కాబట్టి దానిని కొంచెం సవరణ చేయవలసిందిగా తమరిద్వారా నేను కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: నారాయణరెడ్డిగారూ, మంత్రిగారు ఆంగ్లంలో ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో "Vakati Narayana Reddy" అని ఉంది. తరువాత, తెలుగులో అది అనువాదం జరిగినపుడు సభ్యులు శ్రీ వెంకట నారాయణరెడ్డి అని తెలుగులో వచ్చింది. కాబట్టి కొంచెం తప్పుపడిందని నేను అంటున్నాను.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి: అధ్యక్షా, నేను తప్పుపట్టడం లేదు. నా పేరును సవరించుకుంటూ, ప్రజలకు తెలియజేస్తూ, అక్కడ ప్రెస్ సోదరులున్నారు కాబట్టి వారు కూడా నా పేరును మారుస్తారేమోనన్న భయంతో సభాముఖంగా నేను తమరిద్వారా చెబుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నది. తెలుగు విశ్వవిద్యాలయంపై చర్చ జరుగుతోంది. తెలుగులో సభ్యుని పేరు తప్పుపడింది. అంతేగాక, రవాణా శాఖా మంత్రిగారి కార్యాలయంలో ఉన్న బోర్డుపై "రావణ మంత్రి" అని వ్రాసి ఉంది. తెలుగు భాషకు ఇంత అప్రతిష్ట తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరుగుతోంది. దీని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరముందని తమరిద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి: అధ్యక్షా, ఈరోజు తెలుగు విశ్వవిద్యాలయం గురించి విభజన జరిగిన తర్వాత మనకు రావలసిన అంశాలపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారని తమరిద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను. అదేవిధంగా, మనకు లభించిన తాళపత్ర గ్రంథాలలో ఎన్ని గ్రంథాలు మనకు లభ్యమయ్యాయి? ఇప్పటివరకూ వాటి డిజిటలైజేషన్ ఎంతవరకూ చేశారు? ఇంకా ఎన్ని గ్రంథాల లభ్యత కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి? ఆ పని ఎప్పటిలోగా పూర్తవుతుంది? దీనికోసం ఒక నిర్దిష్టమైన సమయం ఉన్నదా అనే విషయాలను తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

అదేవిధంగా, విభజన జరిగిన తర్వాత మనకు రావలసినటువంటి మౌలిక సదుపాయాలు మరియు ఇతర అంశాలలో చర్యలు తీసుకోవడం జరిగిందా, లేదా అనేది తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి: అధ్యక్షా, ఈ తెలుగు విశ్వవిద్యాలయానికి సంబంధించిన అంశంలో ఐదు శాఖలున్నాయి. లలితకళాతోరణం హైదరాబాదులో, నన్నయ ప్రాంగణం రాజమండ్రిలో, సోమనాథ ప్రాంగణం శ్రీశైలంలో, పోతన ప్రాంగణం వరంగల్‌లో, సిద్ధేంద్ర యోగి ప్రాంగణం కూచిపూడిలో ఉన్నాయి. వీటిలో లలితకళాతోరణం మరియు పోతన ప్రాంగణం హైదరాబాదు మరియు వరంగల్‌లో ఉన్నాయి కాబట్టి మిగిలిన మూడింటిని విస్తృతస్థాయిలో అభివృద్ధిపరచి అక్కడున్న పుస్తకాలను మాత్రమే కాకుండా తాళపత్ర గ్రంథాలు ఏవైతే సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాదులో ఉన్నాయో వాటిని విభజన జరిగిన తర్వాత ఎక్కువ సంఖ్యలో తీసుకురావడానికి ఏదైనా ప్రయత్నం జరుగుతోందా అనేది నా మొదటి ప్రశ్న. ఆ ప్రాంతానికి

సంబంధించిన అనేకమంది దాతలు విరాళాలిచ్చిన గ్రంథాలు కూడా ఇక్కడున్నాయి. వాటిని కూడా మన నూతన రాష్ట్రానికి తీసుకెళ్లడానికి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారనేది నా రెండవ ప్రశ్న. వీటికి జవాబులు తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, రెండు రోజుల ముందు వీటిని విభజించడానికి నియమింపబడ్డ ఒక ఎక్స్‌పర్ట్ కమిటీతో నేను కూడా మాట్లాడే అవకాశం వచ్చింది. ఆ కమిటీ చెప్పింది ఏమిటంటే, వీటిని పంపకం చేయడం లేదా వీటిని డిజిటలైజ్ చేయడం చాలా కష్టంగా ఉంది. ఉదాహరణకు కైపియతాస్ ఉన్నాయి. వీటిని పంచుకునేటపుడు ఏ ప్రాంతానికి సంబంధించిన కైఫీయతులను వారికి ఇవ్వడం ఒక పద్ధతి. కానీ, ఒక ప్రాచీన తాళపత్ర గ్రంథం ఒకటి ఉంటుంది. ఆ గ్రంథం వీరికి చెందినదని లేదా వారికి చెందినదని మనం చెప్పలేము. డిజిటలైజ్ చేసిన తర్వాత మనం రెండు కాపీలను తీసుకోవచ్చు. మూలం అనేది ఒకటుంటుంది. ఆ మూలం అనేది ఎక్కడుండాలనేది చర్చ.

మ. **12.30**

అధ్యక్షా, మీరు కూడా అనుభవజ్ఞులే. మనం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయిన తరువాత తంజావూరులోని సరస్వతీ పుస్తక భాండాగారాన్ని మనం పోగొట్టుకున్నాం. తెలుగు తాళపత్రగ్రంథాలు వేలాదిగా ఆ పుస్తక భాండాగారంలో ఉన్నాయి. ఒక ఇరవై సంవత్సరాల ముందర దివాకర్ల వెంకటావధానిగారని ఒక గొప్ప పండితుడు ఉండేవారు. నేను తంజావూరుకి వెళ్ళి ఒక పుస్తకం గురించి గాలించి అది ఎంతకూ నాకు దొరక్క, ఆ తరువాత ఇక్కడికొచ్చి తెలుగు విశ్వవిద్యాలయ ఆచార్యులైన దివాకర్ల వెంకటావధానిగారితో మాట్లాడుతూ, “సార్ అవన్నీ ఇక్కడికి తెప్పించి వాటిని ఒక మంచి చోట పెట్టించండి. మనకు ఉపయోగపడ్తాయని” అంటే దానికి ఆయన “సుబ్రహ్మణ్యంగారూ వాటిని అక్కడే ఉంచండి. అవి భద్రంగా ఉంటాయి. ఇక్కడికొస్తే తలా ఒకటి ఎత్తుకుపోతారు. ఇక్కడ ఉంచుకోవడానికి మనకు అర్హత లేదని” చెప్పారు. ఆ మాట ఇప్పటికీ నా చెవుల్లో రింగుమంటుంది. ఇప్పుడుఅది గుర్తొస్తోంది. తంజావూరు గ్రంథాలయం నుంచే తాళ్ళపాక తిమ్మక్క రాసిన సుభద్ర కళ్యాణాన్ని ఇటీవలే బయటికి తీశారు. అప్పటిదాకా ఆమె రచయిత్రి అని ఎవరికీ తెలియదు. అప్పటివరకూ కూడా మొల్లనే మొట్టమొదటి కవయిత్రి అనుకుంటున్నారు. ఆ పుస్తకం బయటికి వచ్చిన తరువాత తాళ్ళపాక తిమ్మక్క మొదటి రచయిత్రి అనేది తేలింది. ఇప్పటికీ కూడా అక్కడ అనేకరకాలైన తాళపత్ర గ్రంథాలు మిగిలిపోయినాయి.

ఇప్పుడు రాష్ట్రం విడిపోయిన తరువాత ఇక్కడ తెలుగు విశ్వవిద్యాలయంలోకూడా చాలా ఉన్నాయి. రాష్ట్రం విడిపోయినా తెలుగువాళ్ళు విడిపోలేదు కాబట్టి ఇది ఉమ్మడి వారసత్వం క్రింద, ప్రాచీన సంపద క్రింద భావించి ఎక్కడో ఒకచోట భద్రంగా ఉంచి అందరమూ వాడుకునేటట్లుగా చేసుకోవడమనేది కూడా ఒక పద్ధతి. అయితే దానికోసం ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఖర్చుచేయాలి. లేకపోతే ఆధునికమైన పద్ధతులను ఉపయోగించి ప్రతిదానిని చిన్న కాగితంతో సహా డిజిటలైజ్ చేసి పెట్టుకోవడమనేది మరొక పద్ధతి. అప్పుడు కూడా మూలాలు ఎక్కడుంచుకోవాలనేదానిమీద ఇంకా కిందా మీదా పడుతూనే ఉన్నారు. నాకు కూడా చాలా బాధగా ఉంది. ఇవన్నీ పాఠకులకు ఇచ్చేవి కాదు. అలాగే తీసుకొచ్చి రెఫరెన్స్ క్రింద ఇంట్లో పెట్టుకుని వాడుకునేవి కూడా కావు. అక్కడికి పోయి చదువుకోవలసిందే. నేను ఆ తాళపత్ర గ్రంథాలను కూడా చూశాను. అవి పట్టుకుంటే ముక్కలు, ముక్కలు అయిపోతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ః మీరు ఎప్పుడు చూశారు?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః నేను వారంరోజుల ముందు కూడా చూశాను. ఇక్కడా చూశాను. పురావస్తుశాఖలో కూడా చూశాను. శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయంలో వీటన్నింటినీ డిజిటలైజ్ చేయడంతోపాటు పబ్లిష్ చేసే విభాగం కూడా ఒకటి ఉంది. నా క్లాస్‌మేట్ వెంకట రమణారెడ్డి దానికి డైరెక్టరుగా పనిచేస్తున్నారు. అందువల్ల వాటితోకూడా నాకు అనుబంధముంది. నేను కూడా సంస్కృతం చదువుకున్న విద్యార్థిని. ఆ దృష్టితో చూశాను. ఇప్పుడు దీనిమీద మన పాలసీ ఏమిటి? వీటన్నింటిని ఎట్లా చేయాలనుకుంటున్నారు? దీనికి చాలా ఖర్చుకూడా అవుతుంది. ఇదేమీ ఊరకే పైపైన జరిగేది కూడా కాదు. ఈరోజు దానికి ఒక రూ.1000 ఖర్చు అయినా భవిష్యత్తులో ఆ చిన్న తాళపత్రం కోటి రూపాయల విలువకూడా చెయ్యవచ్చు. అంత జాగ్రత్తగా దానిని కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రభుత్వం దీనిగురించి ఏమనుకుంటోంది. రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రతి ఒక్క ముక్కనీ మన దగ్గరకు తెచ్చుకోవాలని కానీ, లేకపోతే ఏదో ఒకచోట పెడదామని కానీ అనుకుంటోందా? మాకైతే భయంగా ఉంది. దానికి సంబంధించిన ఒక ప్రొఫెసర్‌తో నేను స్వయంగా మాట్లాడిన తరువాత ఈ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, పురాతన గ్రంథాలు, తాళపత్రాలు, వందలు, వేల సంవత్సరాలకు సంబంధించిన శిల్పాలు ఇవన్నీ కూడా మన ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప సంపద. ఈ అంశానికి సంబంధం లేకపోయినా ఒక విషయాన్ని గుర్తు చేసి దీనిలోకి వస్తాను. అమరావతిలో లభ్యమైనటువంటి అనేక శిల్పాలు మన దగ్గరకన్నా ఇతర దేశాల్లో ఎక్కువగా ఉన్నాయని తెలుసుకుని ఇప్పటికీ మనం చాలా బాధపడుతున్నాము. వెనక్కు తెచ్చుకోవడానికి పట్టించుకునే వారు లేరు. చాలా శ్రమపడాల్సి వస్తోంది. వాళ్ళిచ్చే పరిస్థితుల్లోకానీ, మనం తీసుకొచ్చే పరిస్థితుల్లోకానీ లేము. ఒకసారి కొత్తా రఘురామయ్యగారు విదేశాలకు వెళ్ళినప్పుడు అక్కడివారు అమరావతి గురించి గొప్పగా మాట్లాడితే ఆయన తల ఊపేసి అక్కడి నుంచి వచ్చాక అమరావతి వెళ్ళి చూసి ఆ తరువాత మనకన్నా విదేశీయులు అమరావతి గురించి ఎక్కువ గొప్పగా చెప్పుకుంటున్నారని జరిగిన విషయాలను ఆయన స్వయంగా గుంటూరులో జరిగిన ఒక సమావేశంలో చెప్పారు. అదేవిధంగా ఇక్కడ రాష్ట్రాన్ని విభజించేటప్పుడు అసలు తెలుగు విశ్వవిద్యాలయం ఏమిటి, ఓపెన్ యూనివర్సిటీ ఏమిటి? ఎన్ని యూనివర్సిటీలు ఇక్కడున్నాయి. సెంట్రల్ లైబ్రరీ ఎవరికి చెందింది, ఇది ఎవరికొస్తుంది. అనే ఏ విధమైన సమాచారంలేదు. అన్నింటికన్నా మించి విజ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని పెంచే విద్యాశాఖ, మానవ వనరులశాఖ ఏదైతే ఉందో, ఆ శాఖకు సంబంధించిన తాళపత్రాల వంటివన్నీ కూడా కోట్లకన్నా విలువైనవే. అవి కావాలంటే వచ్చేది కాదు. మార్కెట్‌లో దొరికేది కాదు. అది భద్రంగా దాచుకునేది. ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లు అవి ముక్కలైనా, మరేమైనాకూడా వాటి మూలాలు ఎక్కడున్నాయని కానీ, వాటిని ఎట్లా భద్రపరచాలనే దానిమీద అనేకమంది శాస్త్రజ్ఞులు ఎంతో పరిశోధన చేస్తున్న ఈ రోజులలో వాటిని ఖచ్చితంగా బాగుచేయవచ్చు. మళ్ళీ మనమంతా కలిసి వాటిని ఒక రూపానికి తీసుకురావచ్చు. అయితే అసలైన పత్రాలు ఎన్ని పోయాయో, ఎన్ని ఉన్నాయో అనే దానిమీద విచారణ నిర్వహించికానీ, లేకపోతే ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కలిసి కూర్చునికానీ చేయాలి. అలాగే ఇంకా ఏమేమి ఉన్నాయనే దానిమీద ఒక కమిటీవేసి పరిశోధనచేసి భద్రపరచవలసిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది.

నందమూరి తారకరామారావుగారు ఆరోజుల్లో తెలుగు భాషకు, సంస్కృతానికి ఎంతో ప్రాధాన్యాన్ని ఇచ్చేవారు. అలాగే ఈరోజున చంద్రబాబునాయుడుగారు కూడా ఎంతో ప్రాధాన్యాన్నిస్తున్నారు. ఈ పురాతన సంపద ఏదైతే ఉందో అది అదృష్టవశాత్తూ ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో ఉంది. ఏదేమైనా మనకు చరిత్రను తెలియజెప్పే ఈ గ్రంథాలను భద్రపరచాల్సిన బాధ్యత మన సమాజానికి కూడా ఉంది. ఇవాళ అవి ఎక్కడున్నాయనే దానిమీద మనం మాట్లాడుకుంటున్నాం. ఇలాంటివి ఏవైనా వచ్చినప్పుడు సుబ్రహ్మణ్యంగారిలాంటివాళ్ళుకానీ, పెద్దగా చదువుకోకపోయినా నాలాంటివాళ్ళుకానీ వాటిని చదువుకోవడమేకాదు భద్రపరుస్తున్నాం.

ఈమధ్య తెలుగు మహాసభల్లో కూడా కొన్ని కాపీలను మండలి బుద్ధప్రసాద్‌గారు లాంటివాళ్ళు ఆ తాళపత్రాల నమూనాలోనే బాక్సులు చేయించి మాలాంటివాళ్ళందరికీ ఇచ్చినప్పుడు వాటిని చాలా భద్రంగా దాచుకున్నాం. అయితే భద్రంగా దాచుకోవడానికో, మనకు సంపద ఉందనుకోవడానికో కాకుండా వాటి విలువను సమాజానికి తెలియజేయాలి. ఎన్నో తరాలు గడిచిపోయినా ఇప్పటి తరాలవాళ్ళకు ఈ యొక్క విశిష్టతను, గొప్పతనాన్ని, ఆ చరిత్రనుగురించి, ఆ తాళపత్రాల గ్రంథాలగురించి, అందులో ఏముందోనని తెలియచెప్పాల్సిన బాధ్యత మన ప్రభుత్వంమీద ఉంది. ముఖ్యంగా తెలుగుదేశమని మనం పార్టీకి ఏదైతే పేరు పెట్టుకున్నామో ఆ తెలుగుకి కానీ, సంస్కృతానికికానీ మనమంతా కూడా అర్థం చెప్పాల్సిన అవసరముందని మంత్రివర్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః అధ్యక్షా, తెలుగు విశ్వవిద్యాలయాన్ని మనం రెండుగా విభజించాల్సిన అవసరముంది. రాష్ట్ర విభజన జరిగింది కాబట్టి అది తప్పనిసరి అవుతుంది. ఈ ప్రాచీన పుస్తకాలు, మాన్యుస్క్రిప్ట్స్, తాళపత్ర గ్రంథాలనుకానీ రాబోయే తరాలకు అందించాల్సిన అవసరముంది. అలాగే అనేక వేల సంవత్సరాలు తెలుగు భాష ప్రాచీన భాషగా గుర్తింపుపొంది మనందరికీ కూడా వారసత్వంగా వచ్చిన ఈ భాషను రాబోయే తరాలకుకూడా మనం అందించాల్సిన ఆవశ్యకత ఉందని ప్రగాఢంగా విశ్వసించే వ్యక్తిని నేను. ఇటువంటి పరిస్థితుల్లో మరి రాష్ట్ర విభజన జరిగినప్పుడు మన ప్రాంతానికి సంబంధించిన ఆ తెలుగు పుస్తక భాండాగారం మనకు కూడా ఖచ్చితంగా రావాలి. అది రాబోయే తరాలకు మనం అందివ్వాలి. తెలుగుభాషకు ఒక ఔన్నత్యం కలిగించే విధంగా, రాబోయే తరాలు దానిని ఆస్వాదించే రీతిలో వారికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది కాబట్టి ఈ విషయంలో ఒక నిపుణుల కమిటీని వేసి ఈ ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్ట్స్, తాళపత్ర గ్రంథాలు ఏ ప్రాంతానికి సంబంధించి ఉన్నాయో వాటన్నింటినీ కూడా విభజనచేయడంలో ఏ విధమైన పక్షపాతం లేకుండా అందించాల్సిన బాధ్యత ఉంది. మానవ వనరులశాఖ మంత్రిగారు దానిమీద శ్రద్ధపెట్టి నిపుణుల కమిటీని వేసి మనకు రావలసినటువంటి పుస్తకాలన్నింటినీ కూడా ఖచ్చితంగా మనకు వచ్చేటట్లుగా చూడాలని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు ః అధ్యక్షా, తెలుగు విశ్వవిద్యాలయ ప్రధానం కార్యాలయం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంది. దాని రెండు విభాగాలు ఒకటి రాజమండ్రిలో, ఇంకోటి శ్రీశైలంలో ఉంది. రేపు విభజన జరిగాక మీద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే ఇక్కడ శ్రీశైలం, రాజమండ్రి వస్తున్నాయి కాబట్టి తెలుగు విశ్వవిద్యాలయాన్ని మన ప్రాంతంలో కొనసాగించాలి. శ్రీశైలం ప్రధాన కార్యాలయంగా ఆ తెలుగు విశ్వవిద్యాలయాన్ని చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.**12.40**

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన అంశం. ఇది హెచ్ఆర్డి మినిస్టర్ గారి ఆధ్వర్యంలోకి వస్తుందా లేదా సాంస్కృతిక శాఖా మంత్రిగారు చూస్తారా? విభజనకు సంబంధించి ఎడ్యుకేషన్కు సంబంధించిన విషయం గౌరవ మంత్రిగారి పరిధిలోకి వస్తుంది కానీ, పెద్దలు చెప్పిన అనేకవిషయాలు వారి పరిధిలోకి వస్తాయని నేను అనుకోవడం లేదు. కానీ, కాంప్రహెన్సీవ్గా ఈ విషయాన్ని పరిశీలించేందుకు మిగతా గౌరవసభ్యులు చెప్పినట్లుగా ప్రభుత్వం దీనిమీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సమాజం అయినా సరే వర్తమానం గురించి గతంతో సంభాషించుకుంటే భవిష్యత్తువైపు పోగలం. ఆ గతంతో సంభాషించాలంటే ఆ గతానికి సంబంధించిన వాస్తవాలు, విలువైన సంపద, దానిని పట్టించుకోకుండా ఏ సమాజం ఉన్నా దాని భవిష్యత్తు అంధకారంగానే ఉంటుంది. మన ఉమ్మడి తెలుగు భాషకు సంబంధించిన సాంస్కృతిక సంపద అయిన అనేక విషయాలు - శిల్పాలు, రచనలు, తాళపత్రగ్రంథాలు, ఇంకా అనేక రకాలైనటువంటి చరిత్రలు గాని వీటన్నింటినీ కూడా తెలుగుప్రజల ఉమ్మడి సంస్కృతిని ఏ విధంగా కాపాడాలానే విషయాన్ని కాంప్రహెన్సీవ్గా పెద్దలందరూ కూడా కూర్చోని మాట్లాడాలి.

నేను మనవి చేసేదేమంటే-- తెలుగులో ఇప్పటివరకూ ఆదికవి నన్నయ్య అని చదువుకున్నాము, కానీ తెలంగాణా ప్రాంతంలో ఆదికవి నన్నయ్య అని కాకుండా పాఠ్యపుస్తకాలలో ఆదికవి పాల్కురికి సోమనాథుడు అని వారు పరిచయం చేస్తున్నారు. దీనిలో ప్రాంతీయ భేదాలు, విభేదాలు, అభిమానాలు అనే అంశాలను జోడించినప్పుడు చరిత్ర వక్రంగా మారిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి తెలుగు భాషా సంస్కృతికి సంబంధించి ఉమ్మడి అంశాల మీద రాగద్వేషాలకు అతీతంగా పనిచేసే మేధావులు, పండితులు దీనిలో ఉండే నిపుణులతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. దీనికి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైపునుండి చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెండవ విషయం ఏమంటే-- గత ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం చేసింది, తెలుగు సంస్కృతికి, భాషకు, పరిపాలనకు, తెలుగు శిలా శాసనాలకు సంబంధించి వకుళాభరణం రామకృష్ణ గారి ఆధ్వర్యంలో కొంత మంది undisputedly highly intelligent, caliber గల వారితోటి రచనలు ప్రారంభించారు. మూడు ప్రతులు పూర్తి చేశారు, మిగిలినవి రాబోయే మూడు మాసాలలో పూర్తిచేస్తామని చెబుతున్నారు. వీటన్నింటినీ కోల్డ్స్టోరేజెస్కు పంపించకుండా ఈ సాంస్కృతిక సంపదను పరిరక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటన్నింటిని తీసుకువచ్చి అన్ని ముఖ్యమైన లైబ్రరీలలో అందుబాటులో ఉంచడమే కాకుండా ఎంఎల్సీ, ఎంఎల్ఏలకు, జిల్లా పరిషత్తులో ఉండే ప్రజాప్రతినిధులకు ఉచితంగానైనా, కొంత తగ్గింపు ధరకు లేదా అసలు ధరకు ఇస్తే మన సంస్కృతిని గురించిన వాస్తవాలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏదో బడ్జెట్ కేటాయించాము, ఎవరికో చెప్పాము, వాళ్లు ప్రింట్ చేస్తారు, వాటిని ఎవ్వరూ చదవరు అనే ఒక నిర్లక్ష్య వైఖరి కొనసాగడానికి వీలు లేదు.

నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే దీనిమీద స్పష్టమైనటువంటి వైఖరిని తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో సాంస్కృతిక విధానం లేని అతి కొద్ది రాష్ట్రాలలో మన ఉమ్మడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మరియు ప్రస్తుతం ఉన్న మన రాష్ట్రం ఒకటి అని తలచుకున్నప్పుడు మనందరం సిగ్గుతో తల దించుకోవాల్సిన అవసరం ఉంది. సాంస్కృతిక విధానమే లేని రాష్ట్రానికి మన సంస్కృతి, విలువలు, పూర్వికుల గురించి, భవిష్యత్తులో మన పిల్లల గురించి ఒక నిర్దేశం చేయగలిగినటువంటి శక్తిసామర్థ్యాలు మనకు ఉన్నాయని అనుకోవడం సరైన విధానం కాదు. పారిశ్రామికంగా, వ్యవసాయకంగా అన్ని రంగాలలో ముందుంటాము కాని సాంస్కృతిక విధానం లేకపోవడం అనేది ఒక రాష్ట్రం ఎదుర్కొంటున్న దౌర్భాగ్యం. పాలకులు ఇప్పటికైనా దానిని గమనించి సరిచేసి ఒక సాంస్కృతిక విధానాన్ని సంబంధిత మేధావులతో చర్చించి, ఇది మా సాంస్కృతిక విధానం, వారసత్వం అని చెప్పి ఆ వైపుగా సంస్కృతిని ముందుకు తీసుకుపోతామని చెప్పి ఆ వైపుగా మా ప్రయాణాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు : అధ్యక్షా, పురాతన గ్రంథాలను, ప్రాచీన పుస్తకాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశోధనల కోసం, మానవాళికి దిశ, నిర్దేశం చేసుకోవడానికి, పాత విషయాలు కొత్త తరాలకు చెప్పడానికి, ఇవన్నీ ఎంతైనా అవసరం పడతాయి. రాష్ట్రం విడిపోవడం వలన మనం చాలా ఆస్తులు నష్టపోయాము. కానీ ఈ పుస్తకాలను, గ్రంథాలను నష్టపోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉండకూడదని దాని ప్రకారంగా మనం వాటిని తీసుకోవడానికి ఎటువంటి కార్యక్రమాలు చేయాలో అవన్నీ కూడా ప్రభుత్వం చేసి, మన ఆస్తిని కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, తెలుగు యూనివర్శిటీకి మన రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించలేదని, అదే విధంగా తెలంగాణా రాష్ట్రప్రభుత్వం కూడా నిధులు కేటాయించలేదనే విషయాన్ని నేను విన్నాను. అది ఎంతవరకు వాస్తవమనేది మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తెలుగు యూనివర్శిటీ విభజించబడుతోంది, దాని ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందనే దాని గురించి కాల్ అటెన్షన్ ముఖ్య ఉద్దేశం. దాని పూర్వ చరిత్ర ఏమంటే మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగు భాషకు సంబంధించిన పురాతన గ్రంథాలు, రామాయణం, మహాభారతం, మొదలైన తెలుగు గ్రంథాలు మద్రాస్‌లోని తంజావూరు గ్రంథాలయంలో భద్రపరిచారు. దానిలో మెకంజీ కైఫీయతులలో ఉన్న గ్రామ చరిత్రలు తెలుగు భాషకు సంబంధించిన గ్రంథాలు, తాళపత్రాలు అవన్నీ కూడా అక్కడే భద్రపరిచేవారు. తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తరువాత మన రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదించిన తరువాత ఆ గ్రంథాలన్నింటినీ తీసుకువచ్చి, ప్రస్తుతమున్న తెలుగు అకాడమీలో భద్రపరిచాము. తరువాత గ్లాస్‌రూమ్స్‌లో పెట్టామని, డిజిటల్ చేశామని చెబుతున్నారు. ఆ గ్రంథాలు ఎవరి సంపద, ఎవరికి పోతాయి, ఆ ఆస్తి మనది కాదా? ఆ ప్రాసెస్‌లో మనం ఎంతవరకు ముందుకు పోతాము, మనం తెచ్చుకున్న గ్రంథాలు మనకే ఉండాలని ఉంది.

తరువాత సాహిత్య అకాడమి ద్వారా వచ్చిన గ్రంథం కాబట్టి ఈ మూల చరిత్రలకు పోతే కొన్ని నన్నయ్య రాశాడు, మరికొన్ని పోతన రాశాడు, నన్నయ్య మన ప్రాంతానికి చెందిన వాడు కాబట్టి ఆ గ్రంథాలు మనకే చెందాలనేది ఉంది. ఇటువంటివి కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయని విన్నాను. ఆ విషయాలు ఎంతవరకు పరిశీలించారు? అందరి ముఖ్య ఉద్దేశం ఏమంటే మనం సంపాదించిన

ఆస్తి మనకు దక్కకుండా పోతుందనే ఏదైనా అపోహ ఉంటే అది సరి కాదు అని చెప్పవలసివుంటుంది. విలువ కట్టలేని ఆస్తి అది. దానిని మనం తీసుకుపోయి భద్రపరచుకోవాలి. భద్రపరిచేది రాజమండ్రిలోనా లేక శ్రీశైలంలోనా అనేది తరువాత విషయం. ముందు ఇక్కడి నుండి మన ప్రాంతానికి తీసుకుపోవడానికి ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం యొక్క చర్య ఏమిటి? ఉద్దేశం ఏమిటి?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సార్ పంచుకోవడం ఒక ఎత్తు, వాటిని భద్రపరచుకోవడం అసలు పని. పంచుకోవడం పెద్ద విషయం కాదు, ఇక్కడున్నాసరే వచ్చి చదువుకుంటాము, మీరు చెప్పింది చాలా విలువైన విషయం. తంజావూరులో ఈ రోజుకు కూడా అవి ఉన్నాయి, మన దగ్గరకు వచ్చి ఉంటే ఉండేవి కాదని భయం. కాబట్టి రెండిటినీ జాగ్రత్తగా చూడండి. పంచుకోవడం ఒక భాగం, పంచుకోవడానికి వీలు లేనివి చాలా ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : ఇది బైఫరికేషన్‌కు సంబంధించిన ప్రశ్న. మన దగ్గర ఉంటుంది కాబట్టి ఎంతవరకు భద్రపరచుకుంటామనేది మన చేతులలో ఉంటుంది. ఇక్కడుంటే నీ చేతులలో లేదు కదా? ఇప్పుడున్న ఆఫీసులలో కామన్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడున్న సిబ్బంది పై స్థాయి నుండి క్రింది వరకూ కామన్‌గా ఉన్న వాళ్లు. కాబట్టి మన గ్రంథాలు మనకు రావాలి, తీసుకుపోయిన తరువాత ఎటూ జాగ్రత్తగానే భద్రపరచుకుంటాము.

మ. **12.50**

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఛార్లెస్ బ్రౌన్ గారు తెలుగులో మొదటి నిఘంటువును రాశారు. వారు కడప జిల్లాలో కలెక్టరుగా పనిచేశారు. మేము వారు నివాసమున్న భవనమును గ్రంథాలయంగా promote చేశాము. అప్పుడు ఉన్న ఎం.పి నిధులు, అవి ఇవీ చూసి చేశాము. జానుమద్ది హనుమశ్శాస్త్రి అని ఒక గొప్ప పండితుడు దానిమీద interest పెట్టి చేశారు. ఈ మధ్య ఆయన శతజయంతి జరిగింది. అక్కడ చాలా విలువైన పుస్తకాలు సేకరిస్తున్నారు. ఎవరి దగ్గరైనా పాతపుస్తకాలు ఉంటే వారు స్వయంగా వెళ్లి.........

మిస్టర్ ఛైర్మన్ : అవును రామచంద్రయ్య గారూ, మల్లేపల్లి సోమనాథ శాస్త్రి గారి రచనలు కూడా తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో ఉన్నాయి. ఆ గ్రంథాలు కూడా పర్సనల్ లైబ్రరీలో అందరు సేకరించినవి ఉన్నాయి. ఉదాహరణకు సోమశేఖర శర్మ చెప్పిన ఉదంతం చెప్పాను. అలాగే విటపు బాలసుబ్రమణ్యం కూడా చెప్పారు. అలాగే మనం సంపాదించిన ఆస్తి అంతా ఇక్కడ భద్రపరిచారు. ఈ సంపదను వాళ్లు తీసుకువెళ్లాలని వారి ఉద్దేశం. తీసుకువెళ్లాక భద్రపరచుకోవడం మన చేతుల్లో ఉంటుంది. దానిపైన మనం ఏ చర్య అయినా తీసుకోవచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య : అప్పట్లో గౌరవముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఆ గ్రంథాలయాన్ని సందర్శించారు. అతని మెమరీలో (ఛార్లెస్ బ్రౌన్ గారి) నేను ఏమి చేయమని అడగను కానీ, వారి కాంట్రిబ్యూషనే మెమరీ. వేమన శతకాన్ని కూడా తన జీతంలోని డబ్బులతో ఆంగ్లములో అనువాదం చేయించి ప్రచురించిన వ్యక్తి ఛార్లెస్ బ్రౌన్. కానీ ఇప్పుడు ఆ గ్రంథాలయం ఆర్థికంగా అంత మంచి పరిస్థితులలో లేదు. కాబట్టి ప్రభుత్వం దానిని ఆర్థికంగా ప్రోత్సహిస్తే

బావుంటుంది. ఇది కడప జిల్లాలో ఉంది. చాలా పురాతనమైనది. దీనిని చాలా ఖర్చు పెట్టి చేశాము. జానుమద్ది హనుమశాస్త్రి చనిపోయిన తరువాత దానిని అంత శ్రద్ధగా ఎవరూ పట్టించుకోవడం లేదు. దానికి ఆర్థికంగా కొంత స్వావలంబన కల్పిస్తే ఇంకా బాగా అభివృద్ధి చెందుతుంది.

మిస్టర్ ఛైర్మన్ ః ఇది చాలా ముఖ్యమైన విషయం.

శ్రీ గంటా శ్రీనివాస్ ః అధ్యక్షా, దాదాపు హౌజ్ లో ఉన్న చాలామంది సభ్యులు ముఖ్యంగా నారాయణరెడ్డిగారు, రామచంద్రయ్య గారు కూడా దీనికి concern చూపించారు. ముఖ్యంగా అందరూ కూడా దీనికి ఎమోషనల్గా ముడిపడ్డారు. రీ–ఆర్గనైజేషన్ చట్టం వచ్చిన తరువాత కొన్ని ఇన్స్టిట్యూట్స్ విభజించుకునే దగ్గర హక్కుల దిశగానో, అడ్మినిస్ట్రేషన్ దిశగానో చూసుకున్నాము. కాని పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి సంబంధించి మాత్రము మన హక్కులు, పరిపాలన కంటే కూడా ఒక భావోద్వేగానికి గురి అయిన అంశాలు దీనిలో ఎక్కువగా ఉన్నాయి. ఖచ్చితంగా మీ అందరి concern కూడా చాలా జెన్యూన్గా తీసుకోవలసిన అవసరం ఉంది. అయితే దీనికి సంబంధించి నిపుణుల కమిటీ వేద్దామా? వాటిని ఎలా చేయాలి, ఎలా procure చేయాలి, ఎలా భద్రపరచుకోవాలి అని ఆలోచించుకోవాలి. దీని కంటే ముందు ఈ రీ–ఆర్గనైజేషన్ చట్టం కొంత హడావుడిగా రావడం వల్ల, ఇటువంటివి ముందు ఊహించకపోవడం వల్ల గానీ ఈ విభజన తరువాత వచ్చే consequences ని సరిగా ఆలోచించక పోవడం వల్ల, వీటన్నింటికి సంబంధించి ఒక క్లారిటీ లేకుండా ambiguity ఆ చట్టంలో ఉంది. ఆ యాంబిగ్విటీ వలన గత కొద్ది రోజులుగా కూడా especially ఈ హెచ్ఆర్డిఎ కు సంబంధించి అనేక అంశాలైన ఇంటర్మీడియట్, ఎంసెట్ ఇటువంటి వాటి దగ్గర ఎవరు conduct చేయాలి. ఉమ్మడిగా conduct చేయాలంటే ఏమి చేయాలి. దీని మీద దఫదఫాలుగా చర్చలు జరిగాయి. అవన్నీ ఒక యాంగిల్. Especially ఈ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఏదైతే ఒక చరిత్ర సంపదగా గర్వంగా చెప్పుకుంటున్నామో దానికి సంబంధించి మాకు కూడా చాలా బాధగా ఉంది. Basically నేను ఒక కవిని కాకపోవచ్చు, సాహిత్యవేత్తను కాకపోవచ్చు. కానీ మనకు ఉన్న ప్రాచీన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, archives గానీ, manuscripts గానీ రక్షించుకోవలసిన బాధ్యత మాత్రం మనపై ఉన్నది. ఖచ్చితంగా దానిని పరిరక్షించాలి. ఎంత extent కైనా వెళ్లి వాటిని ఖచ్చితంగా రక్షించుకుందాము. ఈ పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి సంబంధించి మొదట విభజన జరిగిన తరువాత, తెలంగాణా విద్యాశాఖమంత్రితో మేము ఒకసారి సమావేశమయ్యాము. మూడు రకాల ఇన్స్టిట్యూట్స్గా పెట్టుకున్నాము. అవి, 1. Institutes scheduled for bifurcation. కొన్ని ఇనిస్టిట్యూట్స్ విభజించుకోవచ్చు. 2. Institutes suggested for devolution. అంటే ద్రవిడ విశ్వవిద్యాలయం, హిందీ అకాడమీ, అలాగే సంస్కృత అకాడమి, అవన్నీ as per devolution మనం చేసుకోవచ్చు. 3. Institutes approved for bifurcation by Governing Council. ఈ విధంగా మూడు కేటగిరీలు ఉన్నాయి. దీనికి సంబంధించి మనం ఎన్ని రకాల పద్ధతులు పాటించినా, ఎంత లాంగ్ రోప్ ఇచ్చినా compromise form లో వెళుతున్నప్పటికి, ఇది మన ప్రభుత్వం ఒక్కటే కాక తెలంగాణా ప్రభుత్వం కూడా దీనికి సహకరించాలి. ఉదాహరణకు ఎంసెట్ పరీక్ష తీసుకుంటే, చట్టంలోనే పదేళ్ల పాటు పరీక్షలు ఉమ్మడిగా నిర్వహించాలనివుంది. దానిని వాళ్లు అంగీకరించకపోతే, చివరికి గవర్నరు గారి దగ్గర ఇరు రాష్ట్రాలవారము సమావేశము అవ్వడం జరిగింది. రెండు రాష్ట్రాల సి.ఎస్లు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు గవర్నరు దగ్గర కలవడం

జరిగింది. ఇంతమందికలిసినప్పటికి దానికి ఒక పరిష్కారం రాలేదు, అందువల్ల గవర్నరు గారు మద్యే మార్గంగా కొన్ని సూచలు చేశారు. అందులో ఇరు రాష్ట్రాలు ఒక్కొక్క సంవత్సరం పెట్టమని, లేకపోతే ఒక స్టీరింగు కమిటీ పెట్టుకొని ఒకరి తరువాత ఇంకొకరు పెట్టుకోమని రకరకాల సూచనలు ఇచ్చారు. ఒక తేదీని కూడా ప్రకటించారు. వాళ్లందరిని పిలిచారు. మేము ప్రకటించిన తారీఖు కూడా ఆపివేస్తాము, తెలంగాణా రాష్ట్రం వారు చెప్పిన తేదీకే ఒప్పుకుంటామని చెప్పాము, వాళ్లనే కన్వీనర్‌గా ఉండమన్నాం, ముందుమీరే పెట్టుకోండి, తరువాత మాకు అవకాశమివ్వమని చెప్పాము. ఇలా ఎన్ని రకాలుగా చెప్పినా కూడా వారు తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి ఏ విషయంలోనూ వారు అంగీకరించడం లేదు. మనం ఎన్ని చెప్పినా వింటున్నాము తప్ప వారు మా రాష్ట్రం, మేము విడిపోయిన తరువాత మాకు మీకు సంబంధం లేదు. మారాష్ట్రం మా ఇష్టం తప్ప, రీ ఆర్గనైజేషన్ చట్టాన్ని కూడా తప్పుగా ఇంటర్‌ప్రిట్ చేస్తున్నారు. అది ఒక యాంగిల్‌లో వస్తుంది.

ఇప్పుడు పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి సంబంధించి మొన్న 20 వ తేదీన కేంద్రప్రభుత్వం నుంచి Ministry of Home Affairs నుంచి అదనపు సెక్రటరీ ఎ.పి.సింగ్‌గారు కూడా వచ్చారు. వారు వచ్చినప్పుడు హైదరాబాద్‌లో ఇరు రాష్ట్రాల సి.ఎస్‌లతో, ప్రిన్సిపల్ సెక్రటరీలతో కేంద్రప్రభుత్వానికి సంబంధించిన సి.ఎస్ లు, ప్రిన్సిపల్ సెక్రటరీలు కూడా కలవడం జరిగింది. ఆయన కూడా కొంత చర్చ జరిగిన తరువాత ఏమి చెప్పలేక, ఇరు రాష్ట్రాల వారు కూర్చొని ఒక ఫార్ములాకి వచ్చిన తరువాత మాదగ్గరకు రండి అని చెప్పడం జరిగింది. ఈ సభలో పెద్దలంతా ఉన్నారు. దీనికి సంబంధించి మనం ఏవిధంగా చేస్తే ప్రాచీన సంపదను, వారసత్వ సంపదను కాపాడుకోగలుగుతాము. తంజావూరులో తమిళనాడు రాష్ట్రం విడిపోయినప్పుడు మన ము ఎంత బాధపడ్డామో అంతకంటే సీరియస్ విషయం ఇక్కడ ఉంది. ఖచ్చితంగా ఈ మాన్యుస్క్రిప్ట్స్ అన్ని కూడా చరిత్రను బట్టి గానీ, లొకేషన్‌ను బట్టి విభజించవచ్చు. మరి కొన్నింటిని మనము విభజించలేము. ఎందుకంటే ఇరు రాష్ట్రాల్లో తెలుగు ఉంది. అవి ఇరు రాష్ట్రాల సంస్కృతి. అది ఏ ప్రాంతానికి చెందినదని మనం చెప్పలేము. అవి ఎలా విభజన చేయాలో అర్థం కాని పరిస్థితి. ఖచ్చితంగా పెద్దలందరికి భాష మీద interest ఉంది. చాలా మంది ఎమోషనల్‌గా ఉన్నారు. మీరందరూ కూడా ఏం చేస్తే బాగుంటుందో చెప్పండి, we are open. ఖచ్చితంగా మనం దానిని protect చేసుకోవడం కోసం, ఏమి చేద్దామో చెప్పండి. న్యాయపరం గా వెళితే మనకు ఎంతమేరకు న్యాయం జరుగుతుందో తెలియదు. కానీ ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకుందామంటే అవతలి ప్రభుత్వం సహకరించడం లేదు. ఈ నేపథ్యంలో ఏమి చేస్తే బాగుంటుందో ఖచ్చితంగా అది చేయడానికి సిద్ధంగా ఉన్నాము. మన సభ్యులు చంద్రశేఖర్ గారు సంస్కృతి విధానం గురించి కూడా చెప్పారు. ఖచ్చితంగాఈ ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఈ సాంస్కృతిక విషయాలకు ఇస్తుంది. ఎలా అయితే industrial policy మరియు ఇతర పాలసీలు ఉన్నాయో, అలానే సాంస్కృతిక విషయాలపై కూడా ఖచ్చితమైన పాలసీని తీసుకురావాలని ఈ ప్రభుత్వం కృ తనిశ్చయంతోవుంది. దానికి ఉదాహరణ ఏమిటంటే, మొన్ననే మన సంపదైన కూచిపూడిని promote చేయడం కోసం, దానికి ఒక అకాడమీ ప్రారంభించి రూ. 100కోట్లు బడ్జెటు కేటాయించారు, అలానే ఉగాది సంబరాలు, సంక్రాంతి సంబరాలు మన సంస్కృతికి సంబంధించినవి జరుపుకున్నాము. ఇలాంటివన్నీ కాపాడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాబోయే రోజులలో దానిని elevate చేస్తామే కాని, సంస్కృతి దగ్గర ఎక్కడా రాజీపడే పరిస్థితి లేదు. మరో సభ్యులు పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి బడ్జెటు కేటాయించాలని అడిగారు. దానికి సంబంధించి ఈ 2014-15 సంవత్సరంలో రూ.20.15 కోట్లు కేటాయించడం జరిగింది.

ఖచ్చితంగా ఆ విషయంలో ఇబ్బంది లేదు. పొట్టి శ్రీరాములువిశ్వవిద్యాలయం అంటే దానిలో అర్బన్, రూరల్, ట్రైబల్ అన్ని కలిసి ఒక్కొక్కదానికి ఒక్కొక్కపీఠం పెట్టారు. వరంగల్ గిరిజన జానపదాలు ఉన్నాయి, రాజమండ్రిలో భాషా సాహిత్యం ఉంది.

మ.**1.00**

శ్రీశైలంలో పురావస్తు పరిశోధన, కూచిపూడి నృత్యం ఉన్నాయి. ఇలా అన్ని రకాలు కలిపి ఉన్నాయి. ఇక్కడ అందరూ పెద్దలు ఉన్నారు కాబట్టి గైడ్ చేయండి. మేము విభజన చేయడానికి సిద్ధంగా ఉన్నాము. వంద శాతం మనమ ఏం చెస్తే మన సంపద బాగుంటుందో దానికి దోహదం చేస్తాము. డిజిటలైజేషన్ మొత్తం అయిపోయినది. దానిని మనం ఎలా సంపాదించుకోవాలి? ఎలా కాపాడుకోవాలో మనము చూడాలి.

మిస్టర్ ఛైర్మన్: విభజనకు సంబంధించి చర్య మొదలుపెట్టారా?

శ్రీ గంటా శ్రీనివాసరావు: ఈ విభజనకు సంబంధించి సెక్రటరీ, సి.ఎస్, మంత్రుల దృష్టికి తీసుకువచ్చాము. అందరూ కూడా దీనిని ఎలా చేయాలి అని ఆలోచిస్తూ ఉన్నారు. దాని మీద ఒక వివరణ రావడం లేదు. ఇది మాది మాకు ఇవ్వండి అని చెబుతున్నాము. కానీ వాళ్ల మాకు సంబంధం లేదు అంటున్నారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, మీరు అనుమతి ఇస్తే నాకు అనుభవంలో ఉన్న ఒక విషయాన్ని చెబుతాను. 1974 వరకు అన్నమాచార్యులు గారు రాసినటువంటి గేయం ఒక్కటి కూడా లేదు. 1975లో నేను దాని గురించి స్పెషలైజేషన్ చేసాను. ఒక్క గేయం కూడా లేదు. 1975లో రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ గారు మరొక పండితులు దేవుడిని దర్శించుకొనడానికి తిరుమలకు వెళ్లారు. అక్కడ గర్భగుడి ప్రక్కనే ఉన్న గదిలో చెత్తాచెదారం, భయంకరంగా దుమ్ము, ధూళితో ఉన్నది. వాళ్ల పరిశోధకులు కాబట్టి లోపలికి అనుమతించారు. లోపలికి పోతే అందులో రాగిరేకుల మీద అన్నమాచార్యులు రాసినటువంటి గేయాలు వాళ్ల చూసారు. అన్నమాచార్యులు ఆ రాగిరేకుల మీద 32 వేల సంకీర్తనలు వ్రాశారని చెప్పారు. ఆయన కొడుకు అచ్యుతరాయుల దగ్గర ఉండి మొత్తం తండ్రిగారు రాసిన సంకీర్తనలన్నింటిని రాగి రేకుల మీద రాయించారు. ఆ తరువాత ఏమి జరిగిందంటే ఆయన తలపైన పెట్టుకొని వాటన్నింటిని తీసుకు వచ్చి తిరుమలకు అప్పజెప్పారు. ఆ తిరుమలలో ఒక గదిలో వాటిని పెట్టారు. 32 వేల సంకీర్తనలలో ఇప్పుడు 11 వేలు మాత్రమే ఉన్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ముద్రించారు. మిగిలిన కీర్తనలు ఈ రోజుకు కూడా కనపడలేదు. అధ్యక్షా, నేను మన గత చరిత్ర చెబుతున్నాను. ఇది ఎంత దుర్మార్గం అంటే ఈ రాగిరేకులను తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులే కరిగించి చెంబులు చేసుకున్నారనే ఆరోపణ కూడా ఉంది.

MR. CHAIRMAN: Mr. Balasubryanam Garu, please, take your seat. I want the feedback from you. The main point is that whether the Telugu University is under the process of bifurcation or not? That is a call attention

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి: సార్, నేను అడిగేది ఒక్కటే. ఈరోజు రెండు రాష్ట్రాలుగా విడిపోయాము. మన ప్రాంతంలో లభ్యమైనటువంటి మన తాళపత్ర గ్రంథాలైతే ఏమి, మన చరిత్రకు సంబంధించి దొరికినటువంటి ప్రాచీన వస్తువులను తీసుకువెళ్లి మన ప్రాంతంలో

తుళ్ళూరులో రాజధాని వస్తే అక్కడ పెడతారా? మన ప్రాంతాన్ని సొంతం చేసుకొని మన దగ్గరకు తీసుకువస్తారా, నకలు ఎక్కడైనా పెట్టుకోవచ్చు. ఎంతమందికైనా అందించవచ్చు. మనకు కావలసినటువంటి ఒరిజినల్స్‌ను మన దగ్గర తీసుకొని వచ్చి పెట్టడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? లేదు అని చెప్పి ఇక్కడనే ఉంచేస్తారా? దాని మీద ఒక నిర్ణయం తీసుకొనమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః రామాయణము అంతా విని రాముడుకి సీత ఏమవుతుంది అని ఆయన అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః అదే చెబుతున్నా నేను. నిజంగా this is a very crucial point.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డిః మీరు చాలా సున్నితం అన్నారు.....

శ్రీ గంటా శ్రీనివాసరావుః కొన్ని కొన్ని విభజించలేము.

మిస్టర్ ఛైర్మన్ ః తిరుపతిలో విషయంకాదు ఇప్పుడు మాట్లాడుతున్నది. Let us not deviate from the main point. You know, the main point is Calling Attention i.e. “bifurcation of Telugu University and its properties.” దాని గురించి మాట్లాడాలి కానీ బాలసుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణ రెడ్డి చెప్పింది కరెక్టే. ప్రయారిటీపైన ఈ రోజు తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలు , ప్రబంధాలు, తాళపత్రాలు ఇవన్నీ సేకరించాము. గ్రామ చరిత్ర ఉంది. అంతకన్నామించిన ఆస్తి ఆంధ్రులకు ఎవరికి లేదు. దానిపైన మనం స్వాధీనం ఎలా చేసుకోగలుగుతాము. దానిని మన రాష్ట్రానికి ఎలా తీసుకోగలుగుతాము అనేది ముఖ్య అంశం. దానిపైన మాట్లాడాలి కాని మిగతావన్ని మాట్లాడుతున్నారు.

శ్రీ గంటా శ్రీనివాసరావుః నేను కూడా పర్సనల్‌గా చెబుతున్నాను. దీనిపై నాకు పూర్తిగా ఆసక్తి ఉంది. దీనిపైన ఛైర్మన్‌తో సహా గౌరవసభ్యులందరూ సలహాలు ఇవ్వండి. ఏమి చెస్తే మనకు ఇవి వస్తాయని. కొన్ని కొన్ని మనము విభజించలేకపోతున్నాము. తప్పకుండా దీనికి ఒక expert కమిటిని పెట్టి అందులో దీని గురించి చర్చిద్దాము. దీనిపైన ఆసక్తి ఉన్న వాళ్ళు చెప్పండి. వాళ్ల పేర్లు కూడా ఇందులో పొందుపరుస్తాము. అలాగే రామచంద్రయ్య గారు చెప్పిన కడప లైబ్రరీ సంబంధించి తప్పకుండా దాని గురించి చర్యలు తీసుకుంటాము. ఈ మధ్య నేను చెన్నైలో పొట్టిశ్రీరాములుగారు నిరాహార దీక్ష చేసి మరణించిన, ఆ బిల్డింగ్‌లో ఒక ఫంక్షన్ పెడితే వెళ్లాను. దానికి ఎన్.టి.రామారావు ఉండగా ప్రతినెల రూ.75 వేలు నిర్వహణకు ఇచ్చే వారు. రాజశేఖర రెడ్డి గారు వచ్చాక దాన్ని రూ.2లక్షలు చేసారు. అక్కడ ప్రతి నెల ఒక కల్చలర్ ప్రోగ్రామ్ చేస్తూ ఉన్నారు. తెలుగు వారంతా అక్కడ కలుస్తారు. ఆ బిల్డింగ్ నిర్వహణకు కష్టమవుతుందని దానికి ఒక లక్ష పెంచమని వారు అడిగారు. నేను ఈ విషయమై ముఖ్యమంత్రి గారితో మాట్లాడితే ఒక లక్ష ఏమిటి, రూ.5లక్షలు ప్రతి నెల ఇచ్చేయండి అని చెప్పారు. అలాగే మీరు లైబ్రరీకి సంబంధించి కూడా ఖచ్చితంగా దాన్ని ఏమి చేస్తే బాగుంటుందో చెప్పండి తప్పకుండా మేము చర్యలు తీసుకుంటాము. ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ పెట్టి దీనికి సంబంధించి చర్చ జరిపి, ఒక నిర్ణయం చివరకు తీసుకున్నా కూడా వాళ్లు దానిని అంగీకరిస్తారని నేను ఖచ్చితంగా చెప్పలేను.

MR. CHAIRMAN: That is the correct crux of the issue.

శ్రీ గంటా శ్రీనివాసరావు: రకరకాల స్టేజిలలో చర్చలు అయ్యాయి. అధికారులు సమక్షంలో, రాజకీయనాయకుల సమక్షంలో, గవర్నరు సమక్షంలో చర్చలు జరిగాయి. ఎక్కడ కూడా reasonableగా ఉన్నా కూడా దానిని accept చేయలేకపోతున్నారు. అది సమస్య .

మిస్టర్ ఛైర్మన్ : సమయానికి సభ్యులను శ్రద్ధతో మీరు సభ కు తీసుకొనివచ్చారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ఇది సున్నితమైనది, దీనిని ఎట్లా చేయాలో కూడా తెలియడం లేదు. సూచనలు ఇవ్వండని మంత్రిగారు చెప్పారు. కమిటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పుడు సి. నారాయణ రెడ్డి గారు, జొన్న విత్తుల గారు, సుద్దాల అశోక్ తేజ్ గారు ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది పండితులు అన్ని రాష్ట్రాలకు సంబంధించిన వాళ్లు ఉన్నారు. చరిత్ర తెలిసిన వాళ్లు ఉన్నారు. మీరు కూడా ఇందాక మాకు తెలియని విషయాలను కూడా మాకు తెలియజేసారు. ఇవన్నీ చాలా మందికి తెలియవు. కాబట్టి చరిత్రను తెలుసుకోవలసినటువంటి అవసరం ఉన్నది. ఒక కమిటి వేసి ఈ సభ నుంచి మీరు చెప్పండి కమిటి వేయమనండి. ఆ కమిటి ద్వారా చర్చిద్దాం. అటు తెలంగాణ వాళ్లను ఇటు ఆంధ్రప్రదేశ్ వాళ్లను కూడా పిలిపిద్దాము. న్యాయం, ధర్మం ఇంతవరకు కనీసం వాళ్లు ఎలాగోలా విడగొట్టారు వెళ్లిపోయారు. అది కాదు ఇక్కడ మనము పక్కపక్కన ఉంటున్నాము . 10 సంవత్సరాలు కలసి ఉంటున్నాము కాబట్టి ఎవరి సంపద ఏమిటి? ఇంత విలువ గల పురాతన సంపద గురించి కమిటి ద్వారా మాట్లాడి చర్చించడం జరగాలి. అది కానప్పుడు న్యాయనిపుణులతో సంప్రదించి మనము legal గా పోవడం రెండవది. ఈ రెండూ కాకుండా ఇలా చేస్తూ పోతుంటే ఈ 10 సంవత్సరాలు అయిపోతాయి. మన దారిన మనము పోతాము, అవి అక్కడనే ఉండిపోతాయి.

MR. CHAIRMAN: Business rules కు సంబంధించి ఒక కమిటి ఈ శాసనమండలికి ఉన్నది. అందులో తెలుగుభాషా అభివృద్ధి కమిటి అని ఒక కమిటి ఉన్నది. The Committee consisting of various Floor Leaders మీరందరూ కూడా ఉన్నారు. రామచంద్రయ్య గారు మీరు కూడా ఉన్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య: ఆ సబ్జక్టులో ప్రావీణ్యం ఉన్నటువంటి వ్యక్తులను తీసుకుంటే మంచిది. Floor leaders ఉండవచ్చు.

మిస్టర్ ఛైర్మన్ : ఇంకా వేరే వ్యక్తుల.... we can also take their advice.

శ్రీ సి. రామచంద్రయ్య: రెండవది నా సలహా ఏమంటే శాసనసభ, శాసనమండలి రెండు సభల సభ్యులను కలిపి కమిటిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : అది సరే ముందు మనము ఒక కమిటినీ ఏర్పాటు చేసుకుందాము.

SRI C. RAMACHANDRAIAH: Efforts బాగా పెడుతున్నారు. రోజు మీడియాలో కూడా మేము చూస్తున్నాము. కానీ వాళ్లు చాలా rigid గా ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః మన ఆధీనంలో ఉన్న కమిటి మనకు సంబంధించినటువంటి రూల్స్ కమిటి ఇది. ఈ ప్రకారం మనము ముందుకు వెలుదాం.

శ్రీ సి. రామచంద్రయ్యః ఈ సందర్భంగా నా సలహ ఏమంటే సి. నారాయణ రెడ్డిగారు ఉన్నారు ఇలాంటి వ్యక్తుల అభిప్రాయాలు కూడా తీసుకొని వాళ్లతో negotiate చేసి కొంత మంది అంటే పొలిటికల్‌గా లేనటువంటి వ్యక్తులు రామకృష్ణ లాంటి వాళ్లను తీసుకుంటే బాగుంటుంది.

మ.**1.10**

MR. CHAIRMAN: We will have a preliminary meeting with the Minister or Ministers and they will come with some guidelines before you. ఆ విధంగా చేస్తే బావుంటుంది. Shortly, we will be having one meeting. ఆ తరువాత గౌరవ సభ్యులు అన్నట్లుగా నిపుణులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసుకోవచ్చు. వారందరి అభిప్రాయాలను తీసు కోవచ్చు. How can we get out from the situation? We can frame the guidelines and we will give it to the Government. అంతకన్నా ఎక్కువ చేసేదేమి లేదు. ఆ తరువాత ఆలోచి ద్దాము.

SRI GANTA SRINIVASA RAO: The Leader of the opposition వారితోపాటు విటపు బాలసుబ్రహ్మణ్యం గారు మొదలైన వారిని కూడా ప్రస్తుత కమిటీలో ఇన్‌క్లూడ్ చేద్దాము. అంతేగాకుండా, నారాయణరెడ్డిగారు లాంటి వారు ఏ ప్రాంతమైనా కానీ, వారు ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః వారికి భాష ముఖ్యం. ప్రాంతాలతో సంబంధం లేదు.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అధ్యక్షా, అటువంటివారందరినీ ఇందులో భాగస్వాములను చేసి, ప్రభుత్వం ద్వారా కూడా ఏమైనా సహాయం చేద్దాం.

శ్రీ సింగం బసవపున్నయ్య ః (మైకు లేకుండా) అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అని రెండు రాష్ట్రాలుగా విడిపోయాం. తెలుగులో ఉన్న అన్ని పుస్తకాలు కూడా ఆంధ్రదేశానికే రావాలనేది నా కోరిక.

MR. CHAIRMAN: Now, I will take up Item No.III. All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

(4) **PAPERS LAID ON THE TABLE OF THE HOUSE:**

1. A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India (General and Social Sector) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India (State Finances) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

4. A copy in each of the Reports of the Comptroller and Auditor General of India (Finance and Appropriation Accounts) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

**Item No.5**

**Supplementary Estimates of Expenditure for the year 2014-15**,

Now, the Minister for Finance Planning, Commercial Taxes and Legislative Affairs will lay the paper.

SRI YANAMALA RAMAKRISHNUDU: (DEPUTIZED BY SRI GANTA SRINIVASA RAO) : Sir, on behalf of Minister for Finance, I beg to present Supplementary Estimates of Expenditure for 2014-15.

MR. CHAIRMAN: Supplementary Estimates of Expenditure for 2014-15 was presented to the House.

Now, I am going to take up Short Discussion on Revival of Sick Industries in the State.

**(6) ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణపై లఘుచర్చ**

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నూతనంగా మన రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణపై స్వల్ప వ్యవధి చర్చకు సంబంధించి అవకాశం ఇచ్చి నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఈ సందర్భంగా తమ ద్వారా మనవిచేసేది ఏమిటంటే – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2010–2015 వరకు ఉమ్మడిగా ఉన్న సందర్భంగా అప్పటి ప్రభుత్వం ఒక పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. అది 2015తో సమాప్తం అవుతున్న నేపథ్యంలో, క్రొత్తగా రాష్ట్రం ఏర్పడిన పరిస్థితులలో ఒక నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందించవలసి ఉంది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి సంబంధించిన అంశాలపైన అనేక నూతనమైన విధానాలను రూపొందిస్తామన్నప్పుడు గతంలో ఉన్న పారిశ్రామిక విధానాన్ని ఏ విధంగా మారుస్తున్నారు? ఎన్ని వేల పరిశ్రమలు ఖాయిలాపడి ఉన్నాయి? ఈ ఖాయిలాపడ్డ పరిశ్రమలలో అరెస్ట్ అయిపోయి, నష్టాలలో పడ్డ, రాని బాకీలుగా ఉన్న పెట్టుబడి ఎంత ఉన్నది? దీనిద్వారా నిరుద్యోగులైపోయి, వీధులపాలు పడ్డ ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు?

ఫలానా రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా పారిశ్రామిక సెక్టార్ అని తరచూ ప్రభుత్వం చెపుతున్న నేపథ్యంలో ఈ గ్రోత్ ఇంజనైనటువంటి ఈ పరిశ్రమల విషయంలో మన ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లా లలకు సంబంధించి కొన్ని వేల పరిశ్రమలు అనగా మైక్రో, స్మాల్ స్కేల్, మీడియం పరిశ్రమలే కాకుండా, పెద్ద పరిశ్రమలు కూడా సంవత్సరాల తరబడి మూతపడి అలా ఉండిపోతున్నాయి. వాటిని తిరిగి ప్రారంభించేందుకు కావలసిన అంశాలు కానీ, బ్యాంకులతో ఉండే సమస్యలను

పరిష్కరించే అంశంలోను, యాజమాన్యాలు ఆ పరిశ్రమలను నడిపే ఉద్దేశంతో కాకుండా, వాటిని ఖాయిలా పరిచి వాటితో లాభాలు పొందే ఉద్దేశంతో ఉంటున్నాయి. ఇంకా అనేక పరిశ్రమలు సుమారు 60-70 సంవత్సరముల క్రితం ఆనాడు నగరాల బయట ఉండేవి. కాలక్రమేణ అవి ఈనాడు నగరాల మధ్యలోకి వచ్చేసి, వాటికున్న భూమి విలువలు, రియల్ఎస్టేట్ విలువలు బాగా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలను ఇక్కడ మూసేసి, వేరే దగ్గర ప్రారంభించలేక, కావాలనే వాటిని వష్టాలలోకి నెట్టి, వాటిని రీహాబిలిటేషన్ క్రింద వేరేవాటికి రిఫర్ చేయించుకుని, ఇక్కడ బాకీలు ఎగ్గొట్టి, ఐపి పెట్టి, వర్కర్లను రోడ్డుమీద పడేసి, వారికి రావలసిన పిఎఫ్, ఇఎస్ఐలకు కట్టవలసిన డబ్బులు కట్టకుండా నానా ఇబ్బందులు పెడుతున్న పరిశ్రమలు చాలా ఉన్నాయి. ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్లో గుంటూరు నుంచి మొదలు పెడితే, భజరంగ్ జూట్ మిల్లు నుంచి మొదలు పెట్టి చిట్టివలస జూట్ మిల్లు వరకు చూసినట్లయితే, దాదాపు ఆ మిల్లుల యజమానులు అందరూ వెస్ట్ బెంగాల్, కలకత్తా వారే ఎక్కువగా ఉన్నారు. వారు ఆ మిల్లులను దశాబ్దాల కాలం నుంచి నడుపుతూ వచ్చి, లాభాలను తీసుకున్నారు. మనకున్న శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాలలో జూట్కు సంబంధించిన భూములు ఉన్నప్పుడు అక్కడ ఉన్న జూట్ని అంతా తీసుకుని ఆ యజమానులు కుబేరులయ్యారు. కానీ, ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే, అందులో ఉన్న కార్మికులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు కూడా అడుక్కోవలసిన పరిస్థితి వచ్చేసింది. ఈ పరిశ్రమలన్నీ మూతపడిపోయాయి. ఈ పరిస్థితులలో పై పరిశ్రమలన్నింటిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రణాళిక ఉందా?

అధ్యక్షా, కేవలం జూట్ మిల్లులే కాకుండా, స్పిన్నింగ్ మిల్లులు కూడా మన రాష్ట్రంలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లోనే రాజమండ్రి కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ చాలా ప్రముఖమైనది. అది మూతపడి చాలాకాలం అయింది. దాని అడ్రస్ కూడా లేకుండా పోయింది. స్పిన్నింగు మిల్లులు, జూట్ మిల్లులు, మాన్యుఫాక్చరింగ్ కంపెనీలకు సంబంధించి ఎక్కడైతే ఎక్కువ ఉద్యోగావకాశాలు ఉంటాయో, ఎక్కడైతే మనకు గ్రోత్ ఇంజన్లుగా ఉపయోగపడతాయో, వాటికి సంబంధించి అంశాల మీద గత ప్రభుత్వాలు అనేక కన్సెషన్స్ ఇచ్చాయి. అన్ని అంశాలలో కన్సెషన్ ఇచ్చినా, మనం పారిశ్రామికంగా ఈ 13 జిల్లాలలో ఎక్కడా అభివృద్ధిచెందినట్లు కనిపించడం లేదు. మనరాష్ట్రంలో ఎన్ని కంపెనీలు ప్రారంభమయ్యాయో, వాటిల్లో 50 శాతం కూడా మూడు, నాలుగు సంవత్సరాల లోనే మూసివేయబడ్డాయి. అటువంటివాటిపై ఒక నిపుణుల కమిటీని, ఒక స్టడీ కమిటీని వేసినట్ల యితే, అందరికీ మంచి జరుగుతుంది. కొన్ని కంపెనీలు కేవలం మూతవేసేందుకే ప్రారంభించబడ్డాయి. వారు మూతవేసే ఉద్దేశంతోనే బ్యాంకుల నుంచి ఋణాలు తీసుకోవడం, ఆ డబ్బులు జేబులో వేసుకోవడం, ఒక సంవత్సరం ఆ కంపెనీలను నడిపినట్లే నడపడం ఆ తరువాత కంపెనీ దివాలా తీసిందని చెప్పడం జరుగుతోంది.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

వీటిని దివాలాకోరు విధానమని నేను అనను కానీ, పెట్టుబడిదారులతోను, బ్యాంకర్లతోను, సహజ వనరులను, బ్యాంకులలో ఉండే డబ్బులను దోచుకోవడానికి వచ్చినటువంటి పరిశ్రమలు ఇవి. వీటిని ఏ విధంగా అరెస్ట్ చేయాలి, దీనికి సంబంధించిన విధానాలు ఏమిటి, వీటి గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. నేను పత్రికలలో ఒకచోట చదివిన గుర్తు. Sir, I may be wrong, subject to correction. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఖాయిలా పడిన పరిశ్రమలకు చేసిన సహా

యంలో దాదాపు రూ.700కోట్లలో విద్యుత్‌కు కన్సెషన్ ఇచ్చింది సుమారు రూ.300కోట్లు, సేల్సు టాక్సులో కన్సెషన్ ఇచ్చింది సుమారు రూ.100కోట్లు. ఇంక మిగిలినవి 10, 12 పేరామీటర్సు ఉన్నాయి. అందులో కూడా ఒక కోటి, అర కోటి రూపాయల చొప్పున కన్సెషన్ ఇచ్చారు. ఇవన్నీ ఏమయిపోతున్నాయి? ఇవన్నీ కూడా ప్రజలకు సంబంధించినటువంటివి. అందులో పనిచేసిన కార్మికులు, వారి పరిస్థితి ఏమిటి? వారికి రీ-ఎంప్లాయ్‌మెంట్ గానీ, గ్రాట్యుటీ గానీ, పెన్షన్ మొదలై నవన్నీ ఇస్తున్నారా?

నాకు తెలిసి చిట్టివలస జూట్ మిల్లులో అక్కడ ఉండే కార్మికులకి వారు దాచుకున్న డబ్బులు ప్రావిడెంట్‌ఫండ్ ఆఫీసులో ఉంటే, ఇంతవరకూ వాటిని తీసుకోవడానికి కుదరలేదు. నేను నాలుగు సార్లు రిప్రజెంట్ చేశాను, సంబంధిత మంత్రిగారు కూడా చేశారు. అయినా, ఇంతవరకూ ఆ కార్మికులకు డబ్బులు రాలేదు. ఆ పరిశ్రమ ఒక్కటే కాకుండా, అనేక పరిశ్రమలలోని కార్మికులకు ఇదే పరిస్థితి ఉన్నది. నేను తమ ద్వారా మనవిచేసేది ఏమిటంటే, నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వస్తున్న నేపథ్యంలో ఇండస్ట్రియల్ పాలసీని ఒక కీలకమైన అంశంగా మనం పరిగణిస్తున్నప్పుడు ఆ పాలసీలో ఇంతకు ముందే ఉన్న పరిశ్రమలలో ఎన్ని చిన్న, మధ్య, పెద్దతరహా పరిశ్రమలు మొదలైన వాటికి సంబంధించి ఎన్ని కోర్టుకేసులలోను, లిటిగేషన్లలో ఉన్నవి లేదా మన ప్రభుత్వానికి చెల్లించవల సినవి ఎన్ని కంపెనీలు ఉన్నాయి? ఇందులో బ్యాంకులకు సంబంధించిన ఇన్‌వాల్వ్‌మెంట్ ఎంత ఉన్నది? యూనియన్లకు సంబంధించి, వర్కర్లకు సంబంధించి, బకాయిలు రాకుండా ఎన్ని పరి శ్రమలు ఉన్నాయి? వీటన్నింటి మీద ప్రభుత్వం కార్మిక సంఘాలతోను, పరిశ్రమల యాజ మాన్యాలతో, ప్రభుత్వ శాఖలతో కలిసి కూర్చుని ఈ ఖాయిలాపడ్డ పరిశ్రమలను, పొటెన్షియల్లీ సిక్‌గా ఉన్న పరిశ్రమలను, ఇన్సిపియెంట్ సిక్‌నెస్ పరిశ్రమలు - అనగా అక్కడ అన్ని ఋణాలను తీసుకుని పరిశ్రమలను ప్రారంభిస్తారు. కానీ, ఈ లోపల వాటికి మార్కెట్ లేకపోవడం, యంత్రాలు లేకపో వడం లేక ఆ పరిశ్రమ ఉత్పత్తులు వెనక్కి రావడం మొదలైనటువంటి కారణాలతో ఆ కంపెనీలు మూతపడవలసి వస్తుంది. వీటన్నింటిని ఏ విధంగా పరిరక్షించాలనే దానికోసం ప్రభుత్వం ఒక పాలసీని తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. వీటన్నింటికి సంబంధించి మనం ఒక పాలసీని రూపొందించుకోవలసిన అవసరం ఉంటుంది.

అధ్యక్షా, నేను తరచు చెపుతున్నప్పటికీ, ఈ ప్రభుత్వానికి, మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇతరులు చెప్పేది వినే అలవాటు లేదు. ఆ అలవాటు లేకపోవడమే కాకుండా, ఇతరులు చెప్పే అంశాలను పరిగణనలోకి తీసుకుని, అవి అమలుచేసినా, చేయకపోయినా కనీసం వారు చెప్పింది వినడం, ఆ విషయాలను పరిశీలిస్తామని చెప్పడం, పై విషయాల గురించి ఈవిధంగా ఆలోచిస్తు న్నాను మీ అభిప్రాయాలు ఏమిటని అడగడం, లేదా మా అంతట మేము వచ్చేసి ఈ సమస్యలు ఇలా ఉన్నాయి, దీనిని ఈ విధంగా చేయాలన్నప్పుడు దానికి రెస్పాండ్ కావడం, ఈ రకమైన ధోరణి ఏ విషయంలోను లేదు.

మ. 01.20

ఈ ఒక్క విషయంలోనే కాదు. ప్రతిపక్షాలతో గానీ, ప్రజాసంఘాలతో గానీ, సివిల్ సొసైటీతో గానీ ఇంటరాక్ట్ అయ్యి, ముందుకు వెళితే నేను ఎక్కడ తక్కువైపోతానో, నా గుర్తింపు తగ్గిపోతుందేమో, లేదా దీని వల్ల వచ్చే ఖ్యాతిని పంచేసుకుంటారేమోనన్న ఒక దుగ్ధతోటి, limited narrow mindednessతో ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దీనివల్ల తీవ్రమైనటువంటి నష్టం

వాటిల్లుతుంది. సివిల్ సొసైటీకి నష్టం జరుగుతుంది. కావాలనే మీరు సివిల్ సొసైటీని దూరం చేసుకుంటున్నారు. రాజకీయాలు మాట్లాడటం నాకు ఎక్కువ ఇష్టం లేదు గానీ, ఈ రోజున మాకు గుండె కాయ, మా మెదడు అని చెప్పే పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల ప్రజలు మీకిచ్చిన తీర్పును చూశారు. So, things do not go in the same passion. మార్పులొస్తుంటాయి.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: ఒక్క నిమిషం. మంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, చంద్రశేఖర రావు గారు సిక్ ఇండస్ట్రీస్-పాలసీ గురించి చెబుతున్నారు. అంత వరకు బాగానే ఉంది. మేమంతా వింటున్నాము. దీంట్లో మళ్లీ పొలిటికల్ ఇష్యూస్ ఇన్క్లూడ్ చేసి, ప్రభుత్వానికి ఇష్టం లేదు, ఎవరితోనూ చర్చించదు అని అంటున్నారు. ప్రభుత్వం చర్చించకుండా ఏం చేస్తుంది? ఎవరితో చర్చించలేదో చెప్పమనండి. రెండవది, చిట్టివలస జ్యూట్‌మిల్ గురించి చెప్పారు. ఆ జ్యూట్‌మిల్ మూతపడింది, అది నా కాన్‌స్టిట్యూయెన్సీలోనే ఉంది. ఎందుకు అక్కడ ఇఎస్ఐ, పిఎఫ్ రాలేకపోతుందనే విషయం మీకు తెలుసు, మాకూ తెలుసు. మళ్లీ దాని గురించి చర్చిద్దామంటే చర్చిద్దాము. అక్కడున్న ఎంప్లాయీస్ పేర్లు మారిపోయి, కొత్త పేర్లు వచ్చి సందిగ్ధంలో ఉంటే, ఇప్పుడు ఆధార్ వెరిఫికేషన్‌లో ట్యాలీ కావడం లేదు.

ఉదాహరణకు నేను ఒక ఉద్యోగం చేస్తున్నాను. ఆ ఉద్యోగాన్ని వేరే వాళ్లకు అమ్ముకున్నాను. వాళ్లు ఇంకొకళ్లకు అమ్ముకున్నారు. ఇప్పటిదాకా అలా సాగిపోయింది. అందువల్ల, ప్రభుత్వం అకౌంటబిలిటీ ఉండాలని చెప్పి, ఆధార్ లింకేజీ పెట్టింది. ఏదన్నా పెన్షన్ ఇవ్వాలన్నా, హెల్త్ కార్డు ఇవ్వాలన్నా ఒక అకౌంట్ ఫర్నిష్ చేస్తున్నారు. అవి అక్కడ ట్యాలీ కావడం లేదు. ట్యాలీ అయితే, ఇస్తామంటున్నారు. తరువాత, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు టీచర్స్, గ్రాడ్యుయేట్స్ కాన్‌స్టిట్యూయెన్సీ ఎన్నికలు. దీనికీ, దానికేమన్నా సంబంధం ఉందా? కృష్ణా, గుంటూరు జిల్లాల్లో లక్ష్మణరావు గారు బ్రహ్మాండంగా సర్వీస్ చేసే వ్యక్తి. మరి ఆయన ఓడిపోయారు దానికేమంటారు మీరు? అందువల్ల, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి రకరకాల కారణాలుంటాయి. అంతే తప్ప, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఇప్పుడే కాదు, ఎప్పటికైనా అవి తెలుగుదేశం పార్టీకి కంచుకోటలుగా ఉంటాయి. దాని గురించి వర్రీ అవ్వవలసిన అవసరం లేదు. అందువల్ల ఇండస్ట్రియల్ పాలసీని, పాలిటిక్స్‌కు లింకప్ చేయొద్దు. సిక్ ఇండస్ట్రియల్ పాలసీ గురించి చెప్పండి. ఖచ్చితంగా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏ ఇండస్ట్రీకి ఏం చేయాలో చేద్దాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: సార్, నేను రిఫర్ చేసిందేమంటే – ప్రజల ఆలోచనల్లో మీ ఎడల మార్పులొస్తున్నాయనేటటువంటి విషయాల్ని, సంకేతాల్ని దయచేసి గమనించమని అంటున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : ఇది జనరల్ ఎలక్షన్ కాదు. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికల్లో ఒక్క పార్టీకి తప్ప, మిగతా పార్టీలకు అసలు సీట్లే లేవు. ప్రజాభిప్రాయం అలా వచ్చింది మరి. దానికేమంటారు మరి! తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు మాత్రమే మీరు పరిగణనలోకి తీసుకుంటే, మరి కృష్ణా, గుంటూరు జిల్లాల ఫలితాలను ఏమంటారు మరి? ఇండస్ట్రియల్ పాలసీలను, నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు ముడిపెట్టకూడదని అంటాను.

MR.DEPUTY CHAIRMAN: Chandrasekhar Rao Garu.... please donot go into controversies. Whatever you want to tell about the policy, please go into it.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః సార్, ఇప్పుడు గౌరవ మంత్రి గారు ఏ విషయంలో మిమ్మల్ని సంప్రదించలేదు, ఏ విషయంలో ప్రతిపక్షాలతో సంప్రదించలేదు, ఏ విషయాల్లో మేము పౌర సమాజంతో ఇంటరాక్ట్ కాలేదో చెప్పమని అన్నారు. నేను సూటిగా అడుగుతున్నాను. మీరు ఏ విషయాల్లో ఎవరిని కన్‌సల్ట్ చేశారో ఒక్క విషయం చెప్పండి. మీరు అధికారంలోకి వచ్చిన 9, 10 నెలల పరిపాలనా కాలంలో ఏ ఒక్క విషయంలోనైనా సరే ప్రతిపక్షాలను గానీ, రాజకీయ పక్షాలను గానీ, ప్రజా సంఘాలను గానీ కన్సల్ట్ చేశారా?

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, ఇప్పుడు ఒక పాపులర్ గవర్నమెంట్ ఏర్పడిన తరువాత ఎనిమిది నెలలు పూర్తయ్యి, తొమ్మిదవ నెలలో ఉన్నాము. ఈ 9 నెలల కాలంలో మాకు కన్సల్ట్ చేయాల్సిన అవసరం ఎప్పుడొచ్చింది! ఏదన్నా ఒక ఇంపార్టెంటు క్రైసిస్, మేజర్ డెసిషన్ తీసుకోవాల్సి వచ్చినప్పుడు గవర్నమెంట్ అలర్ట్ అయ్యేది దేనికి! రోజూ వచ్చి అందరితో కన్సల్ట్ చేసి చేయమని కాదు. ఏదన్నా ఒక పాలసీ మ్యాటర్ కాంట్రవర్సీ అయినప్పుడు, మేజర్ కాన్‌ఫ్లిక్ట్ వచ్చినప్పుడో, లేదా ఇంకొకటో వచ్చినప్పుడు మాత్రమే కన్సల్టేషన్ అవసరమొస్తుంది. అంతే తప్ప, డే టుడే అడ్మినిస్ట్రేషన్‌లో అందరితో కన్సల్టేషన్ చేయరు కదా? అలా అయితే, ఇంక గవర్నమెంట్ దేనికి? ఫలానా మేజర్ ఇష్యూ వచ్చింది, క్రైసిస్ వచ్చిందనుకోండి. అప్పుడు ప్రతిపక్షాలతో మాట్లాడారా, ప్రజా సంఘాలతో మాట్లాడారా, లేక ఇంటలెక్చువల్స్‌తో మాట్లాడారా అని స్పెసిఫిక్‌గా అడగండి, తప్పకుండా జవాబు చెబుతాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః సార్, ఏదేమైనా గానీ రాష్ట్రం కొత్తగా ఏర్పడింది. ఇంతకుముందు తెలుగు భాష, తెలుగు యూనివర్సిటీ విభజన గురించి కూడా మాట్లాడాము. అనేక అంశాలున్నాయి. పాత రాష్ట్రమే కంటిన్యూ అవుతున్న సందర్భంలో మాట్లాడే అంశాలు వేరు. ఇప్పుడు కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు, మనం ఎక్కడ ఇల్లు కట్టుకోవాలనే దగ్గర నుండి, ఎట్లా అన్నం తినాలి, మన ప్లేటు ఎక్కడుందనే విషయాల వరకు ప్రతిదీ సమస్యే.

MR.DEPUTY CHAIRMAN: Please come to the subject. కాంట్రవర్షియల్‌గా మీరు మాట్లాడితే, ముందే సమయం తక్కువగా ఉంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః ఇందులో కాంట్రవర్సీ ఏముంది సార్? నా పాయింట్ ఏమంటే– There is no controversy at all. I am requesting the Government to take the feelings of the people in to consideration.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ః కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇవ్వండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః అలాంటి సజెషన్స్ ఇస్తున్నా పట్టించుకోవడం లేదు సార్. That is what I am telling. Plenty number of our suggestions, requests, advices, appeals before the Ministers, before the Hon'ble Chief Minister, before the Government as a whole were turned down, refused and were not paid attention and they not like to receive any suggestions from the opposition. అవేవీ పట్టించుకోకుండా..

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః తెలుగులో మాట్లాడండి.

శ్రీ బి. చెంగల్ రాయుడుః ఆయన చెబుతారు కదా. మధ్యలో మీరెందుకు మాట్లాడతారు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః నేను చదువుకోలేదు. నాకు అర్థం కావాలి కదా? అందుకే, తెలుగులో మాట్లాడమని చెబుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ః దయచేసి కూర్చోండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, నేను మనవి చేయదలుచుకున్నదేమంటే – ప్రజలు మీకు అధికారమిచ్చారు. But, that doesn't mean that – మీరు ఏకపక్షంగా పోతామనడానికి ప్రజాస్వామ్యంలో మంత్రి గారు చెప్పే అర్థమేదైతే ఉన్నదో అది కరెక్టు కాదు. ప్రజలు మీకు అధికారమిస్తే, గత పది నెలల్లో మీరు ఎన్నిసార్లు ప్రతిపక్షాలను పిలిచి మాట్లాడారండీ? ఏ అంశాలపై మాట్లాడారో చెప్పండి. రాజధాని విషయంలో మాట్లాడారా, ల్యాండ్ పూలింగ్‌లో మాట్లాడారా, ఇండస్ట్రియల్ పాలసీల గురించి మాట్లాడారా, వ్యవసాయ విధానం గురించి మాట్లాడారా, ఇసుక మీద మాట్లాడారా..

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, మేము అనని విషయాల్ని వారు మాకు ఆపాదిస్తున్నారు. మేము మాట్లాడిన విషయాలకు సంబంధించి మీరు ఒకసారి రికార్డు వెరిఫై చేయండి. మేము ఏమన్నామో, ఆయన చెప్పినవి కరెక్టు అయితే, మేము విత్‌డ్రా చేసుకుంటాము. మేము అనని మాటలు మాకు ఆపాదించడం కరెక్టు కాదు. మేము అనిందేమంటే – ఒక పాపులర్ గవర్నమెంట్ ఏర్పడిన తరువాత, రోజూ వచ్చి అందరితో చర్చించి, డెసిషన్స్ తీసుకోదు. గవర్నమెంట్‌కు ఎన్నికల్లో ప్రజలు తీర్పిచ్చారు, ఐదేళ్లు పరిపాలించమన్నారు. డే టుడే అడ్మినిస్ట్రేషన్ ప్రభుత్వం చేస్తుంటుంది. ఏదన్నా మేజర్ క్రైసిస్ వచ్చినప్పుడు, ఒక మేజర్ డెసిషన్ తీసుకోవాల్సి వచ్చినప్పుడు, అవసరముంటే అన్ని రాజకీయ పక్షాలను పిలుస్తారు.

ఇందాక శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ విభజన అంశం చర్చకు వచ్చినప్పుడు, నేను ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేస్తామని ఎందుకు చెప్పానండీ? మీ అందరి సలహాలు ఎందుకు అడిగాము? ఎందుకు భాషకు సంబంధించిన ఇంటలెక్చువల్స్‌తో కూడా మాట్లాడతామని చెప్పాము. Government is for negotiations. ఖచ్చితంగా అవసరముంటే మాట్లాడతాము. అంతే తప్ప, మీరన్నట్లుగా రోజూ చర్చించుకుంటూపోతే, గవర్నమెంట్ అడ్మినిస్ట్రేషన్ కాదది. సిక్ ఇండస్ట్రీ పాలసీ గురించి మీరు మాట్లాడుతున్నారు. మీ అభిప్రాయాలు, సలహాలు మాకు చెప్పండి. అవేమన్నా పాజిటివ్‌గా, జెన్యూన్‌గా బాగుంటే, ఇండస్ట్రియల్ రివైవల్‌కు ఉపయోగకరంగా ఉంటే తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః అధ్యక్షా, అల్టిమేట్‌గా పరిస్థితి ఎక్కడకి వస్తున్నదంటే, వాళ్లేదో మమ్మల్ని పిలవడం లేదని, మేమంతా దిగులుపడి వాళ్లనేదో బ్రతిమిలాడుకుంటున్నట్లు పరిస్థితి ఉంది. Whether you call or not, it is for you. I don't mind.

MR.DEPUTY CHAIRMAN: Chandrasekhar Rao Garu Please come to the point.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, ఇన్ని ఇండస్ట్రీలు బంద్ అయిపోయాయి. మీ కాన్‌స్టిట్యూయెన్సీతో సహా. మీ కాన్‌స్టిట్యూయెన్సీ మాత్రమే కాదు, మా కాన్‌స్టిట్యూయెన్సీలో గానీ, మొత్తం 13 జిల్లాల్లో బంద్ అయిపోయాయి. మీ (మంత్రి శ్రీమతి పీతల సుజాత గార్ని ఉద్దేశించి) ఏలూరులో కూడా బంద్ అయిపోయాయి. దాదాపు 17,000 పరిశ్రమలు, 13 జిల్లాల్లో చిన్నవి గానీ, పెద్దవి గానీ మూతపడ్డాయి. ఈ 13 జిల్లాల్లో ఉన్న పరిశ్రమల్లో ఎంత డబ్బు లాకయ్యింది, ఎన్ని వేల మంది, ఎన్ని లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారు? వాటిని రివైవల్ చేసేదానికి ఉన్నటువంటి అవకాశాలేమిటి అన్నది చర్చించేందుకు, స్టేక్ హోల్డర్స్ అందర్నీ పిలిచి, వారితో మాట్లాడి ఒక అండర్ స్టాండింగ్‌కు రండి. దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు నడపండి. అలా ముందుకు నడపాలంటే, వీళ్లందర్నీ మీరు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాల్సిన అవసరముంది. దురదృష్ట వశాత్తూ మీరు ఆ వైఖరిలో లేరు. దాన్ని మార్చుకోండి అని చెబుతున్నాము. అంతకన్నా ఏం చెప్పలేదు. మీరు దిగిపోండి, మీరు రాజీనామా చేయండి అని ఇటువంటి డైలాగులేమీ అనడం లేదు కదా? స్టేక్‌హోల్డర్స్‌ని పిలవమంటున్నాం గానీ, మమ్మల్ని పిలవమనడం లేదు కదా? పరిశ్రమల యజమానులను, కార్మిక సంఘాల వారిని పిలిచి, పెద్దలు మీరంతా కూర్చుని కామన్ కాన్‌సెన్సస్‌కు అరైవ్ అవ్వండి. ఆ కాన్‌సెన్సస్‌ని ముందుకు తీసుకువెళ్లండి. That will be a democratic way of functioning. ఆ రకమైన విధానం మీరు ఏ విషయంలోనూ ఫాలో కావడం లేదు. కనీసం దీన్లోనన్నా ఫాలో అవ్వండి. మూతపడిపోయిన పరిశ్రమలు, సిక్ అయిపోయిన పరిశ్రమలు, మూతపడబోతున్న పరిశ్రమలు ఇవన్నీ గమనించుకుని, ప్రభుత్వ విధానాల్లో ఏమన్నా లోపాల వల్ల ఆ పరిశ్రమలు బంద్ అవుతున్నాయా, మూతపడిపోతున్నాయా అన్నది చూడండి. ఆ విధంగా మూతపడటం వల్ల అందులో పని చేస్తున్న ఎంప్లాయీస్ అధ్వాన్నమైన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నారా?

మ.1.30

ఏమిటి పరిస్థితి? పరిశ్రమలను మరల రివైవ్ చేసి, ప్రొడక్షన్ యూనిట్స్‌ను పెంచి, సంపదను పెంచి, సంపదను తిరిగి పెట్టుబడి పెట్టి, expand చేసి మనమంతా visualize చేసుకునేటటువంటి పరిస్థితిలో ఒక సంతోష ఆంధ్రప్రదేశ్‌ను తీసుకురావడానికి ఈ ఇండస్ట్రియల్ పాలసీ అనేది ఒక మిషన్ మాదిరిగా ఉపయోగపడితే మేము కూడా సంతోషిస్తాము. మేము దానికి కంట్రిబ్యూట్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. దానికి మా సహకారం, సలహాలను తీసుకోమని చెబుతున్నాం. నచ్చితే ఫాలో అవండి. నచ్చకపోతే ఫాలో కావద్దు.

శ్రీ గంటా శ్రీనివాసరావు : చంద్రశేఖర రావు గారూ.. మీరు ఇచ్చే సలహాలను constructive గా ఇస్తే తీసుకుంటాం. పొలిటికల్‌గా కౌంటర్ ఇస్తే ఎలా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, మనం ఇక్కడ మాట్లాడుతున్నా, ఇంటికి వెళ్లి స్నానం చేస్తున్నా, behind that, there are politics. పాలిటిక్స్ అంటే ప్రభుత్వానికుండే definition వేరేగా ఉంటే నేను ఏమీ చెప్పలేను. ఈ సమాజంలో రాజకీయంగా లేనటువంటి అంశం ఏమున్నది? ప్రతి అంశాన్ని రాజకీయాలు ప్రభావితం చేస్తాయి. అది ప్రొగ్రెసివ్ పాలిటిక్సా, ప్రభుత్వ పాలిటిక్సా, డెస్ట్రక్టివ్ పాలిటిక్సా లేక ప్రజాస్వామ్య వ్యతిరేక రాజకీయాలా అనేదే కాని, పాలిటిక్స్

అంటే అంత అసహ్యంచుకునేటటువంటి లేకపోతే అంత పనికిమాలిన సబ్జెక్ట్ ఏమీ కాదు. That is the most important subject in a democracy. ఆ రకమైన డెమోక్రటిక్ పాలిటిక్స్‌ను తీసుకుపోయేటప్పుడు general consensus అనేది ఒక ముఖ్యమైన ఎలిమెంట్. అటువంటి ముఖ్యమైన ఎలిమెంట్ మిస్ అయిపోతుంది. దయచేసి దానిని అర్థం చేసుకోండి. రాష్ట్రం ముందుకు పోవాలంటే .. ప్రభుత్వం అనుకున్నటువంటి గైడ్లు, గ్రిడ్లు, మిషన్లు అన్ని ముందుకు పోవాలంటే ఇది లేకుండా పోవడం సాధ్యం కాదు. మీరు ఎంత మంచి విషయాన్నైనా పెట్టవచ్చు. నిజంగా అది మంచి విషయమై ఉండవచ్చు. దానిలో స్టేక్ హోల్డర్స్‌ను ఇన్‌వాల్వ్ చేయకపోతే, వాళ్లకు బాధ్యతలు ఇవ్వకపోతే, వాళ్లకు అకౌంటబిలిటీ ఇవ్వకపోతే, ఇది నాది అనే విశ్వాసం వాళ్లకు కల్పించకపోతే అది ముందుకు పోవడం కష్టమవుతుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. దాని గురించి చెబుతుంటే.. మీరు రాజకీయాల గురించి చెబుతున్నారంటే ఎలా? ప్రభుత్వం చేయవలసిన పనులను మేము మీకు రిమైండ్ చేస్తే, మేము పార్టీలో లేము కాబట్టి లేనిపోయినవి చెబుతున్నారని అంటున్నారు.

(అంతరాయం)

నేను ఇక్కడ ఎందుకు మాట్లాడవలసి వస్తుందంటే.. విడిగా కూడా ఇక్కడున్న మంత్రులను, ముఖ్యమంత్రి గారిని కూడా కలుస్తున్నాం. కలిసినప్పుడల్లా ఇంతకన్నా గట్టిగానే చెబుతున్నాం. కాని, Nothing is happening. దురదృష్టమేమిటంటే.. ఆ పార్టీలో కాని, ఆ ప్రభుత్వంలో కాని వారి నాయకునికి చెప్పగలిగే పరిస్థితి కూడా లేదేమోననేది మా అనుమానం. అందుగురించి మేము ఇక్కడ చెబుతున్నాము. To help you. To direct you. ప్రభుత్వం చేయవలసిన వాటి గురించి చెబుతున్నాను. పరిశ్రమలకు సంబంధించిన అంశం మీద..

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, వంకర,టింకర మాటలు మాట్లాడవద్దని చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : చంద్రశేఖర రావు గారూ.. మీరు సీనియర్ సభ్యులు. ఇప్పుడు సమయం చాలా తక్కువగా ఉంది. మీరు అలిగేషన్స్ చేస్తూ పోతే ప్రతిసారి మంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వవలసి వస్తోంది. సమయం వృథా అవుతోంది. Repeatedly, I ask you. Come to the point. You are unnecessarily wasting the time and giving the opportunity. ప్రతిసారి మంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వవలసి వస్తోంది. Come to the point. ఎన్నిసార్లు చెప్పినా అదే పాయింట్ చెబుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, ఎవరైనా కొత్తగా వచ్చిన సభ్యులో లేక అనుభవం లేని సభ్యులో ఈ విధంగా మాట్లాడితే దానికి అర్థముంటుంది. చంద్రశేఖర రావు గారి దగ్గర నుండి మేము ఇటువంటిది expect చేయలేదు. చంద్రశేఖర రావు గారు ఖాయిలా పడ్డ పరిశ్రమల గురించి మాట్లాడుతున్నారు. తప్పనిసరిగా ఏవైనా constructive suggestions ఇస్తారేమో, వాటి గురించి ఏమి చేయాలని ఆలోచిస్తుంటే.. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎంఎల్‌సీ ఎన్నికలలో మీరు ఓడిపోయారు, లేకపోతే మీకు దుగ్ధ లేకపోతే మీరు ఎవరి మాటలు వినరు. ఏమిటీ ఇటువంటి మాటలు మాట్లాడడం. ఒక సీనియర్ సభ్యుడు పాలసీల మీద మాట్లాడేటప్పుడు ఏదైనా అడ్వైజ్ చేస్తూ, ఇక్కడ ఈ లోపాలున్నాయి కాబట్టి సరిచేసుకోండి లేకపోతే ఈ విధంగా చేస్తే

బాగుంటుందని సజెస్టివ్‌గా చెప్పాలి. పాపులర్ గవర్నమెంట్ వచ్చి 9 నెలలే అయింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఏ పరిశ్రమలను మూసివేశారు, మూసి వేయడానికి గల కారణాలు ఏమిటీ అని చెప్పి, వెళ్లి చూద్దాం రండి అని చెప్పాలి. సభ్యులు constructive suggestions ఇస్తే నోట్ చేసుకోవడానికి మేము ఉన్నాం. నోట్ చేసుకొని ఏదైనా ఉంటే మాట్లాడతాము. అంతే తప్ప తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎన్నికలకు లింక్ చేయడం ఏమిటి? ఎన్నికల సమయంలో రాజకీయాలు మాట్లాడతాము. కాని, ఇప్పుడు రాజకీయాలు అవసరం లేదు. రాజకీయాలు మాట్లాడేటప్పుడు మాట్లాడదాం. ఇప్పుడు ఏమైనా constructive suggestions ఇవ్వండి. మీరు ఇచ్చే సలహాలు, సూచనలు పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడతాయనుకుంటే తప్పనిసరిగా నోట్ చేసుకొని వాటి గురించి అధికారులతో చర్చిస్తాం.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, గత ప్రభుత్వ విధానాలలోనే జిల్లా స్థాయిలో పరిశ్రమల శాఖ కమీషనర్ గారు, లేబర్ కమీషనర్ గారు, విద్యుత్తుకు సంబంధించిన వాళ్లు, బ్యాంకులకు సంబంధించిన వాళ్లు , జిల్లా కలెక్టర్లు మొదలైనవారితో ఒక కమిటీ వేశారు. ఆ కమిటీలు ఆయా జిల్లాలలో ఉన్నటువంటి ఖాయిలా పడ్డ పరిశ్రమలను తిరిగి తెరిపించే దానికి తీసుకోవలసిన చర్యల మీద , ఎటువంటి చర్యలు తీసుకుంటే ఖాయిలా పడ్డ పరిశ్రమలు మరల రివైవ్ కావడానికి అవకాశం ఉందనే వాటిని చూడవలసిన బాధ్యతలను ఆ కమిటీలకు అప్పగించారు. దురదృష్టమేమిటంటే.. ఆ కమిటీ కూర్చోదు, వాటి మీద చర్చించదు. పెద్ద, పెద్ద పరిశ్రమల వాళ్లు బిఐఎఫ్ఆర్‌కు వెళ్లిపోతారు. బిఐఎఫ్ఆర్‌కు వెళ్లిన తరువాత హైకోర్టుకు దిగువున ఉన్న కోర్టు వాళ్లు ఎవరూ మాట్లాడటానికి వీలు లేదు. మీడియం అండ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లోకి వెళ్ళిపోతే వాళ్లు వెంటనే కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తీసుకువస్తారు. దీనితో యజమాని దగ్గర ఉండేటటువంటి ఆర్థికంగా, చట్టపరంగా రకరకాల శక్తి ఏదైతే ఉందో ఆ శక్తి వల్ల ఇటు ఆర్థిక వ్యవస్థ నష్టపోతుంది. ఉత్పత్తి నష్టపోతుంది. వాటిల్లో పనిచేసే ఉద్యోగులు నష్టపోతున్నారు. తత్ఫలితంగా రాష్ట్రం మొత్తం నష్టపోతుంది. ఈ ప్రభుత్వం వచ్చి 10 నెలలు అయింది. ఈ 10 నెలల్లో ఎన్ని పరిశ్రమలు, ఎన్ని ఇండస్ట్రీలు మూత పడ్డాయనే అంశంపై ప్రభుత్వం ఎన్ని జిల్లాల నుండి రిపోర్టు తెప్పించుకుంది? ఒకవేళ రిపోర్టు తెప్పించుకుంటే దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? ఖాయిలా పడ్డ పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వం ఒక రిపోర్టును సర్క్యులేట్ చేసిందని దానిని చూపిస్తూ... రిపోర్టును ఇలానే ఇస్తారా? ఇది యాక్షన్ టేకన్ రిపోర్టు మాదిరిగా ఉందా? దీనిని చూస్తే.. గత ప్రభుత్వం ఏదైతే విధానాన్ని రూపొందించిందో ఆ విధానాన్ని ప్రింట్ చేసి క్రింద నారా చంద్రబాబునాయుడు గారి పేరు వ్రాసి పంపించారు. What is the new? దీనిలో కొత్త ఎలిమెంట్ ఏమి పెట్టారు? మాకేమి సమాచరం ఇచ్చారు? మా దగ్గర నుండి ప్రభుత్వం ఏమి అడుగుతుంది? మేము ఏమి చెప్పాలని ప్రభుత్వం కోరుకుంటున్నది? పరిశ్రమల గురించి, కార్మికుల గురించి కొంత సమాచారం తెలుసు కాబట్టి దాని మీద ఏదో మాట్లాడుతున్నాను కాని, వాటితో ఏ సంబంధం లేని వారెవరైనా ఈ రిపోర్టు చూసి ఏమి మాట్లాడుతారు? నేను మనవి చేసేదేమిటంటే.. ఇండస్ట్రీస్‌కు, ఇండస్ట్రీలో ఉన్న ప్రజలకు, ఆ చుట్టుప్రక్కల ఉన్న ప్రాంతాల వారికి నష్టం జరుగుతున్న పరిస్థితులలో ఇదంతా జరుగుతుంది కాబట్టి ఏమి యాక్షన్ టేకన్ రిపోర్టు లేకుండా మేము ఏమి మాట్లాడతాము? ముందు ఆ కమిటీల చేత పనిని ప్రారంభింపచేయండని సలహా ఇస్తున్నాను. గత ప్రభుత్వం 2015 వ సంవత్సరం వరకు ఇండిస్ట్రియల్ పాలసీని డిక్లేర్ చేసింది. మంత్రి గారు కూడా గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వారే. 2015 వ సంవత్సరం పూర్తి కావస్తోంది. 2015 వ సంవత్సరం పూర్తి కావస్తున్నప్పుడు well in advance గా కొత్త ఇండస్ట్రియల్ పాలసీని రూపొందించాలి

లేకపోతే పాత ఇండస్ట్రియల్ పాలసీని సవరణ చేయాలి లేకపోతే మారుతున్న మీ అవసరాల దృష్ట్యా, మీ విజన్ దృష్ట్యా దీనిలో మార్పులు, చేర్పులు తీసుకురావాలి. ఏ మార్పులు, చేర్పులు తీసుకువస్తున్నారో వాటిని ప్రతిపాదించాలి. అప్పుడు మేము సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే గతంలో ఏమి పాలసీ ఉందో అదే పాలసీని మేము కంటిన్యూ చేస్తున్నామని చెబితే well and good. మాకు సంతోషమే. దానిలో ఉన్న లోపాలు, బలహీనతల గురించి మాట్లాడాము. దీనిలో ప్రభుత్వం దగ్గర నుండి యాక్షన్ టేకన్ రిపోర్టు లేదు. ప్రతిపాదనలు లేకుండా రియాక్ట్ అవండి అని అంటే ఏమి రియాక్ట్ కావాలి. షార్ట్ డిస్కషన్ కోసం మీరు అనుమతిచ్చారు. చర్చకు పెట్టారు. షార్ట్ డిస్కషన్ వస్తుందని తెలిసి ప్రభుత్వం ఇచ్చే నోట్ ఈ రకంగా ఇస్తే దీని మీద ఏమి మాట్లాడాలి? కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారిని కాని, మంత్రి గారిని కాని, ప్రభుత్వాన్ని కాని కోరేదేమిటంటే.. పాలిటిక్స్‌ను, ఎకానమీని, ఇండస్ట్రీని విడివిడిగా చూస్తే గ్రుడ్డి వాడు ఏనుగును పట్టుకున్నట్లు ఉంటుంది. ఇవన్నీ కలిపి ఉన్నదే మన వ్యవస్థ. ఈ వ్యవస్థలో దీనిని నడిపేటటువంటి బాధ్యతను మీరు తీసుకున్నారు. మీరు డ్రైవింగ్ సీటులో కూర్చున్నారు. డ్రైవింగ్ సీటులో కూర్చున్నప్పుడు ఎక్కడెక్కడ స్పీడ్ బ్రేకర్లున్నాయో, ఎక్కడెక్కడ గుంతలున్నాయో, ఎక్కడ లెఫ్ట్ టర్న్ తీసుకోవాలి, ఎక్కడ రైట్ టర్న్ తీసుకోవాలి, ఎక్కడ ఏ డైరెక్షన్‌లో పోవాలనే బాధ్యత ప్రభుత్వంలో ఉన్న వారికి ఉంటుంది. దీని గురించి మేము చెబుతున్నాము. ఇక్కడ గుంత ఉంది, ఇక్కడ మిట్ట ఉంది, ఇక్కడ యాక్సిడెంట్లు అవుతున్నాయి కాబట్టి బోర్డు పెట్టండని మేము చెబుతున్నాము. మీరెవరు మాకు చెప్పడానికి అని అంటే.. So, I request the Government ..

శ్రీ గంటా శ్రీనివాసరావు : చంద్రశేఖర రావు గారూ.. అటువంటివి ఉంటే constructive గా చెప్పండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, constructive గానే చెబుతున్నాను. ఈ రోజు వరకు మొత్తం 17 వేల పరిశ్రమలు మూతపడ్డాయి.

శ్రీ గంటా శ్రీనివాసరావు : ఈ రోజునే మూత పడ్డాయా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : గత ప్రభుత్వ హయాంలో ఎన్ని పరిశ్రమలు మూత పడ్డాయో, ఇప్పుడు ఎన్ని మూత పడ్డాయో చెప్పమనండి.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, చంద్రశేఖర రావు గారు చెప్పేది ఎలా ఉందంటే.. మా ఊరిలో ఒక పెద్దాయన ఉన్నారు. ఏదన్నా మాట్లాడితే నాకు 105 ఎకరాల పొలం ఉందని అంటారు. నీకు ఇంత పొలం ఎక్కడిదని అడిగితే నాది, నా స్నేహితునిది కలిపి 105 ఎకరాలు ఉందని చెప్పారు. మీది ఎంత, మీ స్నేహితునిది ఎంత అని అడిగితే నా స్నేహితునిది 104 ఎకరాలు, నాది ఒక ఎకరం మొత్తం 105 ఎకరాలు అని చెప్పేవారు. అలాగే, 17 వేల పరిశ్రమలు మూతపడ్డాయంటే.. ఎప్పుడు మూత పడ్డాయి, మూత పడటానికి గల కారణాలను కూడా అనౌన్స్ చేద్దామని చెబుతున్నాను.

మ.**1.40**

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో యూనిట్స్ మూత పడ్డాయనే సమాచారం ఇవ్వలేదు. ప్రభుత్వానికి రికార్డ్స్ అందుబాటులోనే ఉంటాయి. దీనిపైన చర్చ

జరిగేటప్పుడు పరిశ్రమలు ఏ విధంగా ఖాయిలా పడ్డాయి, ఎన్ని ఖాయిలా పడ్డాయనే సమాచారం ఇస్తే ఫరవాలేదు. ప్రభుత్వమేదైనా ఇది continuous process. అటువంటి సమాచారం లేకుండా ఏ విధంగా చర్చించాలని సభ్యులు అన్నారు. అది కూడా కరక్టే.

శ్రీ గంటా శ్రీనివాస రావు ః మేము కూడా అదే చెబుతున్నాము. ఏమైనా తప్పులు ఉంటే చెప్పండి. అందుకు సూచనలు చెబితే తప్పకుండా స్వీకరిస్తాము. దీనిని రాజకీయంగా ఎందుకు లింక్ చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా ఎన్నికలకు దీనికి సంబంధం ఏమిటి? ఈ 8 నెలల ప్రభుత్వ హయాంలో హీరో కంపెనీ, ఏషియన్ పెయింట్స్, ఇసుజి కంపెనీలు వచ్చాయి. ఇంకా ఇతర పెద్ద కంపెనీలు వస్తున్నాయి. వాటి గురించి ఎందుకు మాట్లాడరు? We are serious. పరిశ్రమలకు సంబంధించి ఈ విధమైన పాలసీలు ఉన్నాయి, ఇక్కడ తప్పులు ఉన్నాయి, ఇక్కడ లోపాలున్నాయి అని చెప్పండి. పక్క రాష్ట్రాలు ఈ రకంగా ప్రోగ్రెసివ్ పాలసీలు తీసుకున్నాయి, మీరు కూడా ఈ విధంగా చేయండి అని మాకు సలహాలు చెబితే తప్పకుండా మేము పాజిటివ్‌గా తీసుకుంటాము. ఇండస్ట్రియల్ పాలసీ తీసుకున్నాము. తప్పకుండా పాత ఎరియర్స్ అన్నీ క్లియర్ చేస్తాము. ఇంకా ఏ విధంగా చేస్తే బాగుంటుందనే విషయంపై ఆలోచిస్తున్నాము. ప్రతిపక్ష సభ్యులు సూచనలు చేస్తే మేము తప్పకుండా స్వీకరిస్తాము. కాదనేదేమీ లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః నేను మనవి చేసేదేమంటే, జిల్లాల వారీగా లేదా రంగాల వారీగా తీసుకుంటే, జూట్, టెక్స్‌టైల్, స్టీల్, మాన్యుఫాక్చరింగ్, సర్వీస్ వంటి రకరకాల సెక్టార్లు ఉన్నాయి. ఆ సెక్టార్ల పరంగా రాష్ట్రంలో ఉన్న పరిస్థితి ఏమిటి? మాన్యుఫాక్చరింగ్ పరిస్థితేమిటి? వాటిల్లో ఎన్ని పరిశ్రమలకు మనం లైసెన్స్ ఇచ్చాము. వాటిల్లో ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని పనిచేయడం లేదు, పనిచేయని పరిశ్రమలను ఏ విధంగా పునరుద్ధరించాలి అనే అంశాలపై నిర్మాణాత్మక ప్రతిపాదనలతో క్షేత్ర స్థాయిలో చర్చించాలి. వాటిల్లో ఏవి వయొబుల్‌గా ఉన్నాయి, ఏవి వయొబుల్‌గా లేవని వర్కవుట్ చేసి, పరిష్కారం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ ఏ ఇండస్ట్రీ ఎప్పుడు బంద్ అయింది? మేము వచ్చిన తరువాత ఒక్కటి కూడా బంద్ కాలేదనడం కూడా తప్పే. ఏ పరిశ్రమలైనా తెలుగుదేశం పార్టీని అడిగి ప్రారంభించవు, కాంగ్రెస్ పార్టీని అడిగి మూసివేయవు. ప్రభుత్వ పరిశ్రమల విషయానికి వస్తే, ప్రభుత్వ అధికారులైన ఐఏఎస్ అధికారులు అక్కడ ఎమ్.డి.లుగా ఉంటారు కాబట్టి దానికి సంబంధించి వారు నిర్ణయాలు తీసుకుంటారు. ప్రైవేటు ఇండస్ట్రీల వారు లైసెన్స్ తీసుకుని ఓపెన్ చేస్తారు, తరువాత బంద్ చేస్తారు. ఇంతకుముందు మంత్రిగారు కొన్ని పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వాటిని ప్రభుత్వమేమైనా నడుపుతుందా? You have no right to open it. The matter is in the Court of Law. అయితే, నేను కోరేదేమంటే, ప్రజలు మనవాళ్లు, స్థలం మనది, 60,70 సంవత్సరాలు ఎక్స్‌ప్లాయిట్ చేశారు కాబట్టి వాటిని సరైన గాడిలో పెట్టవలసిన అవసరం ఉన్నది. పెట్టుబడిదారులతో వ్యవహరించేటప్పుడు ప్రభుత్వం ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన వ్యవహరిస్తే, వాళ్లు కోర్టుకు వెళ్లినా, మరెక్కడికి వెళ్లినా తీసుకువచ్చి మోకాళ్లమీద నిలబెట్టవచ్చు. కానీ, ప్రభుత్వం ఆ రకమైన వైఖరిని తీసుకోవడం లేదు. మంత్రిగారి నియోజకవర్గంలోనే ఆ విధంగా ఉన్నది. నేను దాదాపు 35, 50 సంవత్సరాల నుండి ట్రేడ్ యూనియన్‌లో ఉన్నాను. చిట్టివలస జూట్‌మిల్ చాలా పేరుకలిగిన పరిశ్రమ. అది గత 20 సంవత్సరాలనుండి ప్రతి మూడు, నాలుగేళ్లకు మూతపడిపోతుంది. ప్రభుత్వం కన్సిడర్ చేయాలి, బ్యాంకులు లోన్లు ఇవ్వాలి ఇన్ని తతంగాలు ఉన్నాయి. కంపెనీ మొదలు పెడితే డబ్బులు లాక్కుంటాడు. కార్మికులకు జీతాలు ఇవ్వరు. పి.ఎఫ్. కట్టడు, ఈఎస్ఐ ఇవ్వడు. కంపెనీ

ఎత్తివేసిపోతారు. గత ప్రభుత్వమైనా అంతే, ఇప్పుడైనా అంతే. ILTD కంపెనీ ప్రస్తుతం ITC కింద మారింది. మా చిన్నప్పుడు ILTD కంపెనీ అంటే గుంటూరు దగ్గర నుండి నెల్లూరు దాకా లక్షలమంది మహిళలు గ్రేడింగ్ కంపెనీలకు వెళ్లేవాళ్లు. 1983వ సంవత్సరంలో ఎన్.టి.ఆర్.గారు అధికారంలోకి వచ్చినప్పుడు ILTD బంద్ అయింది. లక్షమంది మహిళలతో మేము హైదరాబాదులో ఊరేగింపు చేశాము. ఎన్.టి.ఆర్ గారు చూస్తాం, చేస్తాం అన్నారు. వెయ్యిమంది మహిళలు చేసే పని బదులు ఒక బైండింగ్ చేసే కొత్త మిషన్‌ను పెట్టారు. అప్పుడు ఎన్.టి.ఆర్ గారితో మా గిరిప్రసాద్‌గారు మీరు కమిట్‌మెంట్ ఇచ్చారు, రీహాబ్రియేట్ చేయండి, వారికి ప్రత్యామ్నాయం చూపించండి ఆ కంపెనీని నిలబెట్టండి, లేకపోతే ప్రజలంతా వ్యతిరేకంగా తయారవుతారని చెప్పడం జరిగింది. అప్పుడు మాకు ఎన్.టి.ఆర్ గారితో వ్యతిరేకత, అనుకూలత ఏమీ లేదు. కార్మికుల పక్షాన, ఇండస్ట్రీ పక్షాన, ప్రజల పక్షాన నిలబడతాము. ప్రజల పక్షాన నిలచినప్పుడు ఏ ప్రభుత్వమైనా సరే మేము మెచ్చుకుంటాము, మంచి చేయకపోతే విమర్శిస్తాము. అటువంటి ప్రభుత్వంపై వ్యతిరేకంగా కూడా పోరాడతాము. అందులో అనుమానమేమీ లేదు. ఖాయిలా పడిన పరిశ్రమల రీహాబిలిటేషన్, రీఆర్గనైజేషన్, రీఓపెనింగ్ వీటన్నింటికి సంబంధించిన వాటిపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. గత ప్రభుత్వాలకంటే భిన్నమైన పాలసీని తీసుకుని, ఆ పరిశ్రమలను తెరిపించి రాష్ట్ర సంపదను అభివృద్ధి చేసేందుకు, ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీని మెరుగుపరచేందుకు గాను కాంక్రీట్ ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరుతున్నాను. ఆ ప్రతిపాదనలను తయారు చేసేటప్పుడు స్టేక్ హోల్డర్స్‌ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలని, వారితో ఒక consent arrive చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఎల్ఓపి గారు మాట్లాడండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మళ్లీ అటువైపు వాళ్లకే అవకాశం ఎలా ఇస్తారండీ?

MR. DEPUTY CHAIRMAN: You can't question the Chair. ప్రతిసారీ ఎందుకు ప్రశ్నిస్తున్నారు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : చంద్రశేఖర్ గారి తరువాత నా పేరు రాసి ఉంది. రెండవ పేరు నాది అవునా కాదా?

MR. DEPUTY CHAIRMAN : I know that what I am doing. Smt. Rajya Kumari Garu please, take your seat. This is not the procedure.

శ్రీ సి. రామచంద్రయ్య : నేను ఎక్కువ మాట్లాడనమ్మా. లేదంటే మీరే మాట్లాడండి.

శ్రీ నన్నపనేని రాజకుమారి : అటువైపు ఒకళ్లని, ఇటువైపు ఒకళ్లని మాట్లాడిస్తారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అన్యాయం జరిగితే మా వైపు నుండి ఛైర్‌ను ప్రశ్నించాలి గానీ, మీరే క్వశ్చన్ చేయడం మొదలుపెడితే ఎలా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : పద్ధతి అది కాదు కదా. ఎవరికైనా పద్ధతి తెలియాలి. అందుకే మేము చెబుతున్నాము.

( అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN : No cross talks please. He is the Leader of Opposition. So, he should be given first priority. So, I have considered. Please, don't question the Chair. Please, take your seat.

SRI B. CHANGAL RAYUDU: Sir, you please, take the opinion of the House.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ఏమిటి చెంగల్‌రాయుడూ ఏం మాట్లాడుతున్నారు?

శ్రీ బి. చెంగల్ రాయుడు : సభ అభిప్రాయం తీసుకోమని చెప్పానమ్మా. అంతకంటే ఏం లేదు. ఛైర్మన్‌ను డిక్టేట్ చేస్తున్నావు కదమ్మా.

(అంతరాయం)

దేవుడు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చాడు కానీ నోరు ఒకటే ఇచ్చాడు. Please, tighten your tongue.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మీరు నోరు అదుపులో పెట్టుకోండి. ఏం మాట్లాడుతున్నారు మీరు క్షమాపణ చెప్పండి. అంతవరకూ ఈ సభ జరగదు.

(ఈ దశలో సభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి వెల్‌లోకి వచ్చారు.)

నోరు అదుపులో పెట్టుకోండి. ఏం మాట్లాడుతున్నారు?

శ్రీ బి. చెంగల్ రాయుడు : ఎవరైనా ఛైర్మన్ ఆదేశాలను పాటించాలి కదా.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మీరెవరండి నాకు చెప్పడానికి?

శ్రీ సి. రామచంద్రయ్య: అమ్మా, మీరు ఉన్నది కోఆర్డినేట్ చేయడానికి, కానీ, మీరే డిస్టర్బ్ చేస్తే ఎలా?

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN : What is this? How can she command the Chair? Smt. Raja Kumari, please take your seat. It is a general practice that whenever the Leader of Opposition wants to talk, then he will be given first preference. How can I ignore the Leader of Opposition? Being a Chief Whip of the Council, you should not talk like that. It is not good on your part.

మ. **1.50**

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ఈనాడు ఈ అంశంపైన లఘుచర్చకోసం ప్రభుత్వం పేపర్‌ను సబ్మిట్ చేసింది. ఇది ఎలా ఉందంటే, నేనేదో ఎంటర్‌ప్రెన్యూర్ అయినట్టు, ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, నేను దరఖాస్తు చేస్తే నాకున్న అనుకూలతలేమిటి మొదలైన మార్గదర్శకాలన్నీ ఇచ్చినారు కానీ, ఇప్పటివరకూ ఎన్ని యూనిట్లు ఖాయిలాపడ్డాయి? దానికి గల కారణాలేమిటి? ప్రభుత్వ చర్యలేమిటని దీనిపై ఏమీలేదు. మేము అక్కడ అబ్జెక్షన్ చేస్తున్నాము.

ఇంతకు ముందు సభ్యులు శ్రీ బి. చెంగల్‌రాయుడు గారు ఎన్ని యూనిట్లు ఖాయిలాపడ్డాయని ప్రశ్న వేస్తే, ఆర్థికశాఖామంత్రిగారు “లేవని” సమాధానమిచ్చారు. మావద్ద ఆ జవాబు కూడా ఉంది. ఏమిటిది, మాజిల్లాలోనే అవి ఉన్నాయి, మీ జిల్లాలో అవి లేవా, పక్కనే ఉన్న శ్రీ కె.ఈ. క్రిష్ణమూర్తిగారి జిల్లాలో రాయలసీమ పేపర్ మిల్స్ లిమిటెడ్ అని లక్ష టన్నుల కెపాసిటీ గల పరిశ్రమ సిక్ అయిందని నేను కూడా అడిగాను. మంత్రి శ్రీనివాసరావు నాకుతెలిసి ఈ పేపర్ చూసి ఉండరు. ముఖ్యమంత్రిగారు చెబితే ఆయన ఇక్కడ కూర్చుని ఉన్నారు. ఇన్ని యూనిట్లు సిక్ అయ్యాయని ఈ జవాబు ప్రాపర్‌గా ఉందా? ఈ నేచర్ ఆఫ్ ఇండస్ట్రీస్, కెమికల్స్, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు సిక్ అయ్యాయి, వీటిని ఏ విధంగా పునరుద్ధరిద్దామనే విషయం కూడా లేదు. దరఖాస్తు చేసుకుంటే మేము ఇవన్నీ ఇస్తామని ఉంది. నేను ఇక్కడ ఏమైనా ఎంటర్‌ప్రెన్యూర్‌నా?

Sir, Government’s creditability including previous government and present government ఎంత ఘోరంగా ఉందంటే, A.P. Small Scale Sick Industries Revival and Rehabilitation Scheme 2006వ సంవత్సరంలో వచ్చింది. ప్రస్తుతం మనం 2015వ సంవత్సరంలో ఉన్నాము. మా పరిశ్రమను పునరుద్ధరించాలని ఒక్క సిక్ ఇండస్ట్రీ కూడా వచ్చి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదు. ఈ రిపోర్టు వాళ్లు ఇచ్చినదే. తొమ్మిది సంవత్సరాల తర్వాత కూడా, no application has been received so far under Andhra Pradesh Small Scale Sick Industries Revival and Rehabilitation Scheme, 2006. Perpetual గా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఖాయిలాపడ్డ పరిశ్రమలను పునరుద్ధరించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వాలకుందా అనేది నేను ప్రశ్నిస్తున్నాను. ముందు Information Technology అన్నారు, ఇంకా ఏదో అన్నారు. ఆ యూనిట్లు వేరు, ఈ యూనిట్లు వేరు. ప్రస్తుతం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ యూనిట్లు వచ్చాయి. ఆ పేస్‌కు పోలేక సిక్ అయిన యూనిట్లు కూడా ఉన్నాయి.

నా అనుభవంలో పరిశ్రమలు ఖాయిలాపడడానికి కారణం, దేశంలో ఉన్న ఆర్థిక సంస్థలే. నేను ఒక స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవంతో చెబుతున్నాను. సరైన సమయంలో నిధులను విడుదల చేయరు. 150 ప్రతిబంధకాలు పెడతారు. ఈలోపు వాడి ప్రాణం పోయి ఉంటుంది. ఆ పరిశ్రమ కనుక ఖాయిలాపడితే దానిని పునరుద్ధరించే అవకాశాలు కూడా ఉండవు. ఇప్పుడు మరొక పెద్ద శత్రువు వచ్చింది. అదే పర్యావరణం. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు సంవత్సరాల తర్వాత ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఒక పర్యావరణ కమిటీని నియమించారు. ఆ కమిటీ మొట్టమొదటగా విశాఖపట్నంలో సమావేశమైంది. ఆ కమిటీలో 18 మంది సభ్యులున్నారు. ఒక్కొక్కరి మైండ్ ఒక్కొక్క రకంగా ఉంటుంది. దానికి ప్రాపర్ గైడ్‌లైన్లు లేవు. వారిష్టమొచ్చినట్లు ప్రశ్నలు వేస్తారు. ఈనాడు పర్యావరణం వల్ల మొత్తం గ్రానైట్ ఫ్యాక్టరీలన్నీ మూతపడుతున్నాయి. రూల్స్ ఏవిధంగా ఉన్నాయంటే, బోర్డర్‌కు 5 కిలోమీటర్లు దూరంలో ఉంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పోవాలి. అక్కడకుపోతే కేంద్రప్రభుత పర్యావరణ శాఖ క్లియరెన్స్ ఇవ్వడానికి కనీసం 2 సంవత్సరాల సమయం పడుతుంది.

రెండవది, గ్రామసభ అని పెట్టారు. ప్రతిదానికీ గ్రామసభను పెడితే, నేను దీనిని అలిగేషన్ చేయడంలేదు కానీ, number of Non-Governmental Organizations are marketing on it. ప్రస్తుతం జరిగేది ఏమిటంటే, వేరొక ప్రాంతం నుంచి వచ్చే స్వచ్ఛంద సంస్థలు అక్కడకు వచ్చి అబ్జక్షన్ పెడతారు. మళ్లీ వీరు వారితో నెగోషియేషన్ చేసుకోవాలి. ఎందుకు పరిశ్రమలు సిక్ అవుతున్నాయనేది నేను ప్రాక్టికల్‌గా అనుభవంతో చెబుతున్నాను. బ్యాంకర్లు సోషల్ ఆబ్జక్టివ్‌ను

ప్రక్కన పెట్టేశారు. సోషల్ ఆబ్జక్టివ్‌తో పెడితేగానీ చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించి పారిశ్రామికీకరణ జరగదు. ఎందుకంటే, ఒకప్పుడు చిన్న తరహా పరిశ్రమలో ఏది ఉత్పత్తిచేయాలనే దానిపై ప్రొటెక్షన్ ఉండి ఒక జాబితా ఉండేది. ఇప్పుడది లేదు. పెద్దతరహా పరిశ్రమలు కూడా అవే ఉత్పత్తులను ఇప్పుడు తయారుచేస్తున్నాయి. పెద్ద తరహా పరిశ్రమల కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్‌తో చిన్నతరహా పరిశ్రమలు పోటీపడలేవు. ఎందుకంటే, అవి పెద్ద తరహా ఎకానమీని కలిగివుంటాయి. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి చిన్నతరహా పరిశ్రమలు మూతపడుతున్నాయి.

అధ్యక్షా, పరిశ్రమల రంగంలో అనుభవం కలిగిన వారితో సిన్సియర్‌గా ఒక కమిటీని నియమించమనండి. ఒక్కొక్క పరిశ్రమ ఎందుకు సిక్ అయిందో కారణాలు తీసుకోమనండి. పర్యావరణ శాఖాధికారులతో, బ్యాంకర్లతో ప్రతిఒక్కరితో నెగోషియేట్‌చేస్తే తప్ప ఇది కాదు. Today, we have to cater to the needs of more than one billion population in this Country. Unless and until, we go for mass scale production, it is highly impossible. Otherwise, we have to import the product. ఒక బిలియన్ జనాభా ఉండే ఇంత పెద్ద మార్కెట్‌ను వేరేదేశాలన్నీ మనవైపు చూస్తుంటే, మనం ఉత్పత్తి చేసుకోకుండా దిగుమతి చేసుకోవలసిన దౌర్భాగ్యం ఏమిటి? ఉత్పత్తి చేసుకోవడానికి అన్ని అడ్డంకులే ఉన్నాయి. పర్యావరణ శాఖ కూడా ఒక పెద్ద అడ్డంకి. I am not against to that. Earlier, I was the Chairman of the Parliamentary Standing Committee on Environment and Forest for four years. ఒక పారిశ్రామికవేత్త ఆంధ్రప్రదేశ్ నుంచి గుజరాత్‌లో ఒక సిమెంట్ ఫ్యాక్టరీ పెడితే అక్కడ ఒక కుక్క లేదు, ఒక పిల్లి లేదు. నేను అక్కడ ఒక రాత్రంతా ఉన్నాను. దానికి ఒక డెజిగ్నేషన్ ఇచ్చి సంవత్సరం ఆరుమాసాలు ఆ యూనిట్‌ను పూర్తిచేయకుండా ఉంటే, రూ. 112 కోట్లు లాస్ టర్నోవర్ వచ్చింది. వేరేవారు అయితే ఆత్మహత్య చేసుకుని ఉండేవారు. వారికి గట్స్ ఉన్నాయి కాబట్టి నిలబడినారు. నేను వెళ్లి బ్యాంకింగ్ మినిస్టర్‌తో మాట్లాడి ఆ బ్యాంకు ఛైర్మన్లనందరినీ పిలిపించి, వారిని ఒప్పించి మళ్లీ రీస్ట్రక్చర్ చేయించి, further loans ఇచ్చే విధంగా చేస్తే వారు నిలబడడం జరిగింది. ఆ సంస్థ సంఘీ ఇండస్ట్రీస్. మామూలు వారయితే ఇండస్ట్రీ సిక్ అయితే ఏమి తట్టుకుంటారు? వారు తట్టుకోలేరు. వారు పెట్టిన పెట్టుబడి కూడా పోతుంది.

అధ్యక్షా, ఈనాడు వారు పెట్టుబడులు కావాలని చాలా దేశాలు, రాష్ట్రాలకు పోతున్నారు. సిక్ యూనిట్లలో కొన్ని వేలకోట్లు మూలధనం చిక్కుకుంది. ముందు ఆ మొత్తాన్ని తీసుకురమ్మనండి. వాటిలో ఉండే displaced employees అంతా మళ్లీ ఉద్యోగాల్లోకి వస్తారు. కర్నూలు జిల్లాలో ఒక సిన్సియర్ పారిశ్రామికవేత్త రూ. 100 కోట్ల పెట్టుబడిని పెట్టారు. సోషల్ కాజ్ కోసం ఆ పెట్టుబడిని పెట్టారు. నాకు బాగా తెలుసు కాబట్టి నేను చెబుతున్నాను. నాస్వంత జిల్లాలో 26మంది ఆత్మహత్య చేసుకున్నారని రూ. 100 కోట్లు ఖర్చుపెట్టి ఆయన ఆ యూనిట్లను పునరుద్ధరించాడు.

మ.**2.00**

కర్నూలులో ఎవరూ ఊహించనంతగా భయానక వరదలు వచ్చాయి. సగానికి సగంపైగా కర్నూలు మునిగిపోతే, అక్కడున్న ఆ ఫ్యాక్టరీ ముప్పావు భాగం మునిగిపోయింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఎటువంటి రిలీఫ్ ఇవ్వాలని రిజర్వ్‌బ్యాంకు రెగ్యులేషన్స్ ఉన్నాయి. అయినా Bankers refused to give. ఫ్యాక్టరీ మళ్ళీ మూతబడింది. కొంతమంది మళ్ళా

ఆత్మహత్యలు చేసుకున్నారు. It is sheer negligence of the bankers. వాళ్ళకు వడ్డీ వ్యాపారం తప్ప ఇంక వేరే దృష్టి లేదు. ఇచ్చేటప్పుడు సౌండుగా అన్నీ వెరిఫై చేసే ఇవ్వండి. ఇంకొక కారణం మనకు ఏముందంటే what is our requirement? ఒక ప్రొడక్టు ఉంటే మనకు దాని రిక్వయర్‌మెంట్ ఎంత? ఆ తరువాత మనం ఎంత దిగుమతి చేసుకోగలం? వంటి సరైన ప్రణాళిక లేకపోవడంవల్లనే మనం దెబ్బతింటున్నాం. మన ఇష్టం వచ్చినట్లు విచక్షణారహితంగా ఆ ప్రొడక్టుకు లైసెన్సులు ఇచ్చేస్తున్నాం. దానివల్ల ఉత్పత్తి ఎక్కువైపోయి మార్కెట్‌లో అది blurt అయిపోయి యూనిట్ సిక్ అయిపోతోంది. ఇట్లా ఎన్నో కారణాలవల్ల జరుగుతోంది. చంగల్‌రాయుడుగారు దానిమీద ఎక్కువ ఫోకస్‌చేశారు.

కడపలో 174 పల్వరైజింగ్ మిల్స్ ఉన్నాయి. ప్రభుత్వమేదైనా సరే అది రన్నింగ్ గవర్నమెంట్. మేము మెటీరియల్ సరఫరా చేస్తామని వారు అగ్రిమెంట్ ఇచ్చారు. ఆ హామీ ఉన్న లెటర్ తీసుకువెళ్ళి బ్యాంకర్లకు ఇస్తేగానీ వాళ్ళు లోన్లు ఇవ్వరు. కాబట్టి ఆ హామీ లేఖ ఇచ్చి లోన్ తెచ్చుకుని వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టారు. ప్రభుత్వం మారింది. క్లోజ్ చేశాం మేము లెటర్ ఇవ్వమని మారిన ప్రభుత్వం అంటుంది. గత సమావేశంలో కూడా దీనిమీద చర్చ వచ్చింది. 30,000మంది పైచిలుకు రోడ్లపైన ఉన్నారు. మా రికార్డు ప్రకారం1000 మందే ఉన్నారని ఆర్థికశాఖామంత్రిగారు సమాధానమిచ్చారు.

సార్ దాదాపు 20, 25 సంవత్సరాల క్రితం మాకు పల్వరైజింగ్ మిల్లు ఉండేది. అందులో ఎంతమంది పనిచేస్తారో నాకు తెలుసు. Three roller వరకు మినిమం 24మంది పనిచేస్తారు. నేను ఎందుకు చెప్తున్నానంటే మాకు ఒక వస్త్ర దుకాణం ఉండేది. పండగకి 24 మందికి వస్త్రాలు తీసుకురమ్మనేవారు. నేను అన్ని వస్త్రాలు ఎందుకని అడిగితే 24 మంది ఆ మిల్లులో పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పుడు five roller యంత్రాలైతే 30మందికి పైన పనిచేస్తున్నారు. అటువంటిది ఆర్థికమంత్రిగారు మా రికార్డు ప్రకారం 1000మంది మాత్రమే ఉపాధి కోల్పోయారంటే, ఆ రికార్డు కరెక్టు అనుకోవాలా? గ్రౌండ్‌లో చూసేది కరెక్టు అనుకోవాలా? అనేది మాకు అనుమానం వస్తోంది. అంటే ప్రభుత్వం దగ్గర సమాచారం కూడా సరిగా లేదు. 174 పల్వరైజింగ్ మిల్స్‌లో 1000మంది పనిచేస్తున్నారని రికార్డు ఉంటే, ఈ రికార్డు కరెక్టా, కాదా అని కనీసం ప్రభుత్వం ఆలోచించాలి కదా. 'ఎద్దు ఈనింది అంటే గాటికి కట్టెయ్యి' అనే రకంతోనే పోతున్నాం. అది ఏ ప్రభుత్వమైనా అలాగే ఉంది. ఇది నిజంగా వాస్తవమా, కాదా అనే పద్ధతిలో వాళ్ళు పోవడంలేదు. అందువల్ల ఇప్పుడు ఒక్కొక్కటి సిక్ అయిపోతున్నాయి. ఈ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌వల్ల ఆ స్పీడుకు తట్టుకోలేక చిన్న యూనిట్స్ అంతా సిక్ అయిపోతున్నాయి. దీనికి చాలా అనాలసిస్ చేయాలి. కాబట్టి ప్రభుత్వం ఒక కమిటీని పెట్టాల్సిన అవసరముంది. తొమ్మిది సంవత్సరాల క్రిందట ఇస్తే ఒక్కడు కూడా అప్లికేషన్ పెట్టలేదంటే ప్రభుత్వాలమీద వీళ్ళకి ఎంత నమ్మకముందో ఒకసారి చూడండి. ఇంతవరకూ ఎవరూ అప్లికేషన్ పెట్టలేదు, ఎవరైనా అప్లికేషన్ పెడితే కన్సిడర్ చేస్తామని గవర్నమెంటే అడ్మిట్ చేసింది. అంటే ప్రభుత్వం మీద నమ్మకంలేదు. అది కాంగ్రెస్‌కానీ, తెలుగుదేశంకానీ. కాబట్టి ఈ బ్యాక్‌గ్రౌండ్‌ని మీరు దృష్టిలో పెట్టుకుని మీరు టాప్ ప్రియారిటీలో ఇప్పుడున్న లాక్ అప్ అయిన యూనిట్స్‌ను మీరు ముందు రివైవ్ చేయండి. దానివల్ల ఎంతోమందికి ఉద్యోగాలు రావడమేగాక, ప్రభుత్వానికి కూడా ఎంతో రెవెన్యూ వస్తుంది. మీరు తెచ్చే డబ్బు, పెట్టుబడులు తెండి. పరిశ్రమలు పెట్టండి నేను కాదనను.

I want to promote a Weaving Plant. వేరేవాళ్ళది సిక్ అయ్యింది. నేను లోనుకొరకు పోయినప్పుడు, రివైవ్ చేయలేని పరిస్థితిలో ఉంటే bankers should evince interest లేదా Government should evince interest. అయ్యా నువ్వు లోను ఇవ్వమని బ్యాంకరుకు చెప్పాలి. కొన్ని రాష్ట్రాలలో ఈ విధంగా పునరుద్ధరించారు. అయితే వాటిగురించి సీరియస్‌గా తీసుకుంటేనే కానీ చేయలేం. ఇప్పటికే సిక్ అయినవి ఉన్నప్పుడు మళ్ళీ కొత్త ప్లాంట్ ఇస్తే ఏం లాభం? SPINFED అని మనం ఒక కార్పొరేషన్ పెట్టాం. దాని ఆధ్వర్యంలో దేవుడి దయవల్ల ఒక్క యూనిట్ కూడా రివైవ్ కాలేదు. మళ్ళీ ఆ ఛైర్మన్‌కు ఒక ఆఫీసు, ఆ డైరెక్టరు, బోర్డు సిట్టింగ్ దానికి బోలెడు ఖర్చులన్నీ దుబారా.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావుః లేదుసార్. అది వైండప్ అయ్యింది.

శ్రీ సి.రామచంద్రయ్యః వైండప్ చేసి చాలామంచి పనిచేశారు. నేను ఇవన్నీ ఎందుకు చెప్తున్నానంటే ప్రాక్టికల్‌గా మీరు సీరియస్‌గా తీసుకోవాలని. ఏదో ఇప్పుడు చర్చ జరిగింది. రిప్లై ఇచ్చేశాము అనే పద్ధతిలో ఉన్నారు. అసలు ఎన్ని యూనిట్స్ ఉన్నాయి. ఎంతమంది డిస్‌ప్లేస్ అయినారనేది మాకు ఇంతవరకూ సమాచారంలేదు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ వాళ్ళు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆంధ్రాలో 1.43 లక్షల స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఉంటే అందులో 38,000 యూనిట్స్ సిక్ అయినాయని తెలిసింది. ఇది గత సంవత్సరం జూలై ఫిగర్. అయితే ఇది ఏ కారణంగా సిక్ అయ్యింది? ఏం చేస్తే ఇవి రివైవ్ అవుతుంది? ఒకవేళ రివైవ్ కాకుంటే దానిని క్లోజ్ చేయడమా? ఇలా ఆలోచించి బ్యాంకర్స్‌కు మీరేదైనా సూచనలు చేయాలంటే వారితో కూడా మాట్లాడాల్సిన అవసరముంది.

ఈ అంశంపై ఒకసారి పార్లమెంట్‌లో నేను చాలా ఎమోషనల్‌గా మాట్లాడాను. కాబట్టి Bankers' Liability అనే చట్టాన్ని ఒకదానిని తీసుకురావాలి. నేను ఇక ఇండస్ట్రీ పెట్టాలని అప్లికేషన్ పెట్టాలంటే, ముందుగా ఫైర్ అప్రూవల్, వాటర్ సప్లై అప్రూవల్, ప్లాన్ అప్రూవల్ ఇలా ఇవన్నీ తెచ్చేంతవరకూ బ్యాంకర్ అప్లికేషన్ తీసుకోడు. ఈ అప్రూవల్స్‌కే నాకు కొన్ని లక్షల ఖర్చవుతుంది. అంతాచేశాక చివరిలో ఒక ఫైన్ మార్నింగ్ "Your application has not been considered favourably" అని ఒక రిగ్రెట్ లెటర్ పంపిస్తాడు. ఏం చేయాలి ఇది? భూమి కొన్నాను, పర్మిషన్లు తీసుకున్నాను. అన్నీ తీసుకున్న తరువాత బ్యాంకర్ రిజెక్టు చేసినట్లు లెటర్ పంపిస్తారు. వాడికొక టైమ్ ఫ్రేమ్ పెట్టాలి. ఒకవేళ వాడు రిజెక్టు చేస్తే, ఎందుకు రిజెక్టు చేస్తున్నాడో వ్యాలీడ్ రీజన్ ఉండాలి. దానికొక అప్పిలేట్ అథారిటీ ఉండాలి. లేకపోతే ఇది చాలా బర్నింగ్‌గా ఉంటుంది సార్. పెద్దవాడు తప్ప చిన్నవాడెవడూ ఇండస్ట్రీ పెట్టేదానికి ముందుకురాడు. పెద్దవాడు సిస్టమ్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేస్తాడు. వానిదగ్గర పెట్టుబడి పెట్టే కెపాసిటీ కూడా ఉంటుంది. అందువల్లనే పారిశ్రామికీకరణ అంతా ఎక్కువ కార్పొరేట్ బాడీలోకే పోతోంది కానీ చిన్న,చిన్న స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ సర్వైవ్ అయ్యేది చాలా కష్టం. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. Chief Minister has to take it very seriously. ఇది మీరు కొత్త కేపిటల్‌లో కొత్తగా ఇండస్ట్రీస్ పెట్టేదానికన్నా ఎక్కువ ప్రాధాన్యత దీనికి ఇచ్చి ముందుగా ఈ యూనిట్స్‌ను పునరుద్ధరించండి.

మంగంపేట యూనిట్స్ గురించి మేము మళ్ళా మళ్ళా అడుగుతున్నాము. పాత కాంట్రాక్టర్లు ఏదో తిన్నారు అన్నారు. ఏదైనా ఉంటే విచారణ చేసి వాళ్ళను తీసుకుపోయి జైలులో

పంపించండి. మాకు సంబంధంలేదు. మాకు 174 యూనిట్స్ మూతపడ్డాయి. 30,000 మంది రోడ్డున పడ్డారు. ఇవన్నీ చూస్తుంటే ఇవన్నీ ఎక్కువగా రాయలసీమలోనే జరుగుతున్నాయనే బాధ వస్తుంది. మీరు baritesకు International bids పిలిచారు. ఆ రేటుకు ఇస్తామన్నారు. వాడు ఏ రేటుకు కొంటే ఆ రేటుకే ఇవ్వండి వాళ్ళకి. ప్రభుత్వం రెవెన్యూ కూడా మార్కెట్‌కు మించి తెచ్చుకోవాలంట అది అమ్మి. రెడ్ శ్యాండల్ విషయంలో కూడా అట్లాగే పోయినారు. మార్కెట్‌లో ఇంతరేటు అని ఉంటే ఆ రేటు ప్రకారం పోకుండా మాకు ఎక్కడ చెడ్డపేరు వస్తుందోనని పెంచేశారు. అక్కడెవరూ కొనేదానికి రావడంలేదు. ఇదే పరిస్థితిలో barites కూడా ఉంది. ఇంటర్నేషనల్ లెవల్‌లో బిడ్డింగ్ జరిగితే ఒక్కడూ రాలేదు. కాబట్టి ఇవన్నీ ప్రాక్టికల్‌గా వర్కవుట్‌కాదు. గ్రౌండ్ రియాలిటీస్‌ను దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేయండి.

శ్రీ గంటా శ్రీనివాసరావుః రెడ్ శ్యాండల్స్‌కు బ్రహ్మాండంగా వచ్చారు.

శ్రీ సి.రామచంద్రయ్యః ఎక్కడొచ్చారు? డెలివరీలూ కూడా తీసుకోవడంలేదు. అందువల్ల మీరు ఇంతకుముందు 40శాతం రిజర్వ్ చేశారు. అందులో మీకు అవసరంకూడా. మీకు గుత్తగా ఆర్డర్ రాదు. రిఫైనరీస్‌నుండి పౌడర్‌కు ఆర్డర్ ఉంటుంది. కాబట్టి మీరు పౌడర్ తీయాలంటే మీకున్నటువంటి APMDCకి అంత కెపాసిటీ లేదు. మీరు ప్రైవేటువాళ్ళమీద ఆధారపడాలి. కాబట్టి వాళ్ళను ఎక్స్‌ప్లాయిట్ చేయకుండా వాళ్ళకుకూడా నాలుగు రూపాయలు లాభం సంపాదించే పరిస్థితిలో కూర్చోబెట్టి మీరు మాట్లాడి త్వరగా చేయకుంటే చాలా ప్రమాదాలు జరుగుతాయి. ఇప్పటికే ముప్పై, నలభైవేలమంది బయటికి వచ్చారు.

MR. DEPUTY CHAIRMAN: Now the House is adjourned to meet again tomorrow at 10 a.m.

(Then the House adjourned at 2.09 p.m. to meet again on 27.03.2015)

---